ఉగాది నవలల పోటీ

19-7-61

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో

బహుమతి పొందిన నవల

ప్రారంభం

[illegible]

ఉత్తరాలు

రిక్షావాలా

'రిక్షావాలా' వ్యాసం నన్నెంతో ఆకర్షించి వది. ఇటువంటి కష్టజీవుల కష్టనిష్ఠూరాలను ప్రజలకు తెలియజేయు ప్రూనుకోవడం ముదావహం. ఇంకా మన దేశంలో అనేక రకాల కష్టజీవులు ఉన్నారు. వారి నందరినీ కూడా ఈవిధంగా పత్రికా ముఖంగా నలుగురికీ తెలిసేలా చేయమని కోరు తున్నాను.

భోగరాజు పేరాజు (విశాఖపట్నం 1)

* * *

రిక్షావాలాను గూర్చి ప్రచురించిన వ్యాసం బాగుంది. కానీ దీనిని ప్రచురించడంలో సంపాద కుల అభిప్రాయమేమిటో ?

పద్మసుందరి (హైదరాబాద్)

* * *

శ్రీ సి. వి. రాజగోపాలరావు రచించిన వొప్పిసెట్టి వెంకటేశ్వర్లుతో ఇంటర్వ్యూ లో ఎటువంటి వాడైనా ఒరేయ్ రిక్షా అని పిలుస్తాడు అని వ్రాశారు. విజయవాడ నివాసియైన నేను ఎవరు ఆవిధంగా పిలవడం ఎప్పుడూ వినలేదు. ఒకవేళ పిలిచినా రిక్షావాళ్లు దానికి సరియైన జవాబు చెప్పుతారు.

పొపట్ల శ్రీనివాసమూర్తి (విజయవాడ)

* * *

వొప్పిసెట్టి వెంకటేశ్వర్లుతో ఇంటర్వ్యూ అను వ్యాసం చదివాను. ప్రయోజనంలేని ఇలాటివాటి వల్ల విజ్ఞాన విషయాలు తెలియటం కాని, లేక మరో ఉపయోగం కాని లేదు.

ఆర్. వి. సుబ్రహ్మణ్యం (గుంటూరు)

కోర్టుమహామంత్రః

కోర్టు మహామంత్రః బహు చక్కగా ఉన్నది. కాలాంబర కవచధారులకు (వకీళ్లకు) చాలా ఆగ్రహము రావచ్చు కానీ ఈ కాలములో ఈ దుర్బుద్ధి మాన్పించుట చాలా దుర్లభము.

పి. చంద్రశేఖరశాస్త్రి (అనంతపురం)

సందేహానికి జవాబు

21—6—61 సంచికలో శ్రీ బి. వి. రమణయ్య (ఆటపాక) గారు "ఫేర్ వెల్ టు ఆర్మ్స్"లో నటించినది రాక్ హడ్సన్ గాని గ్యారీకూపర్ కాదని వ్రాశారు. ఇటీవల తీసిన చిత్రములో నటించినది రాక్ హడ్సనే. కాని అంతకు క్రితం తీసిన చిత్రంలో గారీకూపర్ నటించారు. అందులో ఆయన నటన అద్భుతం.

డి. హెచ్. వెంకటేశ్వరరావు (హైద్రాబాద్)

గళ్లనుడికట్టు

"గళ్ళ నుడికట్టు' అను శీర్షిక చాలా కష్టసాధ్యముగా ఉన్నది. మీరిచ్చిన ఆధారములతో జవాబులు చేకూర్చటం అంత సులువుగా తోచటం లేదు. ఆధారములు వాటి జవాబులు పాఠకులకు విజ్ఞానాన్ని, జ్ఞాపకశక్తిని పెంపొందించ దగ్గదిగ ఉన్నయెడల ఆ శీర్షిక ఉపయోగకరముగా నుండు

ఎస్. హెచ్. ప్రసాద.ర్మ (హైదరాబా)

బంగారం - సింగారం

ఇంతకుముందే పరిచయమైన బంగారం సింగారం గార్లను మళ్లీ దర్శించే భాగ్యం కలిగింది. కథ చక్కగా సాగిపోతోంది.

ఎం. గంగాధర్ (నిజామాబాద్కి)

సందేహాలు

ఈ సంవత్సరములో దుష్ట చతుష్టయము మాదిరిగా రాబోవు చాతుర్గ్రహ కూటముతో

మొదలై అష్టగ్రహ కూటము, వరకు జరుగు మంచిచెడ్డలు ఎప్పుడు మొదలు. ఎన్ని రోజులు ఉండును. ఎప్పుడు పూర్తి అగును. వాటివలన ప్రజలకు దేశానికి, ఇతర దేశాలకు కలుగగల పరిణామములు, అరిష్టములు, తుఫానులు, భూకంపములు, యుద్ధములు, కరువు కాటకములు మొద

ఉత్తరాలు

లగు అన్ని వివరములతో తెలిసిన పెద్దలు, పండితులు, సిద్ధాంతులు, జ్యోతిష్కులు అందరకు తెలియులాగున దిన, వార, మాస పత్రికల ద్వారా ప్రకటించగలందులకు వేడుచున్నాను.

నాళం సుబ్బారావు (విజయవాడ)

* * *

"భారతి" మాసపత్రిక అడ్రసు "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" అడ్రసు ఒకటేనా ? ....

వై. ముద్దుకృష్ణ, ఎస్.సుందరరెడ్డి (పాలకొండ)

ఒకటే. ★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంపుటము 53
సంచిక 43

5-7-61

బుధవారం

ప్లవ సం॥ నిజజ్యేష్ఠ బ॥ అష్టమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం

ఈ వారం 23వ పేజీలోనేకాక కవర్ పేజీమీద కూడా 'ఎప్పుడూ ఇంతే' వేశాము! ఎప్పుడూ ముఖచిత్రం ఇంతే కాక పోయినా వీలైనప్పుడల్లా ఎప్పుడూ ఇంతే, అనిపించాలనుకుంటున్నాము.


ఇహ చాలులెండి! బుద్ధితెచ్చుకుంటూడు.
ఆహార పదార్థాలకల్తీ
నేరాలు–స్త్రీలకు శ్రీ పచార్ సలహా
నేరస్థుడు
ఛా! ఇదినేనా! నేనింతకంటే అందమైనవాణ్ణి కాదటండీ
మరిసారి ఎన్నికలు
ఇప్పుడు తెలిసి వచ్చింది. ఆశనిపెంచేవి ఎండమావులని!
సైనిక కూటాలద్వారా ఆశించిన ప్రయోజనాలు
పాకిస్థాన్
OOMMEN



ఇటీవల బొంబాయిలో జరిగిన 'ఫిల్మ్‌ఫేర్' పత్రికవార్షిక బహుమతి ప్రదానోత్సవ సభకు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

ప్రజలను క్రుంగదీసేంతగా పరోక్షపన్నుల భారం: ప్రణాళికలవల్ల కలిగిన మహోపకారం

ఢిల్లీ ఇప్పుడంతా ఉలుకుపల్కుంగా ఉంది. ఎక్కువ ఎండవేడి, దుమ్ముతో తరచు అసౌకర్యంగా ఉంది. మన ప్రధాన మంత్రి ఇప్పుడు మనాలీలో వారికి కావలసినంత విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్యం వారి మిత్రులకే గాక, భారతదేశ శ్రేయోభిలాషు లందరికీ కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆయన కిప్పుడు వారాని కో రోజు విశ్రాంతి అవసరం.

తదితర మంత్రులు దాదాపు అందరు తాము సిద్ధపరచుకొన్న పర్యటనలకు వెళ్ళారు. ఢిల్లీ నగరం మొత్తంమీద సందడి తక్కువగానే ఉంది. ఏదో ఇంకా ఢిల్లీ పట్టుకు వేలాడుతున్నవాళ్ళల్లా, శ్రీయుతులు లాల్‌బహదూర్ శాస్త్రి, మనూభాయ్ షా, కె.సి. రెడ్డి, కనుంగోలు మాత్రమే.

ఈలోగా ప్రణాళికా సంఘం తృతీయ పంచవర్ష ప్రణాళికతో సిద్ధమవుతోంది. ప్రణాళికల అమలుకు ధనం అవసరం కనుక గత ఐదేళ్ళలో అనగా 1956—61 లలో కొత్త పన్నుల ద్వారా మొత్తం రు. 1052 కోట్లు వసూలుచేసినట్లు అంచనా. ఇందులో కేంద్రం రు. 808 కోట్లు, తపాలా రు. 10 కోట్లు, రాష్ట్రాలు రు. 244 కోట్లు వసూలు చేశాయి.

రాష్ట్రం విషయంలో అత్యధికమైన రాబడి అమ్మకపు పన్ను ద్వారా లభించింది. మోటారు బండ్లపై పన్నులవల్ల రు. 153 కోట్ల 70 లక్షలు, బస్సు ఛార్జీలపై పన్నువల్ల రు. 37 కోట్ల 10 లక్షలు వసూలయ్యాయి. తతిమ్మా 53.3 కోట్ల రూపాయలు — రాష్ట్రాల ఎక్సయిజు పన్నులవల్ల రు. 3 కోట్లు, వ్యావసాయిక ఆదాయపు పన్నువల్ల రు. 6 కోట్ల 50 లక్షలు, భూమి పన్నువల్ల రు. 11 కోట్ల 40 లక్షలు, విద్యుచ్ఛక్తి పన్నువల్ల రు. 12 కోట్ల 90 లక్షలు, స్టాంప్ డ్యూటీ వల్ల రు. 6 కోట్లు, తదితర పన్నులవల్ల రు. 12 కోట్ల 90 లక్షలు ఆదాయం వచ్చింది.

కేంద్రాదాయం రు. 808 కోట్ల 20 లక్షలలో కేంద్ర పన్నుల ద్వారా రు. 616 కోట్ల 80 లక్షలు, రైలు టిక్కెట్లపై విధించిన పన్ను ద్వారా రు. 42 కోట్ల 40 లక్షలు, కస్టమ్స్ ద్వారా 40 కోట్లు ఆదాయం వచ్చింది. అంటే మొత్తం రు. 808 కోట్ల 20 లక్షలలో రు. 109 కోట్లు మాత్రమే ప్రత్యక్ష సుంకాలవల్ల వచ్చిందన్నమాట. కేంద్రాన్ని, రాష్ట్రాలను కలిపి పరిశీలిస్తే మొత్తం ఆదాయం రు. 1062 కోట్ల 10 లక్షలలో 943 కోట్లు పరోక్ష సుంకాల ద్వారా వసూలు చేసినట్లు స్పష్టమవుతోంది.

పరోక్షపు పన్నునే 'పేదవాని పన్ను' అంటారు. దీనిని ప్రజలపై రుద్దవచ్చు కాబట్టి వారికి కష్టం కలుగుతుంది. ఏ దేశంలోనైనా ప్రజాభిప్రాయాన్ని రూపొందించేందుకు తోడ్పడేది ప్రత్యక్ష పన్ను మాత్రమే.

1956—61 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన పన్నుల విధానాల సారాంశం యిలా ఉంది :

వ్యక్తిగతమైన ఆదాయపు పన్ను

1956—57 :


1. రు. 70,000 లు పైబడిన ఆదాయం గలవారిమీద అధిసుంకం హెచ్చించారు.

2. రు. 40 వేలకు మించిన ఆదాయంగల, రిజిష్టర్డు భాగస్వామ్యపు సంస్థలపై క్రమంగా పెరిగే ఒక ప్రత్యేక ఆదాయపన్ను విధించటం జరిగింది.

1957—58 :

1. 1956 మార్చి 31 తరువాత జరిగిన బదిలీ, అమ్మకం, మార్పిడి మొదలైనవాటివల్ల సమకూరిన పెట్టుబడి లాభాలపై ఆదాయపు పన్ను తిరిగి విధించటం జరిగింది. ఇదివరకటి

(61 వ పేజీ చూడండి)



మా తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. ఆయన బాగా ఆస్తి ఆర్జించిపెట్టాడు. కాని లాభం ఏముంది ? బ్రతికిఉన్న రోజుల్లో ఉన్న నగదంతా కానివాళ్లకు అప్పు సప్పుల క్రింద ఇచ్చివేశాడు. కొన్న భూము లేవో తగాదా లున్న భూములు కొన్నాడు. ఆయన అంత్యకాలానికే మా ఆస్తికి చెందిన వ్యవహారా లన్నీ ఒక ముళ్ల డొంకలా తయారయింది. నేను చిన్న వయస్సులో ఉన్నానని, నాకు వ్యవహారజ్ఞానం తక్కువ అనీ, మాకు దూరపు బంధువు వకాల్తీలో మంచి పేరు సంపాదించుకున్న రఘునాథరావుగారికి, వ్యవహారాలన్నీ వప్పజెప్పి, నాకు గార్డియనుగా నియమించి, తాను దివంగతు డయ్యాడు. ఆ రోజుల్లో నాకు గార్డియన్ అయిన రఘునాథ రావుగారు ఈనాడు నాకు పిల్లనిచ్చిన మామగారు.

నేను పెద్దవాణ్ణయినా, నా వ్యవహారాలు నేను చూడకుండా మా మామగారి చేతుల్లోనే ఉంచేశా ! అందుకు కారణం, నాకు వయస్సు వచ్చేసరికి, దేశంలో స్వతంత్రోద్యమం ప్రారంభమయింది. గాంధిమహాత్ముని సారధిత్వమును అసహాయోద్యమం ప్రారంభించమని, భారత జనసభ పించబన్యాన్ని పూరించింది. ఆ రోజుల్లో చదువుకు స్వస్తిచెప్పి, అసహాయోద్యమ వాహినీ జలంలో నేను కూడా ఒక నీటిబిందువునె సయనించి ప్రవహించాను. మా మామగారైన రఘునాథరావు



అచ్చిరాని చదువులు

ఇద్దరు కుమార్తెలు. అందులో చిన్నామెను నా కిచ్చి వివాహం చేశాడు. ఆ రోజుల్లో వారి పెద్దమ్మాయిగురించి అ వ య శ స్సు ఆపాదించే కట్టుకథలూ, పుక్కిటి పురాణాలు కొన్ని ఉన్నాయి. ఏది ఎలా ఉన్నా ఆ రోజుల్లో పెద్ద చదువు చదివి, ఎం. బి. బి. ఎస్. పాసయ్యి, మదరాసు మెడికల్ కాలేజీలో బోధించే ఉపాధ్యాయినిగా నియమించబడి, ఉద్యోగంలో చేరిన రోజునే అకారణంగా మరణించిందని, మా మామగారు అందరితో చెప్పే పాఠాంతరం. అందుకే నాకు కూతురు పుట్టినప్పుడు చిన్న వయస్సులోనే నోట మన్ను కొట్టుకు పోయిందని, గొప్ప విద్యావంతురాలు విదుషీమణి అని, అంతేకాకుండా నాకు కలిగిన పిల్ల మూడు మూర్తులా వాళ్ల అక్కగారినే పోలిందని, నా భార్య ప ట్టు ప ట్టి నా కూతురికి పేరు వాళ్ల అక్కగారి పేరే పెట్టాలని, సత్యవతి అని పేరు పెట్టించిరి. వాళ్ల అక్కగారు అన్యప్రదేశంలో చదువుకొని ఉండిపోవడమునుంచి, నాకు ఆమెతో అట్టే పరిచయం లేదు. ఆవిడ శలవలకు వచ్చినప్పుడు ఒకటి, రెండు మార్లు చూడ్డం, మాట్లాడ్డం సంభవించింది. ఆవిడ చాలా అందమైనది. ఆమె కళ్లు అసాధారణ ప్రతిభలో వెలిగేవి. ఆ కళ్లల్లో అందంకంటే ఇతరుల ప్రక్క చూచినప్పుడు, వారివారి హృదయాల్లో ఉండే భావాలను అవలీలగా గ్రహించగలిగే ఎక్స్‌రే కెమెరా, అద్దాల నల్లదనంతో తళతళ లాడేవి.

"వచ్చినవాళ్ల కళ్లు చారెడేసి" అని అనే అతిశయోక్తి మా వదినగార్కి, స్వభావోక్తిగా వర్తిస్తుంది. మా మామగారు కూడా మాకు పిల్ల పుట్టిన ఆ రోజుల్లో, మీ అమ్మాయి, మా పెద్దమ్మాయినే పోలింది, అని రోషపూరితమైన ముఖంతో అనేవాడు కాని, ఆర్ద్రంగా, కన్నీటితో గానీ, గాద్గదికతోగానీ, అనలేక పోయేవాడు. నా భార్య ఎప్పుడైనా వాళ్ల అక్కను తలచుకొని, కన్నీరు మున్నీరుగా ఏడ్చినప్పుడు అనునయించేటప్పుడు కూడా "మనం ఏడ్చేందుకు అది అర్హురాలు కాదు. అందుచేత విలపించకు" అని అనేవాడు చిన్నప్పుడే తల్లి చనిపోయి ఇద్దరు ఆడపిల్లలకు తల్లి, తండ్రి తానే అయి, సాకిన తండ్రి, శిలాహృదయంతో కాఠిన్యం వహించేందుకు కారణం ఏమై ఉంటుందా అని నేను తికమక పడేవాణ్ని. ఏది ఎలాఉన్నా నా భార్య శీలవతి, అనురాగవతి, సుమతి.

నా కూతురు కిప్పుడు పదహారేళ్ల వయస్సు. ఇంటర్మీడియేట్ ప్యాసయింది. విశ్వవిద్యాలయానికంతటికి కూడా ఉత్తమంగా ఉత్తీర్ణురా లయింది

మా అమ్మాయికి వచ్చినన్ని మార్కులు విశ్వవిద్యాలయచరిత్రలోనే ఒక నూ త న పుటను తెరిచిందని అన్నారు. నేటికి కూడా నా సేవ చేశాకే నా బిడ్డకైనా నా భార్య సేవ చేస్తుంది. నా గృహస్థ జీవితం ధన్యమైంది. మా అభిమానం చెరుకున పండు పండిన ట్లయింది. దేశం కోసం నే నెంతో త్యాగాన్ని చేశాను. స్వతంత్రం వచ్చాక నా కే సహాయం చేస్తానన్నా ప్రభుత్వం వారు నేను నిరాకరించాను, కన్నతల్లికి సేవ చేసిన, పుట్టిన దేశానికి సేవ చేసినా పుణ్యంగా పరిగణిస్తాము. కన్నందుకు మన ఋణం మనం తీర్చుకునేందుకు చేస్తాం.

ఆ సేవకు మూల్యం కట్టి పరిగ్రహించినవారంతా పాపాత్ములే ననిపిస్తుంది. ప్రజాసేవ చేసేందుకు దరిద్రంచేత అనేక రోగాలతో అలమటిస్తున్న నా దేశప్రజలకు, వైద్యం చేసి వన్నె కెక్కాలి అనే తలంపుతో మా అమ్మాయిని కూడా ఎం బి. బి. ఎస్ చదివిద్దామని సంకల్పం కలిగింది. మా మామగారి పేర కూడా నా సంకల్పాన్ని తెలియచేస్తూ ఒక ఉత్తరం వ్రాశాను. మా మామగారు వయోవృద్ధు లయినా, దారుఢ్యాని కేమీ లోటు లేదు. కొంతకాలం నుంచి కొద్దిగా ఆయన ఆరోగ్యం పాడవడంవల్ల తా మున్న వూరు వదిలి పరాయి వూళ్ళ వెళ్లడం

ఒక లావుపాటి ఆవిడ, బరువు తూచుకొనే మిషను మీద నిలబడింది. అది చెడిపోవడంవల్ల తక్కువ తూకం చూపించింది. అక్కడ చూస్తూ నిలబడ్డ యిద్దరు పిల్లలు యిలా అనుకున్నారు.

ఒకడు:- అదేవిటిరా! ఆవిడ ఎనభై రెండు పౌను లేనా ఉండేది.

రెండవవాడు:- లోపల అంతా డొల్ల కాబోలురా!

పి. సదాశివన్ (అనంతపురం జిల్లా)

మానేశాడు. అయినా ఉత్తరం అందేక తాను వెంటనే బయలుదేరి వస్తున్నాననీ, తాను వచ్చే లోపల అమ్మాయి చదువు విషయంలో తొందరపడి ఏ నిర్ణయానికీ రావద్దనీ వ్రాశాడు.

ఈ ఉత్తరం నాకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఏదైనా ఆయన వచ్చాక, సంప్రతించాకే, అమ్మాయి చదువు విషయంలో కావలసిన ఏర్పాట్లు చేద్దా మనుకొన్నాను. అన్న రీతిని ఆయన విశ్రాంతి తీసుకొంటున్న వూరునుండి బయలుదేరి మా యింటికి వచ్చారు. రాకరాక ఎప్పుడో తండ్రిగారిని చూచి మా ఆవిడ మిన్నందుకొంది. తండ్రిని చూచి కంట తడి పెట్టుకొంది. మేమంతా భోజనాలు చేశాము. మా అమ్మాయి ఆరోజు తనతో చదువుకొన్న కొంతమంది విద్యార్థినులతో కూడి, వనభోజనం చేసికొనేందుకు వెళ్లిపోయింది. నా భార్య కూడా ఇంట్లో ఉండడం ఇష్టంలేక, వాళ్ల తండ్రి బజారుకు వెళ్లి మంచి చీరలు ఎంచుకోమన్నాడు తనకీ, మనుమరాలికీ. రాకరాక వచ్చాను కాబట్టి మంచి బట్టలు నీకు, మనుమరాలికి కొనియిద్దామని వచ్చాను అన్నాడు. అమ్మాయి ఇంట్లో లేదని, అమ్మాయి వచ్చాక వెళతామని నా భార్య అంది అమ్మాయి లేకపోయినా, నా భార్యను వెళ్లి మంచి చీరలు ఎంచమని అన్నాడు. ఆడువారికి చీరలన్నా, నగలన్నా అంబుధిలా పొంగిపోతారు సంతోషంతో. అందుచేత మా ఆవిడ వాయువేగ మనోవేగాలతో పరుగెత్తింది, కాఫీలవేళకు వచ్చేస్తానని కేక వేస్తూ రిక్షా ఎక్కింది.

ఇంట్లో మా మామగారు నేనే ఉన్నాము. హాలులో మే మిద్దరం రెండు కుర్చీలలో ఒకరి కెదురుగా ఒకరు కూర్చున్నాము. మా మామగారు మవునంగా కొంతసేపు ఆలోచించి నా ముఖం వంక దీనంగా చూస్తూ జాలిగా బిక్కముఖం వేసి కన్నీటి చుక్కలు కారుస్తూ, 'మన ఇంటి ఆడపిల్లలకు డాక్టరు చదువు అచ్చిరాదు బాబూ!' అన్నాడు. నాకు నలభై ఐదు ఏళ్లు వచ్చాయి వంటిమీదకు. నాకు వివాహమై పాతిక ఏళ్లయింది. మా తండ్రి చనిపోయాక నన్ను ఆదుకొని నా వ్యవహారపు చిక్కులు తీర్చి పిల్లనిచ్చి పెద్దవాణ్ని చేశాడు. ఈ నా వయస్సంతటిలో కొండలు మునిగే వ్యవహారపు చిక్కులు వచ్చినా, సంసారంలో హృదయవిదారకమైన సంఘటనలు సంభవించి నప్పుడైనా, మా మామయ్య కంట తడి పెట్టడం నే చూడలేదు అందుచేత ఆయన కంటినీరు నా హృదయంమీద అశనిపాతంలా పడింది. కొంతసేపు అయితేనే గాని నే తెప్పరిల్లి తేరుకోలేక పోయాను. కొంతసేపయ్యాక కాస్త ధైర్యం చిక్కపట్టుకొని మెల్లగా 'ఇల్లూ, పశువూ, నగా, నాడెం, నామం, అచ్చిరావడంలో అర్థం ఉంది గాని చదువు అచ్చిరా దనడంలో ఎంత ఆలోచించినా నాకు అర్థంకావడంలేదని' ఎంతో వినయ విధేయతలతో అన్నాను.

"అందు కాయన 'నిజమే తండ్రీ! నీకు అర్థం కాదు. నేనూ ఒకప్పుడు అర్థంలేని మాటలవీ, అభ్యుదయ మార్గంలో నడుద్దామనీ ప్రయత్నం చేసినవాడినే. కాని అనుభవాన్ని బట్టి కొన్ని విషయాలు నీతో చెప్పదలుచుకొన్నాను. ఇప్పటివరకూ ఈ విషయం నేను ఎవరితోనూ అనలేదు. నా ప్రాణం కంటేఎక్కువ ఒకే ఒక కూతురు మిగిలింది దానితో కూడా ఈ విషయం నే నెప్పుడూ అనలేదు అందుకు కారణం కులశీలాలకూ, వంశమర్యాదల కోసం ఏ అబద్దాన్ని సృష్టించి లోకంలో ప్రచారం చేశానో, అదే అబద్దాన్ని, నీ భార్యకు కూడా చెప్పాను. అధర్మము అని నాకు తెలుసు. ఎందుచేతనంటే ఒక్కే కడుపు చీల్చుకు వచ్చిన ఇద్దరిలో పెద్దదైన తన అక్క విషయం తనకు చెప్పకుండా ఉండడం పాపమే. ఆ పాపాన్ని కూడా ఒడికట్టుకొన్నాను కాని, యధార్థాన్ని ఆమెకు తెలియనివ్వలేదు. ఆ విషయాన్ని నా హృదయంలో ఇనుపపెట్టెలో పెట్టిన వస్తువులా దుర్భేద్యంగా దాచాను. ఇప్పుడు తాళాలు నీ చేతికి యిస్తున్నాను. శిక్షించినా, రక్షించినా, నాకన్నా చిన్నవాడవే అయిన నిన్నే నమ్ముకున్నాను అని ఇక చెబుతాను విను. నే నీ

విషయం చెప్పేనంతసేపూ అడ్డు రాకూడదు. ప్రశ్నలు వేయకూడదు. ఒక అనుభూతి సంభవించినప్పుడు, అది కూడా ఒక ఉత్తుంగ భంగం లాంటి అనుభూతి అయితే మానవ హృదయం ఎలా ప్రవర్తిస్తుంది అనే ప్రశ్న ఎంత హృదయ తత్వవేత్త అయినా చెప్పలేడు. కాస్త సావధానంగా విని సానుభూతిని చూపించి, మవునాన్ని వహించి గాలిలో పొగ కలిసిపోయినట్లుగా నీ మనస్సులోనే మరపు మసకలతో చెదరిపోనీ. ఈ విషయం విను—

నేను చాలా బీద కుటుంబానికి చెందిన వాడను. నాకు తల్లితండ్రులు చాల చిన్నతనం లోనే పోయారు. నేను ఇంటింటా వారాలు చేసుకొని వీధిలో వెలిగే దీపాల వద్ద చదువుకొని భగవంతుడు బుద్ధి ప్రసాదించాడు కాబట్టి, ప్రతి పరీక్షలో ఉత్తమంగా ఉత్తీర్ణుడనై ఆ రోజుల్లో కూడా ఉచిత వేతనా లిచ్చేవారు గాబట్టి, దమ్మిడీ ఖర్చు పెట్టకుండా చాలాకాలం చదివాను పెద్ద చదువులు చదివేందుకు కొంతైనా ధనం ఉంటేనే కాని వీలులేక పోవడంవల్ల కాస్త కలిగిన కుటుంబం లోంచి అమ్మాయిని పెండ్లి చేసుకున్నాను. వారు చేసిన ధనసహాయంతో పెద్ద పెద్ద పరీక్షలు ప్యాసవడమే కాకుండా చెన్నపట్నం వెళ్లి ప్లీడరు పరీక్ష ప్యాసయి వకాల్తీ చేసి రెండు చేతులా ఆర్జించాను న్యాయవాదవృత్తిలో.

సంపాదించిన పేరు విని ప్రభుత్వంవారు మునసబు పని యిస్తానంటే గర్వంగా వద్దన్నాను. నా భార్య కాపురానికి వచ్చిన కొంతకాలం వరకు నాకు సంతానం కలుగలేదు నా భార్య ఎన్నో నోములూ, వ్రతాలూ చేయగా ఆమె కడుపు ఫలించింది. మగవాడు పుట్టాలని నా భార్య ఎందరి దేవుళ్లకో మ్రొక్కుకొని ఎత్తు కట్టింది. నాకు మొదటి సంతానం వరప్రసాదితయై పుట్టింది. నా సంకల్పం ఏమిటంటే ? మా సత్యవతిని మగవానిలాగే పెంచి పెద్దదాన్ని చేసి విద్యాబుద్ధులు కూడా నేర్పుదామని సంకల్పించుకొన్నాను. అందుకు నా భార్య కూడా సాయపడి దోహదం చేసింది. మా అమ్మాయిని బడికి పంపినా, నేను శ్రద్ధగా ఇంటి వద్ద ఆమెకు చదువు చెప్పి, పరీక్షలలో అధికమైన మార్కులు సంపాదించి మగవారికంటే మిన్నగా ఉండేటట్లు చేశాను. ఆ రోజుల్లో ఆడవాళ్లకు చదువులే ఉండేవికావు. ఆడువారిచేత పెద్ద చదువులు చదివిద్దా మనుకున్నవారిని కులభ్రష్టులనీ, మతభ్రష్టులనీ చూచేటట్లు చూచేవారు. ఆడువారికి ఆ రోజుల్లో పెద్ద చదువులు చదువుదామంటే ప్రత్యేకమైన కళాశాలలు ఉండేవి కావు. మగవాళ్లతో కలసే ఆడువారు చదవవలసి వచ్చేది. అందుచేత అనేకమంది ఆడువారిని పెద్ద చదువులు చదివించేందుకు భయపడేవారు. అనేకమంది చేత మాటలు తిన్నా లక్ష్యపెట్టకుండా సత్యవతిని చదివించాను. నా బిడ్డ కూడా దైవభక్తీ, పూజా, పునస్కారం కలదు కాబట్టి శీలాన్ని కాపాడుకొంటూ ఇతరులు అనే అవమానకరమైన మాటలు సహిస్తూ, దించిన తల ఎత్తకుండా కళాశాలకు వెళ్లి, ప్రతిపరీక్షలోనూ అధికమైన మార్కులు సంపాదిస్తూ ఉపాధ్యాయుల యొక్క గౌరవాభిమానాలు పొందింది.

స్కూలుఫైనలు ప్యాసయిన తరువాత లోకం ఏమనుకున్నా సాహసించి ఇంటరు చదివించాను. ఇప్పుడు మీ అమ్మాయికి వచ్చినట్లే అప్పుడు మా అమ్మాయికి కూడా వల్లమాలిన మార్కులు వచ్చాయి. మా అమ్మాయి డాక్టరు పరీక్ష చదువుతానని పట్టుపట్టింది. అమ్మాయిని చెన్నపట్నం పంపాలి ఎం. బి. బి. ఎస్. చదివించాలని సంకల్పించుకున్నా. నాకు కొంతకాలం క్రితమే భార్య పోవడం రెండో పిల్లను నీ కిచ్చి పెండ్లి చేయడం జరిగింది అప్పుడు మన వూళ్లో చంద్రశేఖరయ్యగారని ఒక మునసబుగారుండేవారు. వారి అమ్మాయి కూడా చెన్నపట్నంలో ఉందనీ ఆమె కూడా ఎం. బి. బి. ఎస్. లో చేరుతుందనీ, ఆమెతో కలిసి మన అమ్మాయి కూడా ఉండవచ్చుననీ మునసబుగారు హామీ యిస్తూ పిల్ల విషయంలో

ఒక స్త్రీ తన పిల్లలు, సామానుతో ఆదరాబాదరాగా బస్సు ఎక్కింది. బస్సులో వున్న ఏ పెద్దమనిషీ కూడ ఆమెకు చోటు ఇవ్వలేదు.

ఇదిచూచిన బస్సుడ్రైవర్ క్రిందకు దిగి, ఆమెతో ఇలా అన్నాడు. "మీరు వచ్చి నా సీటులో కూర్చోండి. మీకు చోటు దొరికే వరకు నేను నిలబడి వుంటాను.

పెద్దమనుష్యులు హడలిపోయి వెంటనే ఆమెకు చోటు యిచ్చారు.

కుమారి సి. రాధ (అనంతపురం)

భయపడ నక్కర్లే దన్నారు. వారి అమ్మాయిపేర ఉత్తరం వ్రాశారు మా అమ్మాయి గురించి.

మా అమ్మాయి చెన్నపట్నం బయలుదేరుతున్నప్పుడు, 'నీవు భయపడకమ్మా. అక్కడ మాకు స్వంత ఇల్లు ఉన్నది. మా యింట్లో ఉండి మా అమ్మాయితో కలసి చదువుకొందువుగాని, నేను కూడా నీ తండ్రిలాంటి వాడనే సంకోచపడ నక్కర్లేదు.' అని అమ్మాయికి ధైర్యం చెప్పారు. సంపలేక సంపలేక మనస్సు రాయిలాంటిది అయినా తల్లిలేని పిల్లను, చదువుకి ఇలా పరాయి వూరు పంపుతున్నప్పుడు తండ్రి అయిన వాడికి ప్రాణం కొట్లాడకుండా ఉంటుందా ? అమ్మాయి చెన్నపట్నం వెళ్లిపోయింది ఎం. బి. బి. ఎస్. చదువు కని. అమ్మాయి ఎం. బి. బి. ఎస్. లో జాయిన్ అయినట్లుగా ఉత్తరం వచ్చింది. ఆ రోజుల్లో డాక్టరు పరీక్షకు చదివేవాళ్ళ పోషణ క్రింద వివరీతమైన ధనాన్ని వ్యయం చేయవలసి వచ్చేది. సామాన్య సంసారులు చితికిపోవలసి వచ్చేది. తొందరపడి ఆను చూచుకోకుండా డాక్టరు పరీక్షకు పంపించిన కొద్దిమంది సంసారులు కొంతకాలం చదివించి, బట్టలకయ్యే విపరీతపు ఖర్చు భరించలేక పిల్లల్ని చదువు మాన్పించినవారు కూడా కలరు. రోగి దగ్గరకు వెళ్లినప్పుడు సరియైన దుస్తులతో వెళ్లాలి. డాక్టర్ నచ్చితే కాని మందు పనిచేయదట మందు కంటే మనిషికే ఎక్కువ ప్రాధాన్యత ఆసుపత్రిలో ఉండే దుర్వాసన అనుభవించేందుకు అలవాటుపడని విద్యార్థులు, అత్తరువులు కూడా వాడవలసి ఉండేది.

శవపరీక్ష చేసిన చేతులతో అన్నం నోట పెట్ట బుద్ధిపుట్టదు కాబట్టి పండ్లు, పాలు మొదలైనవి స్పూన్, ఫోర్క్ తో తినడం కొందరు ఆంగ్లేయుల్లా అలవాటు చేసుకొనేవారు. పుస్తకాల పరిమాణం ఖరీదు తలుచుకుంటే ఎంతటివానికైనా తల తిరిగిపోక తప్పదు. చదువుతున్న ప్రతి ఒక్కరికి కోసి, అవయవాలు తెలుసుకునేందుకు, ఒక్కొక్క మృతశరీరం ఇయ్యగలిగే సమర్థత యుద్ధపు రోజుల్లో తప్ప, సామాన్యపు రోజుల్లో సాధ్యంకాని పని. అందుచేత చదువుకొనే విద్యార్థులు, జట్లు జట్లుగా కూడి ఒకే మృత శరీరాన్ని పరీక్ష చేయవలసి వచ్చేది. మానవ శరీరానికి ఒక రకమైన గోప్యత, రహస్యత, పవిత్రత ఆపాదించారు. కొంచెం వెగటుగా తోస్తాయి ఇటువంటి చదువులు నే నిలా అంటున్నానని స్త్రీలు వైద్య విద్య నేర్చుకునేందుకుగాని వ్యతిరేకినని అనుకోకు. అభ్యుదయాన్నే ఆశిస్తాను. స్త్రీలకు స్వాతంత్ర్యం ఇవ్వాలి ! అనే నినాదం నేనూ చేస్తాను పంజరంలో చిలకల్లా అనాదినుంచి, ఆడుదాన్ని అస్వతంత్రురాలుగా చేసి, బానిసగా వాడి, పంజరం తలుపులు విప్పాం, స్వేచ్ఛగా తిరగండి ! మీ కిచ్చిన స్వతంత్రాన్ని వాడుకోండి, అని మగువలను మనం హెచ్చరిస్తున్నా, ఇచ్చిన స్వతంత్రాన్ని ఎలా వాడుకోవాలో తెలియక దుర్వినియోగం చేస్తున్నారు ఎక్కువమంది స్త్రీలు. స్వతంత్ర మిచ్చాక మగువలు, స్వతంత్రం వచ్చాక దేశం కూడా ఇచ్చిన దాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. దుర్వినియోగం చేసే స్వతంత్రంకంటే బానిసత్వమే మేలన్నారు. ఆనాటి పరిస్థితులు నీకు తెలిసేందుకని వయస్సు మళ్లినవాణ్ణి కాబట్టి, అనుభవంచే మానవ స్వభావాన్ని తెలుసుకొన్నవాణ్ణి కాబట్టి నీకు హితోపదేశం చేయడానికి చెబుతున్నాను గాని వాగాడంబరం కోసం కాదు. ప్రస్తుతానికి వస్తున్నాం. అందుచేత నీకు చెప్పవచ్చే దేమంటే ? మా అమ్మాయి చదువుకొన్నంతకాలం అధికమైన డబ్బు పంపవలసి వచ్చేది. కలిగినవాణ్ణి అయినా డబ్బు పంపేందుకు కించపడేవాడిని. అమ్మాయి ప్రతి పరీక్షలో కూడా శ్లాఘింపబడే మార్కులు తెచ్చుకొని బంగారు పతకాలు పొంది భవిష్యత్తు మహోత్కృష్టంగా ఉంటుందనే ప్రబలమైన ఆశ నాలోనూ, ఆమెను తెలిసినవారి హృదయాల్లోనూ కలుగజేసింది. జీవితం ఒకలా ఉంటే ఫలం మరోలా ఉండవచ్చు. జీవితానికీ, జీవిత పరిణామానికి సమన్వయం వికరంగా చెప్పగలగడ మనేది హాస్యాస్పదం అవుతుంది. లోకాన్నీ, సంఘాన్నీ

అచ్చిరాని చదువులు

పాట బంధువునూ లెక్కచేయకుండా ఉన్నతాశయంతో నేను చేసిన యీ పనికి నాకు భగవంతుడు శిక్ష విధించి ఆజన్మాంతం అనుభవించమన్నాడు. నేనే కర్తనని అనుకోవడంనుంచి నాకీ హృదయవేదన కర్తను నేను కాను, వాక్తను నేను కాను అని అనుకోగలిగేతే, కష్టము ఉండదు. కష్టం ఎప్పుడు లేదో సుఖం అప్పుడే లేదు. తటస్థుడై ఉండడం జ్ఞాని చేయగలిగిన పని. నా కసాధ్యం.

అమ్మాయి మదరాసులో చదువుతున్న రోజుల్లో వారానికో ఉత్తరం వ్రాసేది. తన చదువు గురించి, తనను ఉపాధ్యాయుడు ఎంతో మెచ్చుకొంటున్నారని ప్రతిపరీక్షలోనూ తనకు మార్కులు అత్యధికంగా వస్తున్నాయనీ, రాత్రింబవళ్లు విరామం లేకుండా చదువుచున్నాననీ, నన్ను ఆరోగ్యం కాపాడుకోమని, అభిమానం ఉట్టిపడేట్టుగా, ప్రేమ వెల్లి విరిసేట్టుగా, కంట నీరు ఒలికేట్లుగా వ్రాసేది. అమ్మాయి వ్రాసిన ఉత్తరాన్ని పదేపదే చదువుకొని ఉప్పొంగిపోయేవాడిని. అమ్మాయి అఖండ ప్రతిభతో చదువుతున్నదనీ సంతోషపడ్డాను గాని, వెలుతురు వెనుక గాఢమైన చీకట్లు ముసురుకొంటున్నాయి అని తెలుసుకోలేక పోయాను. మనుష్యుని మృత్యువు వెంటాడినట్లు దీపానికి మీద చీకటి ఎల్లప్పుడూ ఆశ్రయించే ఉంటుంది. కాంతి హెచ్చుగుచున్నదని సంతోషిస్తాము. కాని వెలుగు తరువాత వచ్చే చీకటి అంతకు ద్విగుణీకృతంగా ఉంటుందనీ తెలుసుకోలేము. సంవత్సరాలు గడుస్తున్నాయి. అమ్మాయి వద్దనుండి ఉత్తరాలు రావడం తగ్గిపోతున్నది. వచ్చినా తాను కులాసాగా ఉన్నానని, తాను క్షేమంగా ఉన్నానవీ, నా క్షేమం వ్రాయమనీ రెండు ముక్కలు వ్రాసి ఉత్తరం ముగించేది. నా హృదయానికి కష్టం కలిగేది. నాలో అమ్మాయి విషయం, ఒక వింత అనుమానాన్ని కలిగించింది. ప్రతి శలవులకు వచ్చేది శలవలు అన్నీ అయ్యేవరకు ఉండి చివర మమ్మల్ని వదలలేక తాను వెళ్లలేక కంటతడి పెట్టుకుంటూ వెళ్లేది. రానురాను శలవల్లో ఆసుపత్రిలో పని చెయ్యాలని సాకుచెప్పి శలవలకు కూడా రావడం మానివేసింది. నాకు బాధా, అనుమానం కూడా వేధించడం మొదలుపెట్టాయి. ఒక యేడు శలవల్లో మునసబుగారి అమ్మాయి వచ్చింది. మా అమ్మాయి రాలేదు. మునసబుగారింటికి వెళ్లి వారి అమ్మాయిని, మా అమ్మాయిగురించి అడిగాను. ఆ అమ్మాయి 'ఏమి చెప్పమన్నారండీ! మీ అమ్మాయి వ్యవహారం ఏమి బాగోలేదు. మీరు ఏమీ అనుకోను అంటే చెబుతాను'' అని అంది. నా హృదయంమీద పిడుగు పడ్డట్లుగా అయింది చెప్పమ్మా నేనేమి అనుకోను అని వణుకుతూన్న గొంతుకతో అన్నాను. మునసబుగారి కూతురు ఇలా చెప్పడం ప్రారంభించింది.

—నేను మీ అమ్మాయి ఒకే క్లాసులో కలసి అక్కచెల్లెండ్ర కన్న ఎక్కువగా మెలగుతూ చదువు సంధ్యలు సాగించాము. మీ అమ్మాయికి ఉండే తెలివితేటలు, మేధస్సు, ధారణ అతీతమైనవి.



పేడి పండు

తె. శ. రావు

అందాలు చిందేటి చందమామ లాటి అతని ముఖం
అమృతం కురిపిస్తుందని మురిసి పోయాన్నేను!
అయినా నా హృదయ భాండం నిండుగ
అతను విషం కుమ్మరిస్తాడనుకోలేదు!

సెలయేటి లాటి అతని చిరునగవుకు
సహస్ర చంద్రికల జీవితం నాదనుకున్నా,
అయినా కాటుకలాటి కటిక చీకటి
అతను ఘాటుగా గ్రమ్మ జేస్తాడనుకోలేదు.

పూల మకరందం కోసం వాలెడి సీతాకోకచిలుకలా
చిలుక పలుకుల్లాటి తేనె మాటలు విని అతన్ని చేరా
తేనె పూసిన కత్తియని
తర్వాతగాని తెలుసుకోలేదు.

భక్తుడు దేవుణ్ణి పువ్వుతో పూజించగా
భక్తిమీఱ నా హృదయసుమాన్నే అతని కర్పించా—
అయినా కరాళ కర్కశ కరాలతో
అతనా సుమాన్ని విదళిస్తా డనుకోలేదు.

కవితాకింకిణి
బహుమతి పొందిన కవిత

అప్పిరాని చదువులు

ఆమెకుండే సూక్ష్మబుద్ధితో అసమానమైనటు వంటి మార్కులు సంపాదిస్తూ ఆడవారి మీదనే కాకుండా, మగవారిలో కూడా ఇంతటి ప్రతిభా వంతు లుండడం అసాధ్యం అని రుజువు చేసింది మా కాలేజిలో అందరి దృష్టి ఈమెమీద పడింది. ఉపాధ్యాయులు కూడ మీ అమ్మాయి నెంతో గౌర వించేవారు.

మా క్లాసులో జాన్ అని ఓ కుర్రవా డుండే వాడు. ఆ కుర్రవాడు కూడా గొప్ప తెలివితేటలు కలవాడు. ఒకమారు పరీక్షలో మీ అమ్మాయికి ఫస్టుమార్కు వస్తే మరొకమారు పరీక్షలో ఫస్టు మార్కు అతను సంపాదించేవాడు. మీ అమ్మాయి అతనూ ఒకర్ని మించినవారు మరొక రుగా ఉండేవారు. ఆతని తల్లిదండ్రుడు లేవరో

(57-వ పేజీ చూడండి)

మనమూ మనదేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

నత్తి - కారణ విచారణ

నత్తి అంటే యేమిటి?

సాధారణంగా మాటలు క్రమంగా మాట్లాడలేకపోవడమునూ, మాటలలో వివిధ శబ్దములను ఒక క్రమంలో, అంటూ అనవసరంగా అనేక పర్యాయములు ఉచ్చరించకుండా అనలేక పోవడమును **"నత్తి"** అంటారు. మాటలో ఒక అక్షరం, అనవసరంగా, దీర్ఘంగా ఉచ్చరించటం, అక్షరముల మధ్య ఆగడం, మాటల మధ్య అడ్డు తగిలినట్లు ఆగిపోవడం, అనవలసిన మాటను అనడానికి సంకోచించడం, యివన్నీ నత్తిగానే చెల్లిపోతున్నవి.

ఈమధ్య నత్తి చాలా ఎక్కువవుతున్నది. నూటికి ఒకరయినా, నత్తివారై వుంటారని వాక్ప్రజ్ఞుల పరిశోధనవల్ల తేలింది.

నత్తికి అత్యధికమయిన ప్రాధాన్యత జీవితకాలంలో రెండు ఘట్టములలో వస్తుంది. మాటలు, సాధారణంగా రెండవ సంవత్సరంనుంచి నాల్గవ సంవత్సరంలోగా, బాగా వచ్చివేస్తవి. ఆకాలంలో రాకపోతే, తల్లిదండ్రులు, సన్నిహితులయిన యితరులు ఆందోళన పడతారు. మాటలే రాకపోతే మూగవారవుతారేమోననీ, మాటలలో ఒక అక్షరం—ముఖ్యంగా మాటలో మొదటి అక్షరం—అనడానికి చాలా ప్రయత్నంచేసి చాలా మారులు అన్న తరవాతగాని మాట పూర్తిగా అనలేనప్పుడు నత్తివారవుతారనీ భయపడతారు. ఇది మొదటి మాటు.

రెండవ తరుణం, అంతకుపూర్వం బాగా మాట్లాడేవారే, అనేక కారణములచేత, మాటలు, ప్రయత్నం చేసిగాని మాట్లాడలేకపోవడం, మాట మొదటి అక్షరం అనేకమార్లు అని గాని మాట అనలేకపోవడం, ప్రారంభిస్తారు. తోటివారు అదిగమనించి హెచ్చరించడమో అవహసించడమో ప్రారంభిస్తారు. వ్యక్తి తను నత్తి వారిలో చేరిపోయినానని బాధపడడం, భయపడడం ప్రారంభం అవుతుంది.

ఒక మాటు ఒక వ్యక్తి, తనకు "నత్తి యేర్పడింది" అనే అనుమానానికి గురిఅయినాడా, అది ఆ వ్యక్తికి ఒక తీరని సమస్య అయి కూచుంటుంది.

మాట్లాడడంలో తడుముకోడం, అక్షరమును ఒకటి రెండుసార్లు ఉచ్చరించడం చాలా మందిలో తరుచు కనుపిస్తుంది.

కేవలం ఒక మాటనో, శబ్దాన్నో అనేక మారులు ఉచ్చరించడం, నత్తి అనుకోగూడదు. అసలు మాట్లాడడమే అనేక శబ్దములను మళ్ళీ మళ్ళీ ఉచ్చరించడం! బిడ్డ పదే పదే ఏడుస్తూ ఒకే ధ్వని చేస్తుంది. అనేక మంది పిల్లలు మాట్లాడడం పరిశీలిస్తే ఇతరల పిల్లలకంటె వారిలో వాగ్లోపములు ఎక్కువగా కనుపించవు. కాని ఆ పిల్లల్ని, నత్తివుందో లేదో నిర్ణయించడానికి పంపిస్తున్నామని చెప్పిపంపితే వారిలో ఎన్నో లోపములు కనిపిస్తవి. ఒకమారు తనకు "నత్తి వున్నది" అనే అభిప్రాయం కలగగానే పిల్లల్లోనూ, పెద్దలలోనూ కూడా మాట్లాడ్డం రక రకాలుగా మారిపోతుంది.

అంతకుముందు కొద్దిగా నత్తివున్నా, యితరులు గమనించి "నీవు నత్తివాడవు" అని చెప్పక ముందుకంటె అల్లా చెప్పిన తర్వాత నత్తి అధికమై పోతుందని పరిశోధనలవల్ల నికరంగా తేలింది. మాట మధ్యలో భయపడి ఆగిపోవడం, మాటలో ఒక భాగాన్ని మాత్రమే మళ్ళీ మళ్ళీ అనడం, మాటలను పూర్తిగా ఎక్కువసారులు అనడం. వాక్యంలో ఒక భాగాన్ని ఎక్కువసారులు అనడం—ఇది సాధారణంగా వ్రాసేటప్పుడు జరుగుతుంది—అన్నదే తప్పుగా అన్నామనుకుని మార్చి మళ్ళీ తప్పుగానే అనడం, వాక్యం మధ్యలోనో మాట మధ్యలోనో విడిచివేయడం, మాటలను దీర్ఘం చేయడం, ఈ వాగ్లోపములు, చెప్పకుండా పరీక్ష చేసినప్పుడు 42 మంది పిల్లలలో 6 శాతంగా ఆరుసార్లు జరిగితే, నీకు నత్తి అని చెప్పేక, అదే వరిశ్రమలో 16 సార్లు జరిగింది. పై విషయం గమనిస్తే, నత్తివారికి "నీకు నత్తివున్నద"ని పని పెట్టుకుని చెప్పడం వారికి ఎంత హాని చేస్తుందో తెలుసుకోవచ్చును.

నత్తి ఆరంభించినప్పుడు వాగ్రోగి వాగ్ధోరణి ఎల్లా వుంటుందో ఎవరికీ తెలియదు. నత్తి పూర్తిగా యేర్పడ్డ తరవాతేగాని వారి వాగ్ధోరణి పరిశీలించడానికి, నిపుణులకు అవకాశం వుండదు. నత్తిని ముందుగా గమనించేది సాధారణంగా తల్లి దండ్రులూ, సంరక్షకులు. తమరు మాట్లాడే విధాన్ని తల్లి దండ్రులు బాధగానో, నిరసనగానో చూస్తున్నారనే భావన పిల్లలకు కలగగానే వారికి తెలియకుండానే వారిలో అనదలుచుకున్న మాట అనడానికి సంకోచించడం ఎక్కువవుతోంది. క్రమంగా ఆ దోషం ఎక్కువై, అప్రయత్నంగా అంతకుముందు ఉచ్చరించగలిగిన శబ్దమునే, ఎంతో ప్రయత్నంచేసిగాని బిడ్డలు వుచ్చరించలేరు. ఆ ప్రయత్నంలో వారు గుక్కపడతారు. పెదవులు గట్టిగా అదిమి పెట్టుకుంటారు. ఏదో బరువుఎత్తేముందు ఉద్యమించినట్టుగా మాట్లాడ్డానికి ఉద్యమిస్తారు. ఇల్లా చేయడానికి వారి మనోగతభావాలలో కలిగిన మార్పేమిటో, వారినుంచి తెలుసుకోడం కష్టం. మనోగతభావాలు తెలుసుకుంటానికేగా మాటలు పుట్టినవి? మాట లేరానప్పుడు మనోగత భావాలు ఎల్లా వెల్లడించడం సాధ్యమవుతుంది? కాని వయస్కుల్లో నత్తి యేర్పడితే, వారిలో న్యూనభావాన్ని, మన సానుభూతితో తొలగించి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని రేకెత్తించి ప్రశ్నిస్తే వారు జ్ఞాపకం చేసుకుని ఏ పరిస్థితుల్లో మొట్టమొదటవారి మాట తడబడటం ప్రారంభమైందో చెప్పవచ్చు. ఆ సమయంలో వ్యక్తి తన వాగ్ధోరణిలో కలిగిన ఆటంకాన్ని తొలగించుకొంటానికి, చేసే అంగ విన్యాసం, అందుకు అతను చేసుకొనే మనో నిశ్చయం, ఆ నిశ్చయాన్ని అమలు జరపలేనప్పుడు అతని భావములు పొందేమార్పు, ఆ భావముల మధ్య — ఆత్మ విశ్వాసానికీ ఆత్మ విశ్వాసనాశనానికి మధ్య కలిగే తీవ్ర సంఘర్షణ. ఇవన్నీ అతను జ్ఞప్తికి తెచ్చుకొని వివరించవచ్చును. వీటికితోడు, అతని మానసిక జీవితం, ఆంతరంగికాభిప్రాయములు, తన [illegible]నోనా తను మాట్లాడే వారి విషయ[illegible] అతనికి ఏర్పడివున్న భావములు అతని మనస్థితీ, ఆశలు, భయములూ, ఆనందములూ, అసంతృప్తులూ వీటి అన్నిటి ప్రభావమూ అతని వాగ్ధోరణి మార్చిందనీ, మారుస్తున్నదనీ అతను గ్రహించి చెప్పగలుగుతాడు.

ఏ విధంగా నత్తి ఆరంభించినా అది ఒక వ్యక్తిలో ఆరంభమై, ఆ వ్యక్తిచేతగాని, ఇతరులచేతగాని గమనించబడ్డప్పుడే, ఒక ముఖ్యమయిన మార్పుగా గణించబడి, తను కలిగించే ఫలితములను కలిగిస్తున్నది. మాట్లాడేటప్పుడు తమరు చెప్పదలుచుకున్నది సరిగా చెప్పేమనే చాలామంది అనుకుంటారు. తమ వాగ్ధోరణి మారిందనిగాని, తమరు చెప్పదలచుకొన్న దానికి వ్యతిరేకంగానో, చెప్పదలచుకున్నంత వివరం లేకుండానో చెప్పేమనిగాని, వారుగా చాలామంది తెలుసుకోరు. అందుకే "ఒళ్ళు దగ్గిర

(56-వ పేజీ చూడండి)



కుదిరిన పెళ్ళి

ఆ సమయంలో గోపాలం ముఖమండలం వర్షించబోయే మేఘంలా ఉంది. రాధగుండె దడదడలాడింది. అతని ప్రశ్న, ఆ మాటలలో నిభావాలు అర్థం కాక ... ఇంక ఆలోచించ లేక పోయింది.

"అబ్బాయిగూడా వచ్చి పిల్లని చూసుకుంటే బాగుండేది బావగారూ!" అన్నాడు సూర్యనారాయణ, శివరామయ్యగారి వెనుకనేవస్తూ.

"వాడి మొహం, వాడు చూసేదేమిటి! నా మాట కాదనడు. ఈకాలం పిల్లల్లాంటి వాడనుకున్నారా! ఇన్నేళ్ళొచ్చినా యెదుట నిలబడి మాట్లాడాలంటే గజగజలాడిపోతాడు. ఇంతకీ కొంపతీసి మీ అమ్మాయిగానీ అబ్బాయిని చూడందే పెళ్ళి చేసుకోను అనటల్లేదుగదా?" అంటూ గొల్లున నవ్వుకున్నారు.

"సరే! ఇక నేను వుంటాను. ముహూర్తం పెట్టించి వెంటనే వుత్తరం వ్రాస్తే నేనూ ఆ వేళకి వచ్చి "శుభం"! అంటాను. ఏమంటారు?" అన్నాడు శివరామయ్య.

"అలాగే, ఉత్తరం యెందుకు? రేపో, ఎల్లుండో మా బావమరిది వస్తాడు. వాడిచేత కబురు పంపిస్తాను" అన్నాడు.

"మంచిది. అలాగే చేయించండి" అంటూ బండి ఎక్కాడు శివరామయ్య. బండి ముందుకు సాగింది. సూర్యనారాయణగారు చెరువుకట్టదాకా వియ్యంకుడుగార్ని సాగనంపి ఇంటిముఖం పట్టాడు.

* * *

రాధపెళ్ళి పదిహేను రోజు లుండనగానే పెళ్ళి పనులతో ఇల్లంతా సందడిగావుంది. కొందరు చుట్టాలు అప్పుడే వచ్చి తిష్ఠవేశారు. సూర్యనారాయణగారు పెళ్ళికి కావల్సిన సరుకులన్నీ తెప్పిం





చేశారు. ఇంటినిండా కారము, పసుపు, దంచే వాళ్ళూ, పెసలు, మినుములూ విసిరేవాళ్ళూ, అప్పడాలు చేసేవాళ్ళతో నిండిపోయింది. పందిరికి తాటాకు తెప్పించి వీధిగోడ ప్రక్కగా మండె వేయించారు. పశువుల పాక ప్రక్కన దూలాలు, వాసాలు పడవేశారు. పందిరిని ప్రత్యేకంగా బావమరిదికి పురమాయించాలని ఆయన ఉద్దేశ్యం. కానీ, వారం రోజులక్రిందటే రావలసిన అతను యింతవరకూ రాలేదు.

ఆరోజు సాయంత్రం మూడుగంటలైంది. ఎండ నిప్పులుచెరుగుతున్నది. వీధివసారాలో కూర్చుని శుభలేఖలు వ్రాస్తున్నారు సూర్యనారాయణ గారు. అప్పటివరకూ ఇంటిపనులతో, బంధువులతో సతమతమైన సుందరమ్మ వీధివసారాలోకి వచ్చి కొంగు పరుచుకుని నడుం వాల్చింది. వకసారి తలెత్తి భార్యని చూచి "గోపాలం రానేలేదే?" అన్నాడు.

"ఏమో! వాడికేం పనులొచ్చాయో! ముహూర్త నిర్ణయం విషయం వ్రాశారా!" అన్నది.

"రాయకపోవటమేమిటి? స్వయంగా వచ్చి ఇక్కడి పనులన్నీ చేయించాలి. అమ్మనిగూడా తీసుకురమ్మని రాస్తేనూ!"

"ఏమో మరి" అంది. మళ్ళీ ఎవరి పనుల్లో వారు మునిగిపోయారు.

"ఆమెకన్న చక్కనోడు, అతిలోకసుందరుడో యమ్మా ఆహా......ఆహా"......అంటూ లోపల పసుపుకొట్టేవాళ్ళు కూనిరాగాలుతోను, మధ్యాహ్నం నిద్రతీసి ఆకలితో దీర్ఘాలుతీసే పిల్లల ఏడుపులతోను ఇల్లు ప్రతిధ్వనిస్తోంది. వీధిలో వంటెద్దుబండి ఆగిన చప్పుడైంది. బండిలోనుంచి వక్క ఉరుకున లోపలకు వస్తున్న గోపాలాన్ని చూచి, "రావోయ్ రా! రా!" అంటూ అప్పుడే సన్నగా గురకతీస్తున్న భార్యని "ఏమేవ్! విన్నే, మీ తమ్ముడొచ్చాడు లే! లే!" అంటూ లేపాడు.

మగతనిద్రలోనున్న సుందరమ్మ ఉలికిపడి లేచింది. ఎదురుగానున్న తమ్ముణ్ణి చూసి" అమ్మ రాలేదుట్రా" అని సమాధానానికైనా ఎదురుచూడక "శాయమ్మా! తమ్ముడొచ్చాడు, కాళ్ళు కడుక్కొనేందుకు నీళ్ళు పట్టుకురా!" అంటూ లోపలికి వెళ్ళిపోయింది. "వారంరోజులు ముందుగా

VARIETY

రమ్మంటే ఇప్పుడా రావటం" అన్నారు నిష్ఠూరంగా బావమరిదిని.

మంచినీళ్ళగ్లాసుతో వచ్చింది సుందరమ్మ.

"అమ్మకి వంట్లో బాగుండటల్లేదు బావ గారూ! అదిగాక గేదె ఈనమోపై ఈ రోజో, రేపో అన్నట్లుంది. చేలకి నీళ్ళు పట్టే ఊడ్పుల పని పాలేళ్ళకి అప్పజెప్పి ఎంత త్వరగా రావాలన్నా ఈ రోజుకి అయింది. ఇంతకీ పెళ్ళి ఖాయమైన ట్లేనా!" అన్నాడు.

"అయినట్లేనా ! ఏమిటోయ్ ! శుభలేఖలు వేయించటం గూడా అయిపోతేనూ!" అన్నాడు.

బండివాడు వక పెద్ద గోనె మూట, వక తట్ట తెచ్చి అరుగుమీద పెట్టటంచూసి "అవేమిటోయ్" అన్నాడు.

"పనసకాయలు, మామిడి పళ్ళు మన తోటలోవి బావా!" అన్నాడు.

"ఇవన్నీ ఏమిటోయ్" అని నవ్వుగా నవ్వి ఊరు కున్నాడు.

"రాధ ఇంట్లో లేదా బావా!" అంటూ ఇంట్లోకి జొరబడ్డాడు గోపాలం.

పడకగదిలో పందిరిమంచంమీద పడుకుని పుస్తకం చదువుకుంటోంది రాధ.

అకస్మాత్తుగా గదిలోకి జొరబడ్డ మేనమామని చూచి జారిపోతున్న పైటను పైకి లాక్కుంది. రాధని దీర్ఘంగా చూస్తూ నిలబడిపోయాడు గోపా లం. ఆ క్షణంలో రాధ వక వింతశోభతో మెరిసి పోతోంది. తెల్లకలువల్లాంటి కళ్ళు, గడ్డంక్రింద పెనరబద్దంత పుట్టుమచ్చ, నవ్వగా చూడ ముచ్చ టగా వుంది. గోపాలం మెల్లగా రాధ దగ్గరకు వచ్చాడు. అతని కాళ్ళు తడబడ్డాయి.

ఆమెకళ్ళల్లోకి చూస్తూ "రాధా! ఈ పెళ్ళి నీ కిష్టమేనా!" అన్నాడు.

రాధ తలవొంచుకుంది సిగ్గుతో.

"పిచ్చిది! జీవితాంతం నువ్వు సుఖంగా ఉండ టమే నాకు కావలసింది" అంటూ వెనుదిరిగి గుమ్మం దాటాడు.

ఆసమయంలో అ త ని ముఖమండలం వ ర్షి ం చ బో యే మేఘంలా ఉంది. ఎప్పుడూ చిరునవ్వు నవ్వే మామయ్య, గ ం భీ ర ం గా హా లా హ ల ం మ్రి ం గి న పరమశివునిలా ఉండటం చూసిన రాధగుండె దడదడలాడింది. అతని ప్రశ్న, అతని మాటలలోని భావాలూ అర్థం కాలేదు. వకవేళ మామయ్య తనని... ...ఇంక ఆలోచించలేకపోయింది. గోపాలం ఎత్తుకు తగ్గ లావు, గ్లాస్కో పంచ, పొట్టిచేతుల తెల్లని చొక్కా, గిరజాలుతిరిగిన జుట్టు, ముఖ్యంగా ఆనందాన్ని చిందించే ముఖం, ఆకర్షణీయంగానే ఉంటాడు. రాధకన్నా మూడేళ్ళు పెద్దవాడు. వీళ్ళిద్దరిమధ్యా ఉన్న వత్యాసమల్లా చదువులోనే. రాధ బస్తీలో ఇంటర్ ప్యాసయింది. గోపాలంమాత్రం వాళ్ళ ఊళ్లోని హైస్కూల్లో ఫిఫ్త్‌ఫారమ్ వరకూ చదివి తండ్రిపోయి, పొలం, ఇల్లూ బాధ్యతలు నెత్తిన పడటంతో చదువుకు స్వస్తిచెప్పాడు. కానీ, వాళ్ళ ఊరి పంచాయితీ, అతని ఉత్సాహానికీ, మంచితనా నికీ మెచ్చి బోర్డు మెంబరుగా చేసింది. ఈసారి ఎన్నికలలో ప్రెసిడెంట్ అవాలని ఆవూరి ప్రజల కోరిక.

చిన్నతనంలో రాధ ఎక్కువరోజులు వాళ్ళ అమ్మమ్మగారింట్లోనే ఉండేది. తాతయ్య "రాధా గోపాలం" అను చెరొక తొడమీద కూర్చోబెట్టు కొని కథలు చెప్తూండేవాడు. గోపాలం వాళ్ళ నాన్న చూడకుండా రాధని గిల్లుతుండేవాడు. రాధ తాతయ్యతో ఫిర్యాదుచేస్తూ ఉండేది. ఆ వయస్సులో చెరువుగట్లు, చింతచెట్లు, ఇసుక దిబ్బలు వీళ్ళు తిరగనిస్థలమంటూ లేదు ఆ వూళ్లో. ఆ రోజుల్లో గోపాలం "నేను కాకపోతే నీకు మొగు డెవడొస్తాడే?" అనేవాడు రాధవీపుమీద చరిచి.

"ఎవడో వకడు నాకు నచ్చినవాడు. మనస్సు మెచ్చినవాడు" అనేది రాధ చేతులాడిస్తూ.

తర్వాత తాత చనిపోవడం, రాధ మెట్రిక్ ప్యాసయి కాలేజీలో జేరటం, నాలుగు సంవత్స రాల్లో చాలా మార్పులురావటం, ఈ రో జు మామయ్య ఈ వి ధ ంగా మాట్లాడటం, వకటొ కటిగా స్ఫురణకి తెచ్చుకుంటూ పందిరిమంచం లోనే అతుక్కుపోయింది రాధ. వ క వే ళ తను మామయ్యకి ద్రోహం చేస్తున్నానేమో ! అనుకుని బాధపడింది.

"అదేమిటే! దీపమన్నా వేసుకోకుండా అట్లా పడుకున్నావ్ ?" అంటూవచ్చి తల్లి దీపం వెలిగించే దాకా రాధ స్వప్నావస్థనుంచి మేలుకోలేదు.

"ఏమే, అట్లా ఉన్నావ్" అంది కూతుర్ని దీర్ఘంగాచూస్తూ.

"ఏంలేదు" అంటూ వెళ్ళిపోయింది రాధ.

* * *

"హల్లో ! ఫ్రండ్స్, గుడ్ మ్యాన్" అంటూ చేతిలో వకకట్ట శుభలేఖలతో ప్రవేశించాడు రమణ హాస్టల్లోకి.

"ఏమిట్రా! ఏమిట్రా!" అంటూ చుట్టూ మూగారు బి.యే. ఆనర్సు విద్యార్థులంతా.

"మన పెళ్లోయ్" అన్నాడు, శకీమని.

"మనపెళ్ళా...?" అంటూ గుడ్లు తేలేశాడు శివం.

"అదేరా! నా పెళ్ళి"అన్నాడు.

మిత్రులంతా శుభలేఖలందుకుని రమణని విష్ చేశారు.

"ఒరేయ్ శివం బజారుదాకా పోదాం! రారా" అన్నాడు రమణ.

"బజారుకా!" అన్నాడు అనుమానంగా.

"రావోయ్, నాగమ్మా" అంటూ రోడ్డుమీదికి దారితీశాడు రమణ.

"ఏరా! ఇంతకీ నీ కాబోయే భార్యారత్నం ఎలా ఉంటుంది? చెప్పావు కాదేం?" అన్నాడు శివం.

"ఏమోరా! నే నాపిల్లను చూడనేలేదు !" అన్నాడు నిరుత్సాహంగా.

"చూడలేదూ!" రెట్టించాడు.

"ఊహూ!" అన్నాడు.

"అయితే పితృవాక్య పాలకుడునై మీ నాన్న ఏరిన పిల్లనే చేసుకోవాలనుకుంటున్నావా!" అన్నాడు.

"ఔ"నన్నట్లు తలూపి ఊరుకున్నాడు.

"ఛఛ, , నువ్వింత తెలివితక్కువవని చేప్తావని కలలోగూడా అనుకోలేదురా రమణా! మీ నాన్న పిల్లని చూడటం, ముహూర్తం పెట్టించటం, పెళ్ళి చేసుకోమనటం, నువ్వు గంగిరెద్దులా తలూపడం ఛీ! ఛీ!!...... వేరేమేమాత్రం పలికిందేం?" అన్నాడు.

"పదనుకుంటూ!" అన్నాడు రమణ.

"అద్గదీ! అసలుసంగతి చెప్పవేం? అందుకనే పిల్లని చూడకపోయినా ఒప్పుకున్నావ్". కాలేజీలో ఆదర్శం, అభ్యుదయం అంటూ లెక్చర్లిచ్చేవాడివి, వరకట్నం నశించాలని గొంతు చించుకునేవాడివి, ఏమైందిరా నీ అభ్యుదయం. కనీసం పిల్లని గూడా చూడలేదే! కట్నం చూసేసరికి మీ నాన్న చత్వారం కళ్ళకి ఏ పిల్లయినా నచ్చివుంటుంది! ఇంతెందుకూ! నువ్వాపిల్లని చూడలేదు. ఒకవేళ ఏదైనా ఆమెకి ఒక వంకవుంటే, రేప్పొద్దున మన ఫ్రెండ్సంతా నీ భార్యా రత్నాన్ని చూపమంటే ఎట్లా చూపగలవ్? నీకు నలుగురిలో ఎంత అవమానం? ముఖ్యంగా ఆ సిరస్తార్‌గారమ్మాయి (రోడ్డురోలర్) నిన్నెంత తాటాకులు కడ్తుందో ఆలోచించావా?" అంటూ ఒక్కబిగిన లెక్చరు దంచేశాడు శివం. రమణ ఆలోచనలోపడ్డాడు.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?" అని రెట్టించాడు.

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావురా! పిల్లని చూడకుండా చేసుకోవాల్సివచ్చిందని నాకూ బాధగానే వుంది. ఏం చెయ్యనురా" అన్నాడు అయోమయంగా!

"చేసేదేముంది" పెళ్ళిప్రయత్నాలు ఆపి "పెళ్ళిచూపులు" జరిగే ఏర్పాటు చేయించమని మీ నాన్నకి రాయటమే!"

"అయ్యబాబోయ్, అట్లా అంటే మా నాన్న డొక్కచీరేస్తాడురా! ఆయన కెదురుగా వెళ్ళటమంటేనే నాకు భయం. ఏమైనా నన్ను కాపాడరా శివం" అన్నాడు చేతులు పట్టుకుంటూ రమ

...లా మెల్లగా ప్రక్కనేవున్న హోటల్లోకి దారితీశారు. శివం హోటల్ బల్లమీద చేతులాన్చి చాలాసేపు ఆలోచించాడు. శివాన్ని చూస్తూ రమణ కాలం గడుపుతున్నాడు.

ఉన్నట్లుండి "సరే, ఒక పని చెయ్" అన్నాడు.

ఏమిటన్నట్లు చూశాడు రమణ.

"నేను పెళ్ళికూతుర్ని చూడకుండా ఈ పెళ్ళికి ముహూర్తం పెట్టారుగాబట్టి, నవ్యంగా ఈ పెళ్ళి ప్రయత్నాలు ఆపి, పెళ్ళిచూపులకు ఏర్పాటు చేశారా సరేసరి. లేదా! ఇట్నుంచి ఇటే ఏ సన్యాసాశ్రమానికో, హిమాలయ పర్వతాలకో! అండమాన్ దీవులకో చెక్కేస్తానని, పెళ్ళిచూపుల ప్రయత్నం చేస్తే యిట్నుంచి యిటే పెళ్ళి పిల్లని చూసివస్తానని, పక్క ఎక్స్‌ప్రెస్ లెటర్ పడెయ్. ఏం జరుగుతుందో చూద్దాం" అన్నాడు శివం.

ఈ పద్ధతి రమణకి బాగా నచ్చింది. అతనికీ పెళ్ళికూతుర్ని చూడాలని తహతహగావుంది. "నువ్వు గూడా రావాల్రోయ్" పెళ్ళిచూపులకి. అన్నాడు రమణ శివాన్నుద్దేశిస్తూ.

ఈ మాటతో ఎగిరిపడ్డాడు శివం. తమాయించుకుని "నేనా......నేనెందుకులేరా.... అసలే పల్లెటూరు" చివరి మాటకి గుటక పడ్డది.

"అందుకే నిన్నూ రమ్మనేది" అన్నాడు, తద ధ్యానంగా, రమణ.


* * *

"పోస్టు" అన్న కేకతో అప్పుడే భోంచేసి చెయ్యి కడుక్కుంటున్న సూర్యనారాయణగారు వీధిలోకి వచ్చారు. "ఎక్స్‌ప్రెస్" లెటర్ అంటూ ఒక కవరందించాడు "పోస్టుమాన్" కవరందుకుని కాయితంమీద సంతకం చేశాడు.

అంతవరకూ పందిరికి గోతులుతీయిస్తున్న గోపాలం బావగారు సంతకంపెట్టి కవరందుకోవటంచూసి "ఎక్కడ్నుంచి బావా" అన్నాడు.

"అదేరా! వియ్యంకుడుగారి దగ్గర్నుంచి" అంటూ ఎండకి దృష్టి ఆనక వసారాలోకివచ్చి కవరు చింపి చదవటం మొదలుపెట్టాడు. ఉత్తరం చదువుతున్నంతసేపూ ఆయన ముఖంలోని మార్పుల్ని గోపాలం చదువ గల్గాడు. ఉత్తరంపూర్తయ్యేటప్పటికి ముచ్చెమటలు పోశాయి.చేతులు వణకటం ప్రారంభించాయి.

"ఏమేవ్! నిన్నే. ఎక్కడేడ్చావే?" అంటూ పెద్ద కేకలుపెడ్తూ వసారాలోనుంచి ఇంట్లోకి వెళ్ళాడు. గోపాలానికిదేమీ అర్థంగాక బావగార్ని అనుసరించాడు.సూర్యనారాయణకేకలతో వంటింట్లో పని చేసుకుంటున్న సుందరమ్మ, గదిలో పుస్తకం చదువుకుంటూన్న రాధ, కంగారుగా బయటకు వచ్చారు. రాధ గదిగుమ్మంముందు నిలబడి పోయింది. సుందరమ్మమాత్రం "ఏమిటా అరుపులు" అంటూ ముందుకొచ్చింది. "విన్నావా!



విన్నావా! ఇల ... ప్రయత్నా లన్నీ చేసుకున్నాక, పెళ్ళికొడుకు పిల్లని చూడాలని పట్టుబట్టాడుకాబట్టి పెళ్ళిప్రయత్నాలాపి, పెళ్ళి చూపుల ప్రయత్నాలు చేయమనీ, తన తొందరపాటుకు మన్నించమనీ, అబ్బాయి అమ్మాయిని చూస్తే కాదనడనీ, అప్పటికీ నన్ను కోకపోతే చెవులు నులిమి పప్పిస్తాననీ, పిల్లని చూడందే పెళ్ళిచేసేట్టయితే సన్యాసుల్లో కలుస్తానని పిల్లవాడు రాసాడనీ, రేపు రైల్లో పిల్లని చూడటానికి అబ్బాయి వస్తాడనీ, కనుక ఆ ప్రయత్నాలు చేయమనీ, మరోలా భావించవద్దనీ వియ్యంకుడిగారి సారాంశం" అంటూ గుక్కతిప్పుకోకుండా చెప్పేశాడు.

ఈమాటలు విన్నవాళ్ళందరూ స్థాణువుల్లా నిలబడిపోయారు. గోపాలం రాధ నిలబడ్డ గుమ్మంకేసి చూశాడు. అప్పటికే రాధ అక్కడనుండి నిష్క్రమించింది. ఆరోజు ఆ ఇంటిల్లిపాది ముఖాలలో ఎక్కడా ఆనందంలేదు. అంతా ముభావనగా ఉన్నారు.

ఆరోజు పదిగంటలకి శివరామయ్యగారు, రమణ, శివం ముగ్గురూ బండిదిగారు. సూర్యనారాయణ గౌరవంగా అందర్నీ ఆహ్వానించాడు. రెండు గంటలకి పెళ్ళిచూపులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంటిల్లిపాదీ వరండాలో చేరారు. రాధని గదిలో నుంచి వాళ్ళమ్మ తీసుకువచ్చి తివాసీమీద కూర్చోపెట్టింది. రాధ అందం చూడగానే రమణకళ్ళు మిరుమిట్లుగొల్పాయి. శివం కళ్ళు చిట్లించాడు.

"ఇప్పుడేమంటావ్" అన్నట్లున్నాయి శివరామయ్య చూపులు.

రమణ కాసేపు తల దించుకుని మళ్ళీ తల ఎత్తాడు.

"చదువుకున్నదా!" అన్నాడు శివరామయ్యని చూస్తూ రమణ.

"నన్నడుగుతావేం? ఆ అమ్మాయినే అడుగు" అన్నాడు.

"చదువుకున్నారా!' అన్నాడు రమణ.

"ఆ" అంది. రాధ వీణమీటినట్లు.

"ఏం చదివారు?"

"ఇంటర్"

"సంగీతం వచ్చా"

సిగ్గుపడింది....."ఏదో కొంచంవచ్చు" అన్నాడు సూర్యనారాయణగారు.

ఇంకేం అడగాలన్నట్లు శివంవంక చూసాడు రమణ.

"ఒక పాటపాడిస్తారా!" అన్నాడు.

"ఒక పాట పాడమ్మా" అన్న తండ్రిమాటకి కాస్త అభిమానపడ్తూ, చివరకు ఒక పాట పాడింది.

"కొంచెం ఇంగ్లీను చదివిస్తారా!" అన్నాడు శివం.

ఇంగ్లీషుపేపరు చదివింది రాధ.

"మాతృభాషను మర్చిపోలేదుగదా" అన్నాడు శివం.

అందరూ మౌనంగా వూరుకున్నారు.

"వంటచేయడం వచ్చా" అన్నాడు రమణ శివాన్ని అనరాతీసుకుని.

మౌనంగా తల ఊపింది రాధ.

"లేచి కొంచందూరం నడుస్తారా!" అన్నాడు శి...

... వింటుంటే రాధకి కళ్ళనీళ్ళ పర్యంతమైంది.

తల్లి కూతుర్ని లేవదీయబోయింది.

"మీరెందుకు లేవదీయటం? ఆమె లేవలేదా!" అన్నాడు శివం.

రాధకళ్ళుపెద్దవిచేసి శివాన్ని చుర చురా చూసి లోపలకు వెళ్ళిపోయింది.

"ఏరా! ఏమంటావ్?" అన్నాడు శివరామయ్య కొడుకుతో.

మౌనంగా రమణ శివం వంక చూశాడు. శివం తలాడించాడు.

"ఇష్టమేనా!" అన్నాడు తండ్రి. రమణ తలాడించి వీధి వసారాలోకి వచ్చేశాడు.

"చూశారా బావగారూ! ఈకాలం పిల్లలింతే. ఇంత రాద్ధాంతంచేసి చివరకు వప్పేసుకున్నాడు. ఇంక మాకే అభ్యంతరమూ లేదు. అనుకున్న ముహూర్తానికే పెళ్ళి జరిపించేట్లు చూడండి" అన్నాడు శివరామయ్య వీధి వసారాలోకివస్తూ.

"అలా జరగదు!"

అంతా కంగారు పడ్డారు. చుట్టూ చూశారు. గదిగుమ్మంలో కర్రను ఒకచేత్తో పట్టుకు నిలబడ్డ రాధ "అలా జరగటానికి వీల్లేదు" అంది మళ్ళీ గంభీరంగా.


సూర్యనారాయణ కలవరపడిపోయాడు.

శివరామయ్య నోరు తెరుచుకు నిలబడిపోయాడు.

రమణ, శివం, కొంచం దూరంలో ఉన్న గోపాలం

(47-వ పేజీ చూడండి)

బంగారం - సింగారం - 'రాజా' చిత్రకథ -




బంగారం-సింగారం- చిత్రకథ-
చూడు మావయ్యా-ఇదేం పొరుగూరు కాదు-వెళ్ళేది పొరుగులోకం కాబట్టి పెద్దనోట్లు పెద్దకట్టలూ-వజ్రాలూ పెట్టెలూ పెట్టి పట్టుకొచ్చెయ్-
ఈలోగా నేవెళ్ళి ఏరోడ్రోంకి టాక్సీ- అక్కడనుంచి రాకెటోడ్రోమ్‌కి ఫోను కాస్తరూ మాటాడుతా- దారి ఖర్చుకి చిల్లరగా ఓ ఐదారు కోట్లు వేరే పట్టుకురండి-అన్నట్టూరో సింగారం-
చిల్లరకి కోటి!!!
ఓ రూపాయప్పివ్వరా- నిధి తవ్వగానే ఇచ్చేస్తా ..... థాంక్యూ
ముగ్గురూ టాక్సీలో బయలుదేరారు - రైలు క్రాసింగు వద్ద గేటు వేసి వున్నందువల్ల ఆగారు
పిడతలండి పిడకలు-
ఏయ్ పిల్లా ఎలా ఇచ్చావ్-
వంద పావలాలు బాబూ- అయినా కారు మీదెళ్ళే వారు మీకెందుకు బాబయ్యా?
ఎందుకో అందుకు వందగ తేసుకు నేందుకు.... మూర్ఖాలకిస్తావ్?
తీస్తారండెంతే...
ప్లీజ్ లెట్ మి హెల్ప్-
వాట్ బ్యూటీ! నాటు బ్యూటీ!
మూ వా యే-
మూవ్.. మూవాయే
అసలు వాటీజ్ దిస్- అంకుల్- మధ్యా ఈ పిడకల వేటేమిటి? యూ బార్బేరియన్ యూ?
ఛీ- ఎందుకేవిటి- ఇంత చవగ్గా వస్తే- వూళ్ళో వంద రూపాయిలు చేసి అమ్ముతున్నాయి తిరిగొచ్చాక అమ్ముకోవచ్చు అందాకా కూడా వుంటేనేం? మనమేం మొయ్యాలా పెట్టాలా!
అయ్యాచ్చా! వేసెము పంగిపోయాం - మీ పిడత వ్యాపార ప్రజ్ఞకి!!
5


కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన
రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం
రాకుండాకూడా కాపాడుకోండి!
ఎందుకంటే : ఒక్క సారి తోముకొంటేనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85 % వరకు తొలగించును
కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే అపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వమెన్నడూ తెలియచేయనంతటి శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది !
ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమం తప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చేవతనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది !
పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి !
DENTAL CREAM
COLGATE
TOOTH POWDER
మీకు పౌడరు కావాలంటే, ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు... ఒక డబ్బా వెంట వస్తుంది
కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
✔ నోటి దుర్వాసనను పోగొట్టును
✔ దంతక్షయమును నిరోధించును
✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును
COLGATE
DENTAL CREAM
నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు
ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

రత్నామహీధర్


"మగవాడైతే ఎంతలయ్యాకైనా జీతమిస్తారు. పైనో మాటయ్యాకై దొరుకుతుంది. ఏదో కాలక్షేపం బాగానే ఉందమ్మా వదినా" అన్న మాటలు కీర్లీలుకడుతున్న నా చెవిలోంచి దూసుకుపోయేయి. ఎవరా ఈ గజెటెడ్ ఆఫీసరుగారి భార్య? అని చూడసాగేను. పక్కనే కూర్చున్న జగదాంబగారి ప్రశ్నకు మా యింటి ఎదురుగుండా ఉన్న నాంచారమ్మగారి సమాధాన మిది. నా క్కాసేపు మతి పోయింది. ఎందుకంటే, ఆవిడగారి అల్లుడు (నాకు బాగా తెలుసులెండి) ఏ. జి. ఆఫీసులో మొన్ననే గుమాస్తాగా ప్రవేశించాడు భగీరథప్రయత్నం మీద. ఇంతలో అతగాడికి యింతజీత మెలా వస్తున్నదో నా కర్థంకాలేదు. నా ప్రక్కనే ఉన్న శశి "విన్నావా ఆవిడ గొప్ప, అందుకే ఆడదాని వయస్సు మొగాడిజీతం అడక్కూడదన్నారు మనవాళ్ళు" అంది. నా కేమిటోలా అనిపించింది. కాని అదన్నది అక్షరాలా నిజం. ముఖ్యంగా ఆడవాళ్ళలో ఈ బలహీనత చాలా ఎక్కువగా ఉంటుంది. వయస్సు ఎవరేనా అడిగేసరికి ఠకీమని నాలుగేళ్లనా అధమం తగ్గందే జవాబు రాదు. అలా వయస్సును దాచుకోవటంవల్ల వచ్చే ప్రయోజన మేమిటో అర్థంకాదు. ఈమధ్య నేను ఒక పెళ్లికి వెళ్ళేను. పెళ్లికూతురు నా స్నేహితురాలు. మా అమ్మ ఆ పిల్లచేతిలో రవికలబట్ట పెడుతూ ప్రక్కనేఉన్న ఆవిడతో "మీ అమ్మాయికి వేగిరమే పెళ్లి కుదిరిందండీ, యిరవై వెళ్లాయా" అంది యధాలాపంగా. వెంటనే ఆవిడ తడుముకోకుండా "ఎక్కడ వదినా మొన్నేగా దాని పుట్టింరోజు? పద్దెనిమిది వచ్చేయి" అంది మొగ పెళ్లివారివేపు తిరిగి వాళ్ళు వినేటట్టు గట్టిగా. దానికి, అదే నా స్నేహితురాలికి, పాతికేళ్ళన్నాయని నాకు తెలుసని ఆవిడకీ తెలుసు. మరి ఈ అబద్ధం ఎందుకో నా కర్థంకాలేదు..

వయస్సు తగ్గించి చెప్పుకున్నంతమాత్రాన మనకి వయస్సు రాదుగా! దీనినే కాబోలు ఆత్మవంచనంటారు. దీనివల్ల లాభాలకంటే అనర్థాలే ఎక్కువ ఉన్నాయని నా అభిప్రాయం. కారణం ఏమిటంటే, ఒక్కొక్కరికి ఒక్కొక్కరకంగా చెప్పటం అవుతుంది. నాకు చెప్పినప్పుడు పాతికనీ, మీకు చెప్పినప్పుడు పద్దెనిమి దనీ, చెబుతా రనుకోండి. మనిద్దరం కలుసుకొన్నప్పుడు ఆ ప్రస్తావన వస్తే అది అబద్ధమని అతి సులువుగా తేలిపోతుంది. ఇహ అంతకన్నా అవమాన మేముందో చెప్పండి? అంతేకాదు. దీనివల్ల అనేక పొరపాట్లకు దారిచేస్తున్నామన్నమాట. మా పిన్నికూతురికి ఇరవై ఏడేళ్లున్నాయి. ఆపిల్ల పెళ్లిగురించి వాళ్ళు విపరీతమైన బాధపడేవారు. చివరికి అందరికీ తమకూతురి వయస్సు తక్కువ చెబుతూ ఉండేవారు. సరే అనగా వినగా ఓసంబంధం స్థిరమైంది. తీరా అంతా సిద్ధమయ్యేక తెలిసిం దేమిటంటే, ఆ పిల్లవాడు మా పిన్ని కూతురు కంటే చిన్న అని. ఎందుకంటే వీళ్ళు తమకూతురు ఏ సంవత్సరంలో పుట్టిందో జ్ఞాపకం లేదని చెప్పేరట. దానికి తోడు వయస్సు యిరవై అని చెప్పేరట. ముఖ్యంగా ఆడవాళ్ళ వయస్సు యిరవై అయిదు, ముప్ఫై అయిదు లోపల చూసి చెప్పటం కష్టం. సరే, యింకేం పెళ్లి కూడా అయిపోయింది. ఇప్పుడు వాళ్ళు ఈ విషయం తెలిసి వీళ్ళు మోసం చేసేరన్న మిషతో మా పిన్నికూతుర్ని తీసికెళ్ళ లేదు. పెద్దవాళ్ళు ఆడిన అబద్ధాలకు ఈ పిల్ల అనుభవిస్తోంది.

అయితే ఇలా వయస్సువిషయం కాక పోయినా తమ జీతంవిషయంలో మొగాళ్ళూ యింతే సుమండీ. అందుకే కొన్ని విషయాలు నలుగురిలోనూ మనం అడగకూడదు. అయితే ఈమొగాళ్ల జీతంవిషయంలో కూడా ఆడవాళ్లదే పైచెయ్యి. మీవారి జీతమెంత అని యాదాలాపంగా అడిగినా రివ్వునా ఒక వందో ఏభయ్యో ఎక్కిపోక తప్పదు. అందుకే ఆడవాళ్ళు సులభంగా అబద్ధం ఆడతారని పేరుపడిపోయేరు. దీనికంటే మనమే అలాంటి విషయాలు నలుగురిలో అడక్కుండా జాగ్రత్తపడితే మంచిదని నా అభిప్రాయం. ★

ఎప్పుడూ ఇంతే -- 89

శంకర్



అయస్కాంతం

"ఓహో మీరా! దయచేయండి" అని చిరుసిగ్గుతో అతనిని ఆహ్వానించింది అరుణ. చందనం బొమ్మకి ప్రాణం వచ్చిందా? కోకిల పాడుతోందా? అన్న భ్రాంతిలో తెల్లపోయాడు సుబ్బారావు.



"ఒరేయ్ సుబ్బారావ్! ఆ అమ్మాయి వరస ఏమీ బావుండ్లేదురా!"

"ఏం"

"గట్టిగా సుడిగాలి వీస్తే ఎగిరిపోతుందేమో అన్నంత నాజూగ్గా వుందా? బుగ్గమీద వేలుపెడితే రక్తం చిమ్ముతుందేమో అన్నంత మృదువుగా వుందా? ఇంతలా వున్న నాకే కంగారుపుట్టిస్తోందిరా!"

"ఎవరబ్బా ఆ చిన్నది?"

"సౌందర్యానికి దృష్టిదోషం తగుల్తుందేమో అని ఓలావుపాటి పుస్తకాలదొంతరా, కలువ కన్నుల్లోంచి తేనియలు జాలువారునేమో అని నల్ల కళ్ళద్దాలూ, పెదవి కదిపితే రతనాల వర్షం కురుస్తుందేమో అని ఎప్పుడూ బిగించిన నోరూ, ప్రతిరోజూ తొమ్మిదిన్నరకి పుత్లీ బావుడీ బస్సుస్టాపు వద్ద ప్రత్యక్షమవుతుందే? ఆ అమ్మాయి."

"ఏం? కొంపదీసి ఆమెని నీవు ప్రేమించడం లేదుగదా?"

"అంత పెద్దమాట నాకు తెలీదుగానీ, ఆమె కనిపించిన రోజునుంచీ గుండెలో ఏదో బరువు ప్రారంభమైందిరా! తిష్ఠ వేసికుని కదలకుండా కూర్చుందిగావును హృదయంలో"

"అయ్యో పాపం! నిక్షేపంలాంటి సుబ్బారావుకి పెద్ద జబ్బేనే! త్వరగా ఓ సర్జన్‌ని కన్సర్ట్ చేస్తేనే మంచిది నీ దేహానికి"

"నీ సలహా మండిపోనూ"

"లేకుంటే ఏమిటిరా సన్నాసీ! ఆమెవరూ, నీ వెవరూ, కులం, గోత్రం, సాంప్రదాయం చూడక్కర్లా? అందమైన అమ్మాయి కన్పిస్తేచాలు హృదయం, గుండె, ప్రేమా, గీమా అన్నీ పుట్టుకొస్తాయి. ప్రేమించడమంటే సోడా తాగడమనుకున్నావా; సిగరెట్టు కాల్చడమనుకున్నావా?"

"ఒరే బ్రదరూ! నాకంతా తెలుసుగానీ కాస్సేపు నీవు మాటాడకు" అద్దంలోని గిరజాల సుబ్బారావుకీ, గళ్ళ బుష్‌షర్టు సుబ్బారావుకీ మధ్య కొద్ది రోజుల్నుండీ ఈ వరసలో సంభాషణలు జరుగుతున్నాయి.

నిజానికి సుబ్బారావుకి ప్రేమమీదగాని, అందం మీదగాని నమ్మకంలేదు. తన "బాయ్ మీట్సు ది

గరల్'' కథల్లో ఎందరో అమ్మాయిల్ని వర్ణిం చాడు. అందమంటే ఎత్తుపల్లాలు, కాకుంటే రంగుల అమర్పు అని వేదాంతిలా నిర్ధరించు కున్నాడుకూడా — ఎందుకోగాని ఈ సుందరి ముఖారవిందంలో మందహాసం సందర్శించాలని ఆకాంక్ష బయల్దేరింది. ఆమెను చూచినరోజునుంచీ తనలో ఏదో విద్యుత్ప్రవాహం ప్రసరిస్తోంది.

వుల్లిబావుడీ బస్సుస్టాపే యేమిటి, ఆంధ్ర రాజధానీనగరం మూలమూలలా నాగరికతకి ప్రతినిధులైన స్త్రీలెందరో కన్పిస్తారు. తమ విశాలదృక్పథాన్ని వెలువరిస్తూ, అధునాతనాంధ్ర నారీమణులు, పంజాబీ, గుజరాతీ, మహారాష్ట్రే త్యాది వేషాల్లోనూ, అంతేకాక ప్రాక్పశ్చిమసంస్కృతీ సమ్మేళనానికి రూపాంతరాలుగానూ, దర్శన మిస్తారు. సుబ్బారావు రూంమేటూ, ఆంతరంగి కుడూ అయిన శంకరానికి అలాటి స్త్రీలకేసి చూస్తూ ఉబుసుపోకకి బ్యూటీ అప్రిసియేట్ చేయడం సర్దా! పైగా అమాయకుడైన సుబ్బా రావుకి ఉచితసలహా లిస్తూ డలాచేయమన్నీ. సాయం కాలమౌతూనే మేకప్ చేసికుని తిన్నగా అలా పర్య టించిరావడం వాడి ఆచారం. సినిమాహాల్సూ, బస్సుస్టాప్సూ, డబుల్ డెక్కర్స్, గార్డెన్సు, సుల్తాన్‌బజారు, నియమంలేదు. యత్రయత్ర స్త్రీ అస్తుతత్రతత్ర శంకరంగాడు. రాత్రి రూముకి రాగానే 'రేడియో' ఆన్ చేస్తాడు. బ్యూటీ కామెంట్ చేస్తూ, ఎక్కడెక్క డెవరెవరు ఎవరెవర్ని లవ్ చేశారో, చేయనున్నారో, ఎవరెవరికి ప్రాయ శ్చిత్తాలు జరిగాయో వరసాగా ప్రాంతీయ వార్తలతో బోరెక్కిస్తాడు.

మరేమో తనకది కిట్టద ...ళ్ళలో ఏదో లోపముందని శంకరం సిద్ధాంతీకరించాడు. భవతు— కాని ప్రస్తుతం ఈవిష యాన్ని వాడితో ఎలా ప్రస్తావించడమా? అని. గిరజాలజాలంలో చేయి దూర్చి ఆలోచించాడు సుబ్బారావు. ఏది యెలా గైనా ఈ సంగతి వాడితో చెప్పనుగాక చెప్పను అనుకున్నాడు — వేళాకోళంపట్టించి తంపగలడు.

"ఒరే సుబ్బారావూ! బొద్దుగా, పుష్టిగా, నిటా రుగా బాగానే వున్నావ్‌కదా! ఆమె అగుపించేసరికే గుండెలలా పీచు పీచుమంటాయేం? మళ్ళీ ఇంటి కొస్తేనేమో వెధవ విరహం. రచయితవు కదా! మనసులోది పసికట్టలేవూ? ధృతి చెడితివా మతి చెడేను. దిగులుపడితే వెతలు మిగిలేను. కళవళపడకుండా మెలకువ... ఎలుకరించు" ...పు చరచుకుని ...గా ...చేసిన మీసంపై చేయి వేశాడు.

...ండి సుబ్బారావుకి ఓ పెద్ద అను మానం కలిగింది. ఆమెకళ్ళు కలువల్లా ఉంటా నికి బదులు పస్పెన్సు కథల్లోకిమల్లే కళ్ళల్లోనే కలువలు కాపురం చేయడంలేదుగదా కొంపదీసి. లేకుంటే అస్తమానూ ఆ కళ్ళజోడేమిటీ? 'అమంగళ ముపశమించుగాక' అని చెవులు మూసికుని ఎదురుగుండావున్న గాంధీఫోటోకి నమస్కరిం చాడు. చేతివాచీలో తొమ్మిది అయిన సూచన కన్పించింది

లే... గళ్ళబుష్ షర్టూ, పెసరరంగు పనామా ప్యాంటూ వేసుకుని, గిరజాలు దువ్వి, తిన్నగా బస్సు స్టాపు చేరుకున్నాడు.

నల్లని మేఘాల్లో తటిల్లత తళుక్కు మన్న ట్టుగా సిమెంట్‌రోడ్డుపైనుంచి 'సులోచని' మెరుస్తూ వచ్చి చేరింది. పక్కహోటల్లో వడలు వేయించే వాసనా, అమ్మాయి జడలో ...మల్లె చెండు పరిమళమూ సైమల్టేనియస్ ...గా ముక్కుల్లోకి జొరబడుతున్నాయి.

సౌందర్యానికి సరియైన నిర్వచనం ఈమే అను కున్నాడు సుబ్బారావు. ఈమెను చూస్తే కలాలూ, కాగితాలూ, శబ్దాలూ, భావాలూ, పోటీపడి కవి త్వాన్ని సృష్టించవూ? అనుకున్నాడు.

(15-వ పేజీ చూడండి)



చెమటకాయలా?

త్వరితముగా మరియు నిశ్చయముగా
ఉపశమనము కలిగించుటకు...
జాన్సన్స్
ప్రిక్లీ హీట్ పౌడరు మరియు సబ్బు

మొదట: జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు
(సమృద్ధిగా నురుగు వచ్చేలా ఒళ్లంతా రుద్దుకోండి)
కొంచెము సేపు ఆగి ఒళ్లు కడుక్కోండి.
జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు ఆరోగ్యరక్షకమైనది,
అది చెమటకాయల వలన కలిగే
అసౌఖ్యమునకు కారణమైన సూక్ష్మరంధ్రములు
మూసుకొని పోవుటను పోగొట్టుతుంది!

తరువాత: జాన్సన్స్ ప్రిక్లీ హీట్
పౌడరును ఒళ్లంతా ఒత్తుగా జల్లుకోండి.
మృదువుగా ఉండే మరియు ఉపశమనమును
కలిగించే యీ పౌడరు మిమ్మల్ని
రోజంతా హాయిగా ఉండేలా ఉంచుతుంది!

జాన్సన్ & జాన్సన్



JWT-D. 2026

యశోద దొరైస్వామి

వంట ఇంటి ప్లాను

1. మీ చెయ్యి తుడుచుకునే నాప్‌కిన్లు, చెయ్యి కడుక్కునే సబ్బుముక్కలు, సీకాయి పెట్టుకునే చిన్న అల్మారా లేక క్రచెక్క.
2. 3. రుబ్బుగుంట, అక్కడే కిటికీ.
4. సన్నికల్లు
5. మాంసం షెల్ఫ్. కూరగాయలు. పాలు, మజ్జిగ పెట్టుకునేది.
6. కూరగాయలు తరుక్కునే బల్ల.
7. వండుకునే తిన్నె.
8. తోముకున్న సామాన్లు పెట్టుకునే అల్మారా
9. పప్పులూ అవీ పెట్టుకునేది
10. తినేకంచాలు, గ్లాసులు,' లేకపోతే 'క్రోకరీసెట్' పెట్టుకునేది.
11. కొళాయి ఉన్నట్లయితే 'సింక్'(నీళ్ళబేసిన్)
12. ఇంకో కిటికీ. ఇందులోనే పచ్చటి మొక్కలుండే పూలతొట్టె పెట్టుకుంటే కంటికి బాగుంటుంది.

వంట ఇల్లు


వంటిల్లు అనేది కొందరిళ్ళలో అశుభ్రంగా ఉంచుకుంటారు. కానీ వంటగది శుభ్రంగా లేకపోతే అది చూశాక అక్కడవుండే పదార్థాలు తినబుద్ధికాదు. అందుకని వంటయిల్లుని శుభ్రంగా వుంచుకోవాలి. అది ఎప్పుడూ పనిచేసుకునే వాళ్ళకి పిల్లలుగలవాళ్ళకి సాధ్యంకాదు అనేరు. కానీ సామానులన్నీ సరిగ్గా పెట్టుకుని వంటయ్యాక తిరిగి యథాస్థానంలో పెట్టివేస్తే ఇల్లు శుభ్రంగా వుంటుంది. చేసేవాళ్ళకి సుఖంగా వుంటుంది. చికాకు వుండదు.

నేనామధ్య ఒక స్నేహితురాలి ఇంటికి వెళ్ళాను. వాళ్ళ వంటిల్లు ఎంత శుభ్రంగావోవుందీ చూడ ముచ్చటవేసింది. రంగురంగుల ప్లాస్టిక్ డబ్బాలు అన్నీ ఒకేరకంగా వుండేవి, మంచి సీసాలు వున్నాయి. వాటిల్లో పప్పులు, పోపుసామాన్లు, అక్కడే వున్న ఒక కిటికీలో పూలతొట్టి, అందులో పచ్చగా కొత్తిమిరిమొక్కలు వున్నాయి. వంటింట్లో సామానులు తలుపుల తెరతోసహితం ఒకే ఒక రంగు లేత ఆకుపచ్చలో వున్నాయి. దాన్ని చూశాక నాకు ఇది వ్రాయబుద్ధివేసింది. మేం ఎలా చేసుకోగలము? ఆర్థికసోమత్తు వుండొద్దా? మావంట యింటిలో ఇద్దరు కూడావుండడానికి లేదే అవగలరు. ఎంత చిన్నదైనా శుభ్రంగా వుంచుకోవడంలోనేవుంది ఆడవాళ్ళ నేర్పరితనం. మనం రోజులో ముప్పాతిక వంతు అక్కడే వుంటామాయె! మనంవుండే చోటైనా శుభ్రంగా వుంచుకోవాలి కదా!

వంట వండే చోటు : కొందరిళ్ళలో సిమెంటుతో తిన్నె వుంటుంది. అది ఎత్తుగా కట్టినందు వలన సుఖంగా నిల్చుని చేసుకోవచ్చు. కొన్ని చోట్ల కొంచెంమాత్రమే ఎత్తుచేసి వుంటారు. అలాంటివాళ్ళు పీటైనా, మోడా అయినా వేసుకు కూర్చుని సావకాశంగా చేసుకోవచ్చు. మనం సామాన్లన్నీ ఈ తిన్నెదగ్గరనుంచి అందుబాట్లో వుండేటట్లుగా సద్దుకోవాలి. దీనిమీదే స్టవులు, కుంపట్లు వుంచుకోండి. తిన్నెకింద కిరసనాయిలు డబ్బా, బొగ్గులు వుంచుకోండి. బొగ్గులయితే ఆ నుసి క్రిందపడి ఖరాబవకుండా వుండేందుకు తగినంత జాగ్రత్త తీసుకోవాలి. సందులు చిల్లులు ఎక్కడా లేని పాత కర్రపెట్టె అయితే మంచిది. బొగ్గులు వంట యింటిలోనేవుంటే గాలిని శుభ్రంగా కూడా వుంచుతుంది. దీనిప్రక్కనేవున్న గోడకి చిన్న మేకులుకొట్టి దానికి గరిటెలు పెట్టుకునేది వుంచుకుంటే మంచిది.

దీనిప్రక్కనే సాధారణంగా కొళాయి వుంటుంది. ఆ కొళాయికింద వీలయినవాళ్ళు పింగాణి 'సింక్' పెట్టించుకుంటే సులభంగా వుంటుంది. ఒక్క కర్ర పలక గోడకి కొట్టి అందిమీదవిమ్ము వుతకగా మిగిలిన సబ్బుముక్కలు, బ్రషులు పెట్టాలి. ఆప్రక్కనే రుబ్బుగుంట, సన్నికల్లు. వీటిని శుభ్రంగా కడిగి వుంచుకోవాలి. రుబ్బుగుంట ముందర. చిన్నపీట, గుంట ఎత్తునిబట్టి వేసుకోవాలి. రుబ్బుగుంట పాతిపెట్టేస్తే భోజనాలదగ్గర వేసుకునే పీట చాలు. ఎత్తుగావుంటే కోళ్ళు ఎత్తుగావుండే పీట వేసుకోవాలి. రుబ్బుగుంట పక్కనే పచ్చళ్ళు చేసుకునేందుకు దంపుకునే రోకలి వుంచుకుంటే అందుబాటులో వుంటుంది. రుబ్బుగుంట పాతిపెట్టెయ్యకుండా కిటికీకిందకి పెట్టుకుంటే రుబ్బేటప్పుడు గాలి వీస్తుంది. చెమట పట్టదు. వీటికి ఎదురుగుండా అల్మారాలు వుంటాయి. అందులో వరుసగా అన్నీ సర్దుకోవాలి. వారానికో పదిరోజులకో సరిపడే సామాన్లు అందమైన ప్లాస్టికు డబ్బాల్లోగాని సీసాల్లోనూగాని, స్టెయిన్‌లెస్ స్టీలు డబ్బాల్లోగాని, అల్యూమినియం డబ్బాల్లో గాని, గ్లాక్సోలాంటి పాలడబ్బాల్లోగాని సద్దుకుని సైజువారీగా పెట్టుకోండి. పెద్ద సంసారాల వాళ్ళకి నెలకి సరిపడేవి పెట్టుకునేందుకు స్టోరు గదులు వుండనే వుంటాయి. వాళ్ళు కూడా కొంచెం కొంచెం మాత్రం తీసుకుని వంట యింటిలో వుంచుకుంటే మంచిది. పాలు, మజ్జిగ, కూరలు పెట్టుకోడానికి తలుపులువుండే అల్మారాలుగానీ, మీట్‌షెల్ఫులుగానీ వుంటే మంచిది. అన్నింటికీ మూతలు పెట్టాలి. తోముకున్న గిన్నెలు పెట్టుకునేదానికి తలుపులు అక్కరలేదు. వంటయింట్లో ఒక డ్రాయరువుండే టేబులు పెట్టుకుంటే డ్రాయరులోకి కత్తులు, చెంచాలు, టేబిలుక్లాతులు (వాడేవాళ్ళు మాత్రం) పెట్టుకోవచ్చు. టేబులు మీద చలవరాయిగాని, కడప నల్లరాయిగాని స్టెయిన్‌లెస్‌స్టీల్‌గాని, రేకు బిగించి నట్లయితే కూరలు కత్తితో తరుక్కునేవారికి సులభం. రిఫ్రిజిరేటరు వుండేవారు దాన్ని వంటయింట్లో వుంచుకోవాలి. అది గదిమధ్యలోకాక గోడవారగా వుండాలి. పాత నెయ్యి డబ్బాగానీ నూనెడబ్బాగానీ వుంటే దాన్ని వంటయింట్లో ఏ రంగు ఎక్కువగా ఉపయోగించారో ఆ రంగువేసి చెత్తబుట్టక్రింద ఉపయోగించండి. ఎందుకంటే ఒక్కొక్కప్పుడు కుళ్ళిపోయిన టమోటాలు అవీ పడేస్తూ వుంటాము. మామూలు చెత్తబుట్టలు ఆనిరుకారి వంటిల్లు ఖరాబు అవుతుంది.

సామాన్లు అన్నీ శుభ్రంగా తోముకుని వుంచుకోవడం వంటిల్లు సోడావేసి వారానికోమారు తోమి కడుగుకోడం గురించి నే చెప్పక్కరలేదు గదా! ★



వంట ఇంటిప్లాను

నిత్యయాత్రలో విచిత్ర

రాజారావుమీద తనకున్న కసినంతా తీర్చుకొనడానికి లక్ష్మీకాంత్ కు చక్కని అవకాశమే దొరికింది. కాని ఏం లాభం. పతివలలో పడక తప్పిందికాదు. ఇంతకూ...

రాజారావుకి అవాళ చాలా చెడ్డరోజు. మధ్యాహ్నము మూడు గంటలకు, అతన్ని ఉద్యోగం లోంచి ఎందుకు డిస్మిస్ చెయ్యకూడదో సంజాయిషీ యిమ్మని, మేనేజరు అతనికి నోటీసిచ్చాడు. అప్పటినుంచి అతని మనసు మనసులో లేదు.

'డన్వర్ కంపెనీ' (పెట్రోలియమ్ ప్రొడక్ట్స డిస్ట్రిబ్యూటర్సు) బ్రాంచి ఆఫీసులో 'కరెస్పాండెన్సు' గుమస్తాగా అయిదేళ్లనుంచీ పనిచేస్తున్నాడు రాజారావు. చాలా ఉత్సాహం, పలుకుబడీ గల యువకుడు. ఆఫీసులోనూ, బయటా కూడా నలుగురిచేతా మంచి అనిపించుకుంటున్నవాడు. అతనికీ, మేనేజరు లక్ష్మీకాంత్ కీ మాత్రం పడలేదు.

లక్ష్మీకాంత్, ఆ వూరికి క్రొత్తగా వచ్చిన బ్రాంచి మేనేజరు. చాలా అనూయాపరుడు. పొట్టిగా, నల్లగా, స్ఫోటకం మచ్చలతో చూడ్డానికి అసహ్యంగా ఉంటాడు. అతనిలో—ఇతరుల్ని ద్వేషించేస్వభావం, అహంభావం, ఆఫీసులో అందర్నీ హాటికి వచ్చినట్లు కసరడం — మొదలైన గుణాల్నిచూపి, ఆఫీసులో అందరూ లోలోపల, అతన్నసహ్యించుకొనేవారు.

టైపిస్టు మేరీకి, లక్ష్మీకాంత్ దగ్గర పని చెయ్యడం మరీ కష్టంగా ఉండేది. ఆఫీసులో అందరితోకన్నా రాజారావుతో ఎక్కువ చనువుగా మెసిలేది. లక్ష్మీకాంత్ కి రాజారావును చూస్తే అసూయ కలగడానికి అదొక కారణం.

లక్ష్మీకాంత్ రోజూ ఏదో ఒక నెపంతో రాజారావుని ఏహోమాట అంటూండేవాడు. రాజారావుది యువక రక్తం. ఎప్పటి కప్పుడు లక్ష్మీకాంత్ కు తగిన జవాబు చెబ్దామనుకుంటూ—అతననే మాటలకు మొహం ఎర్రబారి, కళ్లల్లో రక్తపు జీరలు కన్పించి, మళ్లీ అతికష్టంమీద తనని తను కంట్రోలు చేసుకొని తన సీటులోకి తిరిగి వచ్చేవాడు. లక్ష్మీకాంత్, అతని ఓర్పుకు అంతిమ పరీక్ష పెట్టి, అతన్నే ఉద్యోగం వదిలిపెట్టి పారిపొయ్యేట్టు చేద్దామని ప్రయత్నిస్తూండేవాడు. రాజారావు ఎలాగైనా ఓటమినంగీకరించకుండానిలబడి, లక్ష్మీకాంత్ ప్రయత్నాన్ని వ్యర్థం చెయ్యాలని చూసేవాడు.

లక్ష్మీకాంత్ ఒకనాడు — రాజారావుని అనరాని దుర్భాషలు అని, అతనికీ, మేరీకీ ఉన్న సంబంధాన్ని గురించి దెప్పి పొడిచాడు. దాంతో రాజారావు కోపం హద్దుదాటి పోయింది. అతను మేరీని ఒక సోదరిలా చూసుకునేవాడు. అటువంటి స్థితిలో—లక్ష్మీకాంత్, తనకీ, మేరీకీ అవాచ్యమైన సంబంధాన్ని అంటగట్టడంతో రాజారావు లక్ష్మీకాంత్ ని చెళ్లుమని ఒక లెంపకాయ కొట్టేడు.

ఇంకా కొట్టేవాడే కాని, ఇంతలో తక్కిన గుమాస్తాలంతా చేరి రాజారావుని మేనేజరు గది లోంచి బయటకు తీసుకువచ్చారు. లక్ష్మీకాంత్ కి ఈ అవమానం సహించరానిదైంది. రాజారావును డిస్మిస్ చేయిస్తానన్నాడు. పోలీసు రిపోర్టు చేస్తానన్నాడు. కాని, ఏ రిపోర్టులు తను చేసినా రాజారావుకు వ్యతిరేకంగా ఆ ఆఫీసులో తనకు సాక్ష్యం దొరకదని తెలుసు.

ఏది ఏమైనా, పైకి వ్రాసి రాజారావుమీద తగిన చర్య తీసుకొంటానన్నాడు మేనేజర్ లక్ష్మీకాంత్. ఆఫీసు అక్కౌంటెంటు, సీతారామయ్యగారూ, కాషియర్ వేదనాయకంగారూ ఇరుపక్షాల్నీ శాంతింపజేశారు. రాజారావుకు తను చేసిన పని మంచిదికాదని నచ్చచెప్పారు. ఉద్యోగం వూడేటంత వరకూ వెళ్లవచ్చునన్నారు. రెండు రోజులు అతనికి బాగా నచ్చచెప్పి, అతను చేసిన పనికి—పశ్చాత్తాప పడేలా చేశారు.

ఇటు లక్ష్మీకాంత్ ను కూడా, శాంతపరచి, రాజారావుమీద పెద్ద చర్యేమీ తీసుకోకుండా ఉండేందుకు ప్రయత్నించారు. మేనేజరును కాబట్టి తనకు ముఖస్థంగా గాని, లిఖితపూర్వకంగా గాని క్షమాపణ చెప్పుకుంటే రాజారావుమీద ఎట్టి



పాత్ర — రంగధామ్

చర్యా తీసుకోనన్నాడు, లక్ష్మీకాంత్.

రాజారావు మొదట క్షమాపణ చెప్పుకోనని పట్టుబట్టాడు. కాని, వేదనాయకంగారు అతనికి ఎంతో బోధపరచిన తరువాత, వ్రాతపూర్వకంగా క్షమాపణ రాసియిచ్చాడు. అందులో—తను ఉద్రేకంలో లక్ష్మీకాంత్‌ను కొట్టినట్లూ, అందుకు తా నిప్పుడు విచారిస్తున్నట్లూ—వ్రాశాడు. వేదనాయకంగారు ఆ కాగితం తీసికెళ్లి లక్ష్మీకాంత్ కిచ్చి "'ఏదో యంగ్ బ్లడ్' సార్! తెలియక అట్లా ప్రవర్తించాడు. అన్నీ తెలిసిన తమరు అనుగ్రహించాలి" అని రాజారావు తరపున బతిమాలి, తన సీట్లోకి వచ్చాడు.

లక్ష్మీకాంత్ ఇటువంటి అవకాశం కోసమే ఎదురు చూస్తున్నాడు. రాజారావ్‌మీద తనకున్న కసినంతా తీర్చుకోవా లనుకొన్నాడు. రాజారావ్ యిచ్చిన క్షమాపణ పత్రం ఆధారంగా, రాజారావుమీద ఘాటైన రిపోర్టు తయారుచేశాడు. ఆఫీసు పద్ధతి ప్రకారము రాజారావుమీద నేరారోపణ చేస్తూ, అతను చేసిన పనికి, తగిన చర్య (డిస్‌మిస్) ఎందుకు తీసుకోకూడదో సంజాయిషీ యిమ్మని నోటీసిచ్చాడు.

రాజారావుకి నోటీసు చదువుకోగానే నెత్తిమీద పిడుగు పడ్డట్లయింది. తను పూర్తిగా మోసపోయానని గ్రహించాడు. లక్ష్మీకాంత్ తనని మోసంచేసి, వెనకనుంచి దెబ్బ కొట్టాడని తెలుసుకున్నాడు. మొదట లక్ష్మీకాంత్ తనమీద రిపోర్టు చేసివుంటే, విచారణలో ఆఫీసులో రాజారావుకి వ్యతిరేకంగా ఎవరూ సాక్ష్యమిచ్చి ఉండేవారు కారు. ఇప్పుడు తాను స్వయంగా చేసిన తప్పు పని—రాసివ్వడంవల్ల ఏ విచారణా అక్కరలేకుండానే లక్ష్మీకాంత్ తనని డిస్‌మిస్ చేయించగలడు.

"టెలిగ్రాం, సార్" అనే మెసింజరు మాట విని రాజారావు ఉలిక్కిపడ్డాడు. సంతకంచేసి, ఒకసారి చదువుకొని, యాంత్రికంగా జేబులో పెట్టేసుకున్నాడు. అది ఆఫీసు టెలిగ్రాం. అందులో—వాళ్ల బ్రాంచెస్ అన్నిటిమీదా అధికారి అయిన — మల్హోత్రా అనే ఆఫీసరు ప్రోగ్రాం ఉంది.

రాజారావు సాయంకాలం ఆరుగంటల దాకా ఆఫీసులో ఆలోచిస్తూనే కూచున్నాడు. అతని తోటి గుమాస్తా సత్యనారాయణ అనే అతను వచ్చి "ఏమిటోయ్! ఇవాళ మన ఫ్రెండు 'ఎం. ఎల్. పతి' ప్రదర్శన 6—30 గంటలకి సిటీ హాలులో వుందని మర్చిపోయావా? పద, పద తొందరగా వెళ్దాం. మనం వెళ్లకపోతే అతను ఏమైనా అనుకుంటాడు" అని రాజారావును లేవదీశాడు. రాజారావు అప్పటికి లోకంలో పడ్డాడు.

ఇద్దరూ పని ముగించుకుని, సిటీ హాలు వద్దకు వెళ్లారు. సిటీ హాలులో ఆనాడు 'ఎం. ఎల్. పతి' అనే ప్రఖ్యాత మోనోయాక్టరు ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. రాజారావు, సత్యనారాయణ, ఎం. ఎల్. పతి, చిన్నప్పటినుంచీ స్నేహితులు.

'పతి' చాలా బాగా మోనో యాక్టింగు చేస్తాడు. 'ఒథెల్లో', 'కింగ్‌లియర్', 'మర్చెంట్ ఆఫ్ వెనిస్' మొదలైన షేక్స్‌పియర్ డ్రామాల్లోంచీ, 'మోలియర్', 'షెరిడన్', 'షా' మొదలైనవారు రచించినవాటిలోంచీ, కొన్ని ఘట్టాలు అద్భుతంగా ప్రదర్శించి చూపించాడు. మోనో యాక్టింగే కాక వివిధ రకాల వ్యక్తులు, తమకు తెలియకుండానే ఎలా ప్రవర్తిస్తారో, అలవాటు పడ్డారో వివరిస్తూ మంచిహాస్య రసపూరితమైనలెక్చరిచ్చాడు. తరువాత 'మిమిక్రీ' అనుకరణ చేసిచూపించాడు. ప్రదర్శనకు చాలామంది ధనవంతులూ, విద్యావంతులూ వచ్చారు. 'పతి' యొక్క ప్రతిభను మెచ్చుకొని అతన్ని సన్మానించేరు.

ప్రదర్శన అయిపోగానే రాజారావూ, సత్యనారాయణా 'గ్రీన్‌రూమ్' లోకి వెళ్లి పతిని కలుసుకున్నారు. వీళ్లిద్దర్నీ చూసి అతడు బ్రహ్మానందం పొందాడు. "ఒరేయ్ రాజా! రెండేళ్ల క్రితం మనం కలుసుకొన్నప్పటికన్నా బాగా చిక్కిపోయావురా. ఏరా సత్యం, వీడు తిండి సరిగ్గా తినడంలేదేమిట్రా? ఇలా అయిపోయాడు" అని స్నేహితు లిద్దర్నీ పరామర్శ చేశాడు.

సత్యనారాయణ "అదంతా చాలా పెద్ద కథ వుందిలేరా! ముందు ఇంటికి పోదాం పద. తరువాత విషయా లన్నీ వివరిస్తాం" అన్నాడు.

పతి, "ఇంటి కెందుకురా? ఎల్లుండి బెజవాడలో ప్రదర్శన ఉంది. రాత్రి బండీ ఎక్కేద్దామనుకుంటున్నాను."

సత్యం, రాజారావు అలా వీల్లేదన్నారు. సత్యం ఇంటిలో రాత్రి డిన్నరు ఏర్పాటు జరిగింది. పతి అతికష్టంమీద, రాత్రి వాళ్లతో గడపడానికి అంగీకరించాడు. ముగ్గురూ సత్యనారాయణ ఇంటికి వెళ్లారు.

భోజనా లయ్యాక డాబామీద వెన్నెల్లో కూచొని తాంబూలం వేసుకుంటూ, సిగరెట్టు పొగలు వదులుతూ కబుర్లు చెప్పుకోవడం ప్రారంభించారు.

పతి అడిగాడు, "ఏమిట్రా ఇందాక రాజా గురించి ఏదో పెద్ద కథ ఉందన్నావు?"

సత్యం, రాజారావు కలిసి ఆఫీసులో జరిగినదంతా పతికి చెప్పారు.

అంతా విని పతి, రాజారావుతో "నిన్ను పేపరు మీద 'కమిట్' అవద్దని ఎన్నిసార్లు చెప్పానురా!

(43-వ పేజీ చూడండి)





రాశిఫలాలు

ప్రజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

5-7-1961 బుధవారము మొదలు
11-7-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ధన విషయంలోను, వృత్తివ్యాపారాదుల కోసు బాగా అభివృద్ధి సాధించుకుని స్థిమితపడవలసిన కాలం. మిమ్ములను ఎదుర్కొంటున్న వ్యవహార చిక్కులు అనుకూలంగా పరిష్కారం అవుతవి. వస్త్రాలు, ఆభరణాలు మొదలయిన విలువగల వస్తువులు కొంటారు. లోగడ ఆశ వదులుకున్న ఫలితం అకస్మాత్తుగా లభిస్తుంది. రాజకీయాలలో నిదానము, శ్రమను సహించగల శక్తి అవసరం. ప్రయాణాలు అనుకూలంగా జరుగుతవి. శుభకార్య ప్రసంగాలు ఫలిస్తవి. ధర్మ కార్యాలయందు ఒకసమయంలో ఆసక్తి ఉంటుంది. కాని, తిరిగి నిరుత్సాహం కలుగగల అవకాశాలున్నవి. మీ మాటను కాదని చెప్పే మనుష్యులు తొలగిపోతారు. సాహసకార్యాలుచేసి కీర్తిప్రతిష్ఠలు పొందుతారు. 10, 11 తేదులలో సుఖభంగం, నౌకరులు మొదలయినవారితో కలహాలు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ మానసికస్థితి అన్ని విధాలా ఉత్సాహ పూరితంగా ఉంటుంది. మీరు సాధించలేని కార్యం ఉండదు. ధనాదాయంమాత్రం సామాన్యంగానే ఉంటుంది. భూములు, ఇండ్లు మొదలయిన వాటివల్ల ఫలితం లభిస్తుంది. కుటుంబంలో గతవారాంతంలో ఏర్పడిన చికాకులు సులభంగా తొలగిపోతవి. స్నేహితులసహాయంతో మీ కార్యభారం తగ్గుతుంది. మిమ్ములను నిరసనభావంతో చూచినవారే ఈసమయంలో మీ సరసన చేరటంవల్ల జాగ్రత్తగా ఉండవలసివస్తుంది. మీరు ఇతరులకు వ్రాసే ఉత్తరాలు లెక్కపనులలో పొరపాట్లు దొర్లకుండా చూచుకొనండి. సభాగౌరవం లభిస్తుంది. వారం రెండవభాగంలో మీ పనులలో తప్పులు వెతకటానికి ప్రయత్నించేవారు ఉంటారు. దేహసౌఖ్యం తగ్గుతుంది. 6, 7 తేదులలో అనుకున్న పనులలో మార్పులు, కష్టవార్తలు తెలుస్తవి. సంచారం అధికం.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

గతవారంకన్నా ఈ వారంలో అభివృద్ధి బాగుంటుంది. ఎంత శ్రమ ఉన్నా మరొకరి సహాయం నిమిత్తం ఎదురుచూడకుండా కార్యం సాధించుకొనగలుగుతారు. ఆరోగ్యం క్రమంగా బాగుపడుతుంది. వృత్తిఉద్యోగాలలో శ్రద్ధతో మీ ధర్మాన్ని నెరవేర్చుకొని, ప్రశాంతంగా ఉంటారు. శుభవార్తలు తెలుస్తవి. దుబారాఖర్చులు తగ్గించుకొనటం అవసరం. కొన్ని సందర్భాలలో పెద్దవారి మాటను కాదని ముందుకు పోవలసివస్తుంది. వ్యవహారవిషయాలలో సమస్యలు తొలగిపోయి సక్రమమైన మార్గం గోచరిస్తుంది. ముందుగా డబ్బు పెట్టుబడిపెట్టవలసివచ్చినా ఆదుర్దా పడవలసిన అవసరం ఉండదు. నిబ్బరంతో వ్యవహరించి తోటివారి మనస్సును సంతృప్తిపరచగలుగుతారు. ఈసమయంలో మిమ్ములను స్తోత్రం చేస్తూ చుట్టుకొని తిరిగే మనుష్యులను నమ్మవద్దు. 5, 6 తేదులలో విశేషధనలాభం, ఇష్టవస్తుప్రాప్తి, బంధుదర్శనం.

* * *

గ్రహస్థితి

వృషభంలో శుక్రుడు, మిధునంలో సూర్య బుధులు, సింహంలో కుజ రాహువులు, మకరంలో గురు శనులు, కుంభంలో కేతువు, మీన, మేష, వృషభ, మిధునాలలో చంద్రుడు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఎంతపెద్దవ్యవహారమైనా స్వల్పప్రసంగంతో పూర్తిచేసుకొనటం మంచిది. కలహాలను పెంచుకొనటంవల్ల చిక్కుపడవలసి వస్తుంది. ఒకప్రక్క విశేషంగా ధనము వస్తున్నా ఎక్కడిదక్కడ ఖర్చు అవుతూ ఉంటుంది. చివరకు శ్రమ మాత్రం మిగులుతుంది. స్నేహితుల సలహాలు ప్రస్తుతం మీకు అంతగా ఉపయోగించకపోవచ్చు. వృత్తికోసం, కుటుంబంలో కూడా ఏవిధంగా ఇబ్బందులు వస్తవోననే ఆదుర్దా అధికం అవుతుంది. అయితే దైవానుగ్రహంవల్ల కాలం నెమ్మదిగా జరుగుతుంది. మీరు ఎవరిని సందేహిస్తున్నారో వారే మీకు అండగా నిలబడతారు. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. ప్రయాణాలు నిలుపుకొనవలసి రావచ్చు. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. 7, 8 తేదులలో పండితులతో పరిచయం, ధనలాభం, సంఘంలో గౌరవం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అన్ని విషయాలలోను పేరు ప్రతిష్ఠలు, ధనాదాయము పెరుగుతున్నా, విశ్రాంతి లోపించటంవల్ల అసంతృప్తికరంగా ఉంటుంది. మీరు నిర్వహించవలసిన పనులు ముందుగా మీ స్నేహితులే నిర్ణయించి మిమ్ములను కొంతవరకు ఇబ్బంది పెడతారు. శక్తిసామర్థ్యాలతో ఎవ్వరి మనస్సును నొప్పించకుండా సరిచేసుకురాగలుగుతారు. వారం ఆరంభంలో డబ్బుకు ఇబ్బందిపడవలసినట్లు తోచినా దైవికంగా మీ నేర్పుతో మాట దక్కించుకోగలుగుతారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. ఈసమయంలో మీరు చేసిన శ్రమకు ఫలితం చేతికి వచ్చేవరకూ మనస్సులో సందేహం బాధిస్తూ ఉంటుంది. దైవానుగ్రహంవల్ల లోపం జరుగదు. బంధువులవల్ల కార్యఅనుకూలత ఉంటుంది. 8, 9 తేదులలో గౌరవ ప్రాప్తి, విలువగల వస్తువులు కొంటారు! కలహాలు.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

సహజంగా శక్తిసామర్థ్యాలతోపాటు కొంతవరకు గడుసుదనంకూడా ఉపయోగించి మీ అంతస్తును నిలుపుకొనవలసి వస్తుంది. ఖర్చులు అధికంగా ఉన్నా తగినంత ఆదాయం లభిస్తుంది. శత్రుబాధ తొలగి మీ ఆలోచనలకు కార్యరూపం వస్తుంది. పిల్లలమూలంగా ఖర్చులు ఎక్కువ. వృత్తికిసంబంధించిన ప్రతి పనీ మీ అభిప్రాయానికి అనుగుణంగా నెరవేరగల సమయం. నీచస్వభావంగలవారితో కలసి పనిచేయవలసిన అవసరం వస్తుంది. మిమ్ములనుగురించి ఎవరు ఏవిధంగా ఈర్ష్య కనబరచినా చివరకు ఏమీ చేయలేకపోతారు. ఇతరులకు సహాయం చేయటం నిమిత్తం పెద్దమనుష్యులతో సంప్రదించవలసి వస్తుంది.

వారాంతంలో అకస్మాత్తుగా ఖర్చులు వస్తవి. 4, 7 తేదులలో చికాకు, ప్రయాణసూచనలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

గత వారంలో ఉన్నంత ఆడంబరం, అట్టహాసం కనుపించవు. కాని, ఇంతకుముందు చేసిన శ్రమకు ఉపయోగం బాగా ఉంటుంది. మనస్సుకు, దేహానికీ కూడా విశ్రాంతి లభిస్తుంది. స్థిరాస్థివృద్ధి ప్రయత్నాలు అక్కరకువస్తవి. తీర్థయాత్రలు చేయటంవంటిపనులలో ఖర్చులు పెరుగుతవి. కుటుంబంలో సాధారణంగా అభిప్రాయ భేదాలు వస్తూ వెంటవెంటనే సమసిపోతూ ఉంటవి. బలహీనత, ఉష్ణసంబంధమైన అనారోగ్య సూచనలు కనుపిస్తవి. బంధువర్గంలో మీయందు అసూయాభావం కనిపిస్తుంది. పెద్దమొత్తాలు ధనం చేతికిరాగల సమయం. క్రొత్త మనుష్యులతో కలిసి ఏ పని చేయ తగిన సమయం కాదు. 7, 8 తేదులలో సంఘంలో గౌరవం, కోర్టు కచేరీలలో కార్యసిద్ధి, బంధుదర్శనం.

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అకస్మాత్తుగా పొరపాట్లు జరుగగల అవకాశాలున్నవి. అయితే అందువల్ల ఇబ్బందులు రాకుండా తప్పించుకోగలుగుతారు. మీతోకూడా ఉండేవారు చేసిన అవకతవక పనులవల్ల కష్టనష్టాలను భరించవలసివస్తుంది. కుటుంబంలో సుఖశాంతులు లభిస్తవి. గతవారంకన్నా ఆదాయం బాగుంటుంది. స్నేహితులు బలవంతపెట్టినా ముందుగా వాగ్దానాలుమాత్రం చేయవద్దు. సంఘకార్యాలలో పాల్గొంటారు. దక్షిణ దిక్కునుంచి అనుకూలవార్తలు తెలుస్తవి. లోగడ వచ్చిన తగాదాలు నిదానంగా పరిష్కారం అవుతవి. మీ పనులలో శ్రమ తగ్గించుకొనే మార్గం తెలుసుకోగలుగుతారు. 8, 9 తేదులలో సాటివారిలో గౌరవం, ధనప్రాప్తి.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తిరాషాఢ 1 పా)

చాలా ఉత్తమమైన సమయం. మీరు స్వశక్తితో ఏమీ చేయలేము అని ఆందోళనచెందే సమయంలో అన్నివిధాలా సహాయం లభిస్తుంది. అధికారము, పలుకుబడి పెరుగుతవి. మీరు చేసిన ఖర్చుకు ఉపయోగం పొందగలుగుతారు. ప్రయాణాలు చేయవలసివస్తుంది. నౌకరులవల్ల జరుగవలసిన పనులలో లోపాలు రాకుండా చూచుకొనవలసిన సమయం. కుటుంబబాధ్యతలు క్రమంగా పెరుగుతవి. ఎంత శ్రమపడుతున్నా, ఏదో ఒక లోపము, అసంతృప్తి కనుపిస్తూ ఉంటుంది. ఇతరులవద్దనుంచి రావలసిన డబ్బు సకాలంలో అందుతుంది. బంధుమిత్రులవల్ల ఖర్చులు అధికం అవుతవి. 10, 11 తేదులలో శత్రుజయం, వస్తువులు పోగొట్టుకొనటం.

* * *

మకరం :

(ఉత్తిరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ఒక్కొక్క ఘట్టంలోను శ్రమపడి చివర సమయంలో మాట దక్కించుకుంటూ ముందుకు పోతూ ఉంటారు. ఈ సమయంలో గాంభీర్యము, బెట్టుసరి అవసరం. దండగఖర్చులను చాలా వరకు తగ్గించుకోగలుగుతారు. ఆరోగ్యంకూడా కొంతవరకు మేలుగా వుంటుంది. విశ్రాంతి లేకుండా ఏదో ఒక పని మాత్రం చేస్తూ ఉంటారు. మీరు నమ్ముకున్న పెద్దమనుష్యులు సమయానికి ఉపయోగపడకపోవటంవల్ల నిరుత్సాహం ఎదురు అవుతుంది. ఉత్తరదిక్కునుంచి ధనలాభం, ఉంటుంది. ముందు ముందు మీరు చేయబోవు పనులనుగురించి ఆలోచనలు సాగుతవి. వారాంతంలో మతిమరుపువల్ల వృధా శ్రమపడతారు. బంధువులవద్దనుంచి లాభవార్తలు తెలుస్తవి. 6, 7 తేదులలో అధికారులవల్ల అనుకూలత, ఇష్టవస్తులాభము, మిత్రలాభము.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ముందు ఎప్పుడో విశేషంగా లాభిస్తుందనే ఆశతో ప్రస్తుతం లభించినదానిని వదులుకోవద్దు. తరచు కలహాలు వస్తూ ఉంటవి. పైవేషాన్ని చూచి ఎవ్వరినీ నమ్మవద్దు. వృత్తిలో కనుపించిన చిక్కులను తొలగించుకునే మార్గం తెలుసుకుంటారు. ముందుకన్నా ధనాదాయం కొంత లోపంగా తోస్తుంది. కుటుంబంలో జరిగే పనులు అసంతృప్తికరంగా తోచినా సాధ్యమైనంతవరకు ఒకదారికి తెచ్చుకోగలుగుతారు. విలాస సంబంధమైన కార్యక్రమాలలో పాల్గొంటారు. శిరస్సుకు సంబంధించిన అవయవాలలో బాధ కనుపిస్తుంది. వారాంతంలో మీరు మాట్లాడే ధోరణి ఎదుటివారికి విపరీతార్థం తోచవచ్చు. 8, 9 తేదులలో అసౌఖ్యం, కష్టవార్తలు, స్వల్ప లాభం.

* * *


మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

కుటుంబ ఆర్థిక స్థితులు కొంత మేలుగా ఉంటవి. సుఖంకూడా లభిస్తుంది. అయితే బాధ్యతలు తక్కువగా ఉంటవని అనుకోవద్దు. చిక్కులు లేకుండా నెరవేరుతూ ఉండటంవల్ల కష్టం తోచదు. వృత్తిలో మీ మాటకు విలువ బాగుంటుంది. ఆరోగ్యం తృప్తికరంగా ఉంటుంది. పరస్పర విరుద్ధ అభిప్రాయాలుగల మనుష్యులను పట్టుపట్టి ఒక త్రోవలో నడిపించగలుగుతారు. ఉత్తర, పశ్చిమ దిశలనుంచి ధనలాభము, కార్యసిద్ధి ఉంటవి. ఏ సందర్భంలోను శత్రుబాధ ఉండదు. విపరీతమైన కార్యక్రమాలవల్ల సకాలంలో నిద్ర ఆహారము అమరకపోవచ్చు. వారాంతంలో ముందు మాటమిగలటంవల్ల పశ్చాత్తాపపడవలసివస్తుంది. 5, 6, 7 తేదులలో శుభకార్యాలు, అకస్మాద్ధన లాభం, అభిప్రాయ భేదాలు. ★

ఈవారము ధరలు

బంగారం ధర వారాంతంలో మందీరావచ్చు. వెండి ధరలో ఆరంభంలో మందీ, వారం రెండవ భాగంలో కొద్ది తేజీ. పసుపు ధరలో తగ్గుదలవస్తుంది. నూలుధర కొద్దిగా పెరుగుతుంది. వేరుసెనగపప్పుధర తేజీలో నిలుస్తుంది. నూనెధరలో మార్పులు కనుపించవు. నూవుల ధరలో తేజీ వస్తుంది. జొన్నల ధర తగ్గుతుంది. బెల్లంధర సాధారణంగా ఉంటుంది. చింతపండుధర ముందు తగ్గి మరల హెచ్చే అవకాశాలున్నవి.



"అమ్మ బాబోయ్! గ్రద్దవస్తోంది."

చిత్రకారుడు: అచ్చి రఘురామరెడ్డి. (మద్రాసు)

హంస గమన

చదరంగం ఆడటంలో లీనమయిపోయిన మేము—ఏడుపుమొఖం, ఈడుపుకాళ్ళా—పెట్టుకొచ్చిన రామాన్ని చూసి—రెండు నిమిషాలు ఆశ్చర్యపడి "ఎందు కిలా ఉన్నాడు చెప్మా" అని మరో రెండు నిముషాలు ఆలోచించి "పోనీయ్! మన కెందుకు" అని మరుక్షణం మనసులో అనుకుని—మళ్లీ ఆట ధోరణిలో పడ్డాం!

"అవతల తోటి మిత్రుడు అలో లక్షణా" అని అఘోరిస్తూంటే—మీకు ఆట లేమిట్రా? నా గోడు కాస్త వినండ్రా? ఆఖరిసారిగా దమ్ము లాగి—సిగరెట్టు పీకను అవతలకు విసిరి పారేసి—విషాదవదనంతో నాటకంలోని డైలాగును వాడిన రామాన్ని చూసి — ఆట నాపుచేసి—వాడి దగ్గరగా వెళ్లి "ఏమి కష్టం కలిగిందిరా నా చిట్టి తండ్రీ? చెప్పుకుంటే సగం బాధ తగ్గుతుం దంటారు. అదేదో మాకు చెప్పి—నీ బాధను మమ్మల్ని పంచుకోనీయరా!" అంటూ ఆదే ధోరణిలో మొదలుపెట్టాడు హనుమంతు—

"నన్ను ఇబ్బందిపెట్టకురా బాబా
పచ్చి మంచినీళ్లయినా తాగట
ఇంతకూ ఆ హంసగమన ఎవ

"ఫేస్ పౌడరుతో కళకళలాడే—రూపాయ కా
మొఖం—ఈవిధంగా కళావిహీనమయి—నయ
నంత చిన్న దయిందంటే—వీడు మళ్లీ ఏ అమ
గారి మనసో హరించి—పోసీ! అపహరించిన

గాన్పట్టుచున్నది!"—అంతవరకూ ఒకమూల
ఛైర్‌లో పడుకుని—డిటెక్టివ్ నవల చదువు
అవధాని—సాభిప్రాయంగా తన అభిప్రా
వెల్లడి చేశాడు.

"ఆ ఏడుపేదో అసలు వాడ్ని ఏ
కుండా—మధ్యలో నీ ఏడుపేమిటోయ్!'
ధాని మాటలకు విసుక్కున్నాడు హనుమంతు
"ఏడిశావు లేవోయ్!" అని ఎవరికీ ఏ




మా!" అన్నాడు ప్రేమ ఉచ్చులోపడి
ం మానివేసిన రామం తన మిత్రునితో.
కు? ఆ మిత్రుని పాచిక ఎలా పారింది...

నంత
గాపై
ృయి
ళ్లగా
ఈజీ
తున్న
హాన్ని
నీయ
—అవ
నబడ

కుండా—లోపల—హనుమంతుని మనస్ఫూర్తిగా తిట్టుకుని — మళ్లీ — డిటెక్టివ్ నవలలో తల దూర్చాడు—అవధాని.

మేము నలుగురమూ—రెండేళ్లనుంచీ ఒకే రూమ్‌లో ఉంటున్నా—హనుమంతుకూ అవధానికీ—ఒక్క నిముషం పడదు. ఇటుప్రక్కన అవధానీ—అటు ప్రక్కన హనుమంతూ ఉన్నారని మనం వూహించుకుని (వాళ్ళుండక్కరలేదు) ఇద్దరి మధ్యనా—నాలుగు పచ్చగడ్డి పరకలు తెచ్చివేస్తే భగ్గున మండిపోవటం తథ్యం! అందుకని వాళ్లిద్దరినీ మాట్లాడుకోనీయటానికి మాకు భయం.

"అసలింతకీ ఏమయిందో చెప్పరా? కొత్తగా



రిలీజయిన సినిమాకు టిక్కట్టు దొరకలేదా ? లేకపోతే హొటల్ అయ్యరు భోజనం అరువు పెట్టనన్నాడా ? అదీ కాకపోతే ఆమధ్య నువ్ పత్రికకు పంపిన వ్యాసం ఏదైనా తిరిగి వచ్చిందా ? అంటూ రామాన్ని బుజ్జగిస్తూ — వాడి ఏడుపుకు కారణం తెల్సుకోవటం కోసం శతవిధాల ప్రయత్నిస్తున్నాడు హనుమంతు.

"మరేమీ లేదురా ! ఫస్ట్ ఇయర్‌లో చేరింది చూడు! ఇంజనీరుగారి రెండో అమ్మాయి సుగుణ లేదూ ?"—

"ఎవరా సుగుణా ? ఏమాకథ ?" ఎగిరి ఒక్క గంతులో రామం ప్రక్కకు వచ్చాడు అవధాని — డిటెక్టివ్ నవల నవతల పారేసి.

"అదేరా ! XYZ 4003 కారులో వస్తుంటుంది—ఆ అమ్మాయికి "హంసగమన" అని జూనియర్సంతా బిరుదు కూడా యిచ్చారు—"

ఆ అమ్మాయి గురించి వీడు ఇంత భోగట్టా తీశాడంటే ఏదో కుంభకోణం జరిగే ఉంటుం దనుకున్నాను నేను—

"ఆ అమ్మాయికి ఏం జరిగింది ?" ఖంగారు పడిపోతూ అడిగాడు హనుమంతు!

"ఆ అమ్మాయిని చూడగానే నాకు అదేదో కలిగిందిరా లోపలా ! అదేమిటో తెల్సుకోవాలని మన కాలేజీ డాక్టరుకు జబ్బు లక్షణాలన్నీ చెప్పి—జబ్బేమిటని అడిగాను. దాని పేరు ప్రేమ—అంటే లవ్—హిందీలో మొహబ్బత్—అంటారనీ, చాలా జాగ్రత్తగా పత్యం చేయాలనీ చెప్పాడు! మీరంతా సహకరిస్తే ఈ జబ్బు నయం కావటం—ఈ రామిగాడ్కి ఆ మూడు ముళ్ళూ పడటం కూడా జరుగుతుంది" రామం తన ఉపన్యాసాన్ని చాలించే సరికి హనుమంతు లేచాడు.

"ఒరేయ్ ! రామం! దిగులుపడకు! అభయ మిస్తున్నాను—ఆనాడా హనుమంతుడు ఆ శ్రీరామచంద్రునికి సీతనువెదకి తెచ్చినట్లుగా—ఈనా డీహనుమంతుడు—నీవు వలచిన సుగుణను తెచ్చి—నీకు పెళ్లి చేసెదను గాక!" అంటూ దీవించాడు.

"అట్లు జరిగిన మరుక్షణం శ్రీమాన్ ఇంజనీరుగారు—ఆఫీసు సిబ్బందీపరివార సమేతుడై విచ్చేసి — వరుని చుట్టూ "జీవసమాధి" కట్టటాన్కి "టెండర్స్" ఇవ్వగలరు జాగ్రత్త!" వెంటనే అందుకున్నాడు అవధాని—

"ఆ నిటలాక్షుండే ఎత్తివచ్చినన్ రానీ!" అంటూ తన గానమధురిమను చవిచూపించబోయే హనుమంతుని ఆపుచేసి—మళ్ళీ ఆటలోకి దించేసరికి అయిదు నిమిషాలు పట్టింది.

రాత్రి ఎనిమిది గంటలకు భోజనాలు చేసి—సిగరెట్లు ముట్టించి—పక్క బట్టలూ, పుస్తకాలూ తీసుకుని డాబామీదకు చేరుకున్నాం ! ప్రీ యూనివర్శిటీ నుంచి కలసి మెలసి చదువుకున్న మేం నలుగురమూ బి. ఎ. లో చేరగానే—"కంబైన్డ్ స్టడీస్" కు వీలుగా ఉండటం కోసం అయిదు గదులున్న ఒంటిస్తంభం డాబా నొకదానిని మూడు పాతికలకు అద్దెకు తీసుకుని—చీకూ చింతా లేకుండా కాలక్షేపం చేస్తున్నాం. ఈ సమయంలో—ఉండి ఉండి ఒక చిక్కు సమస్యను తెచ్చిపెట్టిన రామాన్ని తిట్టుకుంటూ పుస్తకం తెరచాను. హనుమంతు మాత్రం తల గోక్కుంటూ—ఆలోచిస్తున్నాడు. అవధాని హనుమంతుకు ఆమడ దూరంలో కూర్చుని కూనిరాగం తీస్తున్నాడు. అసలు—అవధానీ—హనుమంతూ ప్రీ యూనివర్సిటీ చదివేటప్పుడు ఆప్తమిత్రులు ! ఒక్కడు అన్నం తింటే చాలు—రెండోవాడి కడుపు కూడా నిండిపోయేటంత కలసి మెలసి ఉండేవారు. కానీ—బి. ఏ. ఫస్టియర్‌లో కాబోలు—అవధాని తను హృదయపూర్వకంగా ప్రేమించి, మనః ఫలకంమీద చిత్రించుకున్న కాలేజీ మేట్ శ్యామలను—ఒకరోజున హనుమంతు వెంబడించి—తదనంతరం పలకరించి—అదీ చాలక ఎకనామిక్సు నోట్సు అడిగి తీసుకున్నాడట! ఆ రాత్రే తాను తెచ్చిన నోట్సును అవధానికి చూపించి తానూ శ్యామలా వచ్చే వేసంగి శలవల్లో మ్యారేజీ చేసుకునేందుకు ఒక ఒడంబడిక చేసుకున్నట్లు కూడా చెప్పాడట హనుమంతు ! అప్పటినుంచీ వాళ్ళిద్దరూ బద్ధవిరోధులయిపోయారు. శ్యామల మాత్రం కాలేజీలో పేరుమోసిన క్రికెట్ ఆటగాడ్ని రిజిష్టర్ మ్యారేజి చేసుకుని — చదువుకు స్వస్తిచెప్పి ఇద్దరు పిల్లల తల్లయినా వీళ్లిద్దరి మధ్యా ఏర్పడిన వైరుధ్యం పోనేలేదు. రామం మాత్రం ఇటువంటి విషయాల దరిమిలాకి పోయేవాడు కాదు! నిజానికి రామంలో — ఒక అందమైన అమ్మాయిని ప్రేమించటాన్కి కావలసిన — రూపం, గుణం, ధనం అన్నీ ఉన్నాయ్! రామం — వాళ్ళ తల్లితండ్రులకు ఒక్కగా నొక్క కొడుకు — ఎంత తిన్నా కరుగని ఆస్తి! పైగా — ఖర్చుపెట్టేదానికి రెండింతలు ఆస్తి ఏదో రూపంగా వచ్చి కలసేది రామం తండ్రికి. ఇక అందంలో మన్మధుడు కాకపోయినా— చూడగానే ఆకర్షింపబడే గుణం ఉంది. చలాకీగా మాట్లాడటం — కాలేజీ డ్రామాల్లో పాల్గొనటం, వచ్చిన హిందీ సినిమా నల్లా మొదటిరోజు — మొదటి ఆట — మిత్రబృందంతో సహా మొదటి క్లాసులో కూర్చుని చూడటం — ఇవన్నీ రామం హాబీలు ! అప్పుడప్పుడు క్లబ్బులో పేకాటకు వెళ్లేవాడే కానీ—ఆడపిల్లలతో ప్రేమాయణానికి మాత్రం దిగేవాడు కాదు! అలాంటి రామం — ఈనాడు ఒక అమ్మాయిని ప్రేమించి, ప్రేమభిక్ష ప్రసాదించమని ఆక్రోసిస్తూంటే హనుమంతు అభయ మిచ్చాడు! నిజానికి రామం పరిస్థితి నాకూ జాలి కలిగించింది. నేను కూడా వాడికి—నా చేతనయిన సహాయం చేయటాన్కి నిశ్చయించుకున్నాను. నాలుగు రోజులలో జరుగబోయే — కాలేజీ వార్షికోత్సవాలలో 'డిబేటు' పోటీ ఏర్పాటు చేయబడిందన్న విషయం నాకు అంతలోనే గుర్తుకొచ్చింది. "వివాహమూ — ప్రాధాన్యతా!" అనే విషయం పై డిబేట్ నేర్పాటు చేసింది కాలేజిలోని సాహిత్య కళాశాఖ. డిబేట్లలో పాల్గొని వాదించటం అంటే సుగుణకు చాలా ఇష్టమని నాకు తెలుసు. బహుశా సుగుణ పాల్గొనవచ్చు కూడా అనుకున్నాను. మర్నాడే పోటీదారుల జాబితాలో రామం పేరు చేర్పించి — అదే శీర్షికమీద పత్రికకు పంపటాన్కి వ్రాసి—ఫెయిర్ చేయటాన్కి బద్ధకించి—అలాగే ఉంచేసిన వ్యాసాన్ని తీసి — రామానికిచ్చి డిబేట్‌లో చదవమన్నాను!

"నన్ను ఇబ్బంది పెట్టకురా బాబూ!" అన్నాడు ప్రేమ ఉచ్చులోపడి పచ్చిమంచినీళ్లయినా తాగటం మానేసిన రామం....

"ఇది నీ మంచికేరా ! ఆ ఏడుకొండలవాడు మేలు చేస్తే మళ్లీ ఈ రోజుకు నీ పెళ్లి కుదరదూ !" అన్నాను వాడి భుజం తడుతూ.

"ఎవరితో ?" కించిత్ అనుమానంగా అడిగాడు రామం!

"ఇంకెవరితో ! నువ్ వలచిన రంభ లేదూ ? అదే—హంసగమన—ఉరఫ్ సుగుణాదేవితో !"

అమాంతంగా—అయిదున్న రడుగుల మనిషీ — మరో రెండితలై నన్ను గట్టిగా కౌగిలించుకుని—

"ఒరేయ్ ! మూర్తీ ! నీకు పుణ్యముంటుంది. సుగుణకు—నాచేత మూడు ముళ్లూ వేయిస్తే—నీ మేలు మరచిపోనురా ! ప్రతిరోజూ భోజనం చేసే ముందూ—పడుకునేముందూ—నీ రూపు వర్ణించుకుని నీ నామసంకీర్తనలు చేసుకుంటానురా !—అంతే కాదు—మాకు పుట్టబోయే మొదటి పిల్లాడికి నీ పేరే పెట్టుకుంటాము" అంటూ నా మెడల్ని చుట్టేసుకున్నాడు! వాడికి ధైర్యం చెప్పి డిబేట్‌కు తయారు కమ్మన్నాను. దానివల్ల ఏమి లాభం జరుగుతుందో తెలియక తికమక పడ్డారు మిత్రులు! రామం తండ్రి విశ్వనాథంగార్కి—రామం అంటే ప్రేమే అయినా కుర్రాడి పెళ్లి విషయంలో కొన్ని అభిప్రాయాలున్నట్లుగా ఆ మధ్య వచ్చినప్పుడు— మాటల సందర్భంలో తెలియజేశారు! ముందు ఆయన్ని దారిలోకి తీసుకురావాలి! ఆలోచనలో పడ్డాను నేను!

* * *

"ఆడిటోరియం అంతా విద్యార్థీ విద్యార్థునులతో, ఆహ్వానితులైన ప్రేక్షకులతో కిటకిటలాడిపోతోంది. "వివాహమూ — ప్రాధాన్యతా" గురించి విద్యార్థులు ఒక్కొక్కరే—తమతమ అభిప్రాయాలను చెప్పుతున్నారు వేదికమీద నుంచొని,

క్లాసులో అంతా నవ్వి ఆపిన తరువాత ఒక కుఱ్ఱాడు ఏదో ఆలోచిస్తూ పెద్దగా నవ్వాడు.

మాస్టారు:-ఏమిరా! అందరూ అపివేసిన తరువాత నవ్వావెందుకురా?

కుఱ్ఱాడు:-నేను ఆపిన తరువాత మళ్లా అంతా నవ్వుతారనండీ!

రావ్ (వాల్తేరు)

"పెళ్ళంటే మూడు ముళ్ళు కాదు! మూరేళ్ళ పంట" అంటారు పెద్దలు! వివాహమనేది ఒక పవిత్రమైన బంధం! అనాదినుంచీ వివాహానికి ఒక ముఖ్యమయిన స్థాన ముంది! ఎన్నో సంవత్సరాలుగా—అజ్ఞాతంగా ఉండే ఒక అబలను—అందరి సమక్షంలో — పవిత్రమయిన సూత్రమును తాళిగా ఆమెకు కట్టి తన జీవిత రథానికి సారధిగా చేసుకోవటమే వివాహం!

మన జీవితానికి తోడు నీడగా ఉంటూ—సంసార సాగరంలో చీకటివెలుగుల్లా వచ్చే ఎత్తుపల్లాల లాంటి కష్టసుఖాలను తలఎత్తి ఎదుర్కొనటం గృహస్థాశ్రమాన్ని స్వర్గతుల్యంగా చేసుకుని—ఇద్దరూ ఒక్కరుగా కాలం గడపాలన్నది—వివాహంలో ముఖ్య ఉద్దేశ్యం!" ప్రేక్షకుల హర్షధ్వానాల హడావుడిలో రామం రెండు నిమిషాలు వూపిరి పీల్చుకున్నాడు! ఒక చేత్తో మైకు పట్టుకొని వేరొకచేత్తో ముఖాన్ని కర్చీఫ్‌తో తుడుచుకుంటూ ముందు వరుసలో కూర్చున్న సుగుణను హఠాత్తుగా చూశాడు. అంతవరకూ రామంవైపే చూస్తున్న సుగుణ తన చూపుల్ని మరల్చుకుంది. రామంలో ఆనందమూ—ఉద్రేకమూ—ఎక్కువ కాబోయే సమయంలో—అతని దృష్టి—సుగుణ ప్రక్కన కూర్చున్న ఇంజనీరుగారిమీద — తరువాత — ఆయన ముని వేళ్లతో సవరించుకుంటున్న మీసాలమీద పడింది! కాస్త తమాయించుకుని—హనుమంతు తెచ్చియిచ్చిన కలర్ సోడా త్రాగి మళ్లీ మొదలుపెట్టాడు!

'ప్రతి విద్యార్థీ కూడా — వివాహమంటే కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాల్ని మనసులో ఉంచుకోవాలి! తమ కాళ్లపై తాముగా నిలబడి, తా మాశించిన అంతస్థు అందుకున్న పిదపనే వివాహం చేసుకోవాలి. మన తల్లిదండ్రులు—తమ బాధ్యతలను ఒదిలించుకునేందుకు మనకు పెళ్లిచేసి—మనకు బాధ్యతలను అప్పగిస్తే మనం సహించకూడదు! "వివాహో విద్యనాశాయ" అని పెద్దలు చెప్పనే చెప్పారు కనుక విద్య సంపూర్తి అయేవరకూ వివాహం చేసుకోకూడదు! వరకట్న పిశాచి బారి నుండి తప్పించుకోలేక తమ సంసారాల్ని పాడు చేసుకుంటున్న మధ్య తరగతి మానవుల వద్ద నుంచి—మన తల్లిదండ్రులు కట్నాల రూపంలో—లాంఛనాల రూపంలో—సాధ్యమైనంత వరకూ తీసుకోవటం మీకు సువిదితమే! దాన్ని చదువుకున్న మనమంతా నిరసించాలి!" అంటూ—అరగంటసేపు వికధాటీగా ఉపన్యాసం దంచేసిన రామం—ఆనాటి డిబేట్‌లో 'ఫస్టు' వచ్చాడు. అతని తరువాత ఉపన్యాసా న్నిచ్చిన సుగుణ థర్డు ప్రైజు గెలుచుకుంది. ఆఖర్ని ఇంజనీరుగారు బహుమతులు పంచి పెడుతూ—"నీ వంటి కుర్రాళ్ళు డిస్ట్రిక్టుకు ఒక్కరుంటే చాలోయ్! దేశం బాగుపడుతుంది" అంటూ రామాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఆ తరువాత రామం—సుగుణా—ఒకరొకరు చూపులతో పలుకరించుకోవటం ఎవరూ గమనించక పోయినా—నేను మాత్రం చూసి సంతృప్తిపడ్డాను!

* * *

"దీనివల్ల నా కేమీ ప్రయోజనం కనబడ లేదురా!" అంటూ నిట్టూర్చాడు రామం—ఆ రాత్రి మా అందరి దగ్గరా!

"కనబడకపోవట మేమిటి నీ మొఖం! నువ్ అటు ఇంజనీరుగారి దృష్టిలో — ఇటూ సుగుణ దృష్టిలో పడ్డావ్! ఇంతవరకూ నా ప్రయత్నం సఫల మయిందనే చెప్పొచ్చు! ఇక నడిపిస్తాను చూడు!" అన్నాను రామం వెన్ను చరుస్తూ!

నేను చెప్పిన ధైర్యానికి వాడికి కడుపు నిండి పోయింది కాబోలు — అన్నం తినటం మానేసి—కూజాలో చల్లని నీళ్ళు కాసిని త్రాగి పడుకున్నాడు.

మర్నాడు—వర్జ్యం లేకుండా చూసి—ఒక ఉత్తరం వ్రాసి — రామం తండ్రికి పోస్టు చేశాను! తిరుగు టపాలో రామం తండ్రి విశ్వనాధంగారు పెట్టె, బెడ్డింగుతో సహా విచ్చేశారు. అనుకోకుండా వచ్చిన ఆయన్ని చూసి రామం, తదితర మిత్రులూ ఆశ్చర్యపోయారు. మామూలుగా అతిధి సత్కారము లన్నీ చేశాము మేము. స్నానంచేసి — భోజనం ముగించి—డాబామీదకు చేరుకున్నాం రాత్రి! "ఏమోయ్ .... మావాడు ఇలా చెడిపోతూంటే—తోటి మిత్రులు కదా—కాస్త వాడ్ని మందలించి—నాకో కార్డుముక్క వ్రాసి పారేస్తే మీ సొమ్ము ఏమన్నా పోతుందనుకున్నారా ?" అని ప్రశ్నించారు విశ్వనాధంగారు మా అందర్నీ చూస్తూ. వచ్చే నవ్వును ఆపుకున్నాను నేను—రామం ఉక్కిరిబిక్కిరి అయి—'ఏమిటీ ప్రళయం ?' అని చూస్తూంటే "నువ్ భయపడకురా అబ్బీ! ఇది మన నాటకంలోని ఒక ఘట్టం!" అన్నట్లుగా వాడికి సంజ్ఞ చేసేసరికి—వాడు తల దించేసుకున్నాడు!

కౌన్సిల్ ఓటింగుకు నిలబడిన ఒకవ్యక్తి తన గొప్పతనమును, తను గెలిచినట్లయితే ప్రజలకు చేయగల సహాయములన్నూ, ఏకరువు పెట్టి తుదకు "మీ రెవరినైతే మంచివారుగా భావించెదరో, వారికే మీ ఓట్లు వెయ్యండి" అనెను. అంత ఆ సభకు హాజరయిన సభ్యులలో చాలమంది లేచి "అయితే మీరిచ్చిన ఇరవై రూపాయలు మీ కివ్వవలసిందేనా?" అన్నారు ఏకకంఠంతో.

మహమ్మద్ మొద్దిన్‌ఖాన్
(రాజమండ్రి)

"ఇంతకీ ఏం జరిగిందండీ ?" అన్నాడు అవధాని ఖంగారుగా.

"జరుగవలసిందంతా జరిగిపోయింది! ఎవరో సుగుణట — ఉత్తరం వ్రాసింది. వీడు ఆ అమ్మాయిని నమ్మించి మోసం చేశాడట—పెద్ద కుటుంబంలోంచి వచ్చిన తన గతేం కావాలి అంటూ—ఇంత పొడుగున వ్రాసింది....ఇంత చదువు చదివి వీడు నా పరువు తీసేట్టున్నాడు!" అని నిట్టూర్చారు విశ్వనాధంగారు.

ఇక నేను పోషించవలసిన పాత్రకు సమయం ఆసన్న మయిందని ఉపక్రమించాను! "వీడు ఆ మధ్య రాత్రనక పగలనక తిరుగుతూంటే ఏమిటో అనుకున్నాను సుమండీ — సుగుణను లవ్ చేశాడన్న మాట! పోనీలెండి బాబయ్యగారూ — తంతే బూరెల బుట్టలో పడ్డట్టు — వెళ్లివెళ్లి ఇంజనీరుగారి అల్లుడు కాబోతున్నాడు!" అని రామంవైపు తిరిగి "మరి సుగుణను పెళ్లి చేసుకోవటానికి ఆమెకేం తక్కువరా ? 'అందవిహీనఅందామంటే గతవారం జరిగిన "బ్యూటీ కంటెస్ట్"లో ఫస్టు వచ్చింది. ఇక ఎక్స్ట్రా కర్రిక్యులర్ యాక్టివిటీస్ విషయమంటావా — మొన్న జరిగిన పాటల పోటీలో సెకండు ప్రయిజు విన్నరన్న సంగతి తెలిసిందే కదా! ఇక డబ్బుకి లోటేలేదు.—మరి ఆమెను మోసం చేయటానికి కారణం ?" అని ప్రశ్నించాను. నా ప్రశ్నతో వాడు—బిక్కముఖంతో—ఉక్కిరిబిక్కిరయిపోయి — గుక్క తిప్పుకుందుకు ప్రక్కనున్న కూజాలోని గుక్కెడు నీళ్ళు త్రాగాడు! హనుమంతు ఇదంతా కనిపెట్టి—"బహుశా మీరు ఒప్పుకోరేమోనని భయంతో—" అని అనబోయేంతలో విశ్వనాధంగారు అందుకుని "ఇందులో నా ఒప్పుదలేముందోయ్? కాపురం చేసేది వాడా — నేనా? ఏదో మా క్కావలసింది—గుణం, కులం" అన్నారు.

"అసలా అమ్మాయికి ఏం తక్కువండీ ? కులం మన కులమే .... తాహత్తు అంటారా — మనకన్నా ఆర్థికంగా అంతో ఇంతో ఉన్నవారే! ఎటొచ్చీ—ఇంజనీరుగారు ఒప్పుకోవాలి గానీ—" అంటూ నీళ్ళు నమిలాడు అవధాని.

"సరే! రేపు ఆలోచించి ఆయనతో మాట్లాడుదాం!" అంటూ ఆనాటికి సభ చాలించి విశ్రాంతి కుపక్రమించారు...పెనుతుఫానులా వచ్చి ప్రళయాన్ని సృష్టిస్తారేమో ననుకున్న విశ్వనాధంగారు విశ్రాంతి తీసుకోవటానికి ఉపక్రమించటంతో నాకు కాస్త వూపిరి పీల్చుకుందుకు అవకాశం లభించింది!

* * *

మర్నాడు పది గంటలకు రామంతో కాలేజీకి వెళ్లమని చెప్పి—నేను విశ్వనాధంగార్ని తీసుకుని ఇంజనీరుగారు బంగళాకు బయల్దేరాను. అప్పుడే భోజనంచేసి ఆఫీసుకు వెళ్లటానికి డ్రెస్ చేసుకుంటున్నారు ఆయన!

లోపలకు వెళ్లగానే "నమస్కారమండీ!" అన్నాం

(47-వ పేజీ చూడండి)

జూల్స్ వెర్న్ నవల

80 రోజులలో భూప్రదక్షిణం



జరిగిన కథ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌన్లు పందెంవేసి, సేవకుడు పాస్పార్తుతో బయలుదేరుతాడు ఫిలియాస్ ఫాగ్. బాంకు దొంగ దొరికాడని, బొంబాయికి అరెస్టు వారంటు పంపమని లండన్‌కు టెలిగ్రామ్ పంపి, ఫాగ్‌వెంట బొంబాయి వస్తాడు డిటెక్టివ్ ఫిక్స్. కాని వారంటు చేరదు. ఫాగ్ బొంబాయినుంచి కలకత్తా వెడుతూ దారిలో అయుదాను రక్షిస్తాడు. అక్కడ వారిని ఆపటానికి ఫిక్స్ ప్రయత్నం వ్యర్థమవుతుంది. ఫాగ్ ప్రభృతులు "రంగూన్" ఓడలో ఎక్కి హాంకాంగ్ వెడతారు. ఫిక్స్ కూడా ఆ ఓడలోనే ఉంటాడు.

హాంకాంగ్‌నుంచి యోకహామాకు వెళ్ళదలచిన ఫాగ్‌కు వోడ తప్పిపోతుంది. ఒక పడవమీద షాంగ్‌హై చేరి అక్కడనుంచి యోకహామా వెడతారు. పాస్పార్తు అంతకుమునుపే అక్కడకు చేరుతాడు. ముగ్గురూ శాన్‌ఫ్రాన్సిస్కో వచ్చి, న్యూయార్క్ వెడుతూ ఆగ్డెన్ దర్శిస్తారు. రెడ్ ఇండియన్లు రైలును ముట్టడిస్తారు. ఫాగ్ పాస్పార్తును రక్షిస్తాడు.

రైలు తప్పిపోవటంవల్ల ఫాగ్ మస్ట్ సహాయంతో 'స్లెడ్జి' లో ఒమహా వరకూ వెళ్ళి అక్కడ నుంచి న్యూయార్కు రైలులో వస్తాడు. కాని న్యూయార్కులో వోడ వెళ్లిపోతుంది! విధిలేక 'బోర్డో'కి వెడుతున్న 'హెన్రియెట్టా'ని కొనివేసి 'క్వీన్స్‌టవున్'కి మళ్ళిస్తాడు. ఫాగ్. ఆ తర్వాత లివర్‌పూల్ చేరుకుంటాడు. ఫిక్స్ అక్కడ అతనిని 'అరెస్టు' చేస్తాడు.

ఎస్. పార్థసారధి

ఏరు దాటాక తెప్ప తగలెయ్యడం లోకంలోని రివాజు.

ఫిలియాస్‌ఫాగ్ తెప్పతగలేసి మరీ సముద్రం దాటాడు. ఎలా దాటినా లాభించిందికాదు. డిటెక్టివ్ ఫిక్స్ అతనిని ఖైదులో వేయించాడు. లివర్‌పూల్ కస్టమ్స్‌హౌస్‌లోనే అతన్ని ఒక గదిలో ఉంచారు. ఆ రాత్రి అక్కడ విడిది. మర్నాడు లండన్ తీసుకువెళ్తారు.

ఫాగ్‌ను అరెస్టు చేయబోయేవేళ, పాస్పార్తు ఉద్రేకంగా ఒక్కసారి డిటెక్టివ్ ఫిక్స్‌మీదికి దూకి అతన్ని తన్నబోయాడుగాని పోలీసులు క్షణంలో అతని రెక్కలు విరిచి పట్టుకున్నారు. హఠాత్తుగా వచ్చిపడిన ఈ ఉపద్రవం, ఫిక్స్ మొరటుదనం చూసి అయుదా నిర్ఘాంతపోయింది. ఆమెకి ఏమీ అర్థం కాలేదు. దయాళువు, ధైర్యశాలి అయిన ఫిలియాస్‌ఫాగ్‌ను బందిపోటు దొంగగా బంధించడం అనేది ఆమెకి ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. ఆమె కూడా కోపంతో కలగజేసుకుని వాదించింది. పొరబాటు జరుగుతుందని హెచ్చరించింది. ఎంత చెప్పినా జరిగేదేమీ కనబడలేదు.

ఫిక్స్ కేవలం విధ్యుక్తధర్మంగా ఫాగ్‌ను అరెస్టు చేశాడు. ఫాగ్ అపరాధి అవునా కాదా అన్నది వేరే ప్రశ్న. అది కోర్టువారు నిర్ణయిస్తారు.

నిస్పృహతో కుప్పకూలిపోయిన నౌకరు పాస్పార్తు ఈ ఉపద్రవం అంతటికీ తనే కారణం అన్న వూహాపోయి మరింత కుంగిపోయాడు. నిజమే. ఫిక్స్ పోలీసువాడనీ, ఫలానా దురుద్దేశంతో వెంటాడుతున్నాడనీ తాను ముందే తన యజమానికి చెప్పివుంటే కథ ఇలా వుండేదికాదు. ఆయన తాను నిర్దోషిని అని ఫిక్స్‌కు నచ్చచెప్పివుండేవాడు. దాఖలాలు చూపివుండేవాడు. ఒకవేళ అవన్నీ చెయ్యకపోయినా, కనీసం వాడు తనను వెంటాడడానికి పెట్టుబడి పెట్టడమైనా మానేసేవాడు. ఇంగ్లండులో కాలు మోపగానే అరెస్టు చేయబోతాడని తెలిస్తే, అందుకుతగ్గట్టు జాగ్రత్త పడేవాడు. తాను అంతా తెలిసి యజమానిని హెచ్చరించనందువల్ల ఇంతటి దుస్థితి ప్రాప్తించింది. తల్చుకున్నకొద్దీ పాస్పార్తు గుండె చెరువైపోయింది. గుడ్లనీరు నిండింది. ఇంకోక్షణంలో వెక్కి వెక్కి ఏడ్వసాగాడు.

పాస్పార్తు అయుదా ఇద్దరూ కస్టమ్స్‌హౌస్ వసారాలోనే కరుస్తున్న చలిని, వేస్తున్న బాధనూ భరించి కూర్చున్నారు—ఫాగ్‌ను మరోమారు చూదామని.

ఫాగ్‌కు సర్వనాశనం సంప్రాప్తించినట్లే. అడంగి చేరాక ఆఖరు అడుగుపెడుతుండగా కాలుజారిపడిపోయినట్లయింది. ఇక లేవలేడు. లేచినా మాట దక్కించుకోవడం అసాధ్యం. లివర్‌పూల్‌లో దిగినవేళ-డిసెంబరు 21 వ తేదీ ఉదయం పదకొండూనలభై నిముషాలు. లండన్‌లో రిఫారం క్లబ్ చేరవలసినవేళ ఆరోజు సాయంకాలం 8—45 గంటలు. తొమ్మిది గంటల ఐదు నిముషాల వ్యవధి. వెంటనే రైలు ఎక్కివుంటే ఆరు గంటల సేపులో లండన్ చేరిపోయేవాడు. ఇపుడీ బంధిఖానావల్ల ఆ అవకాశం కాస్తా పోయింది.

ఆ గదిలో బల్లమీద నిశ్చలంగా కూర్చున్న ఫాగ్, మనసు కూడా అంత నిశ్చలంగానూ ఉందా? అతన్ని చూసిన వారెవరూ నిస్పృహతో కుప్పకూలిపోయాడని అనరు. ఎప్పటిమల్లేనే హుందాగా స్థిమితంగా కూర్చున్నాడు. మనసులో బాధ ఎలాఉన్నా ముఖంలో ఏమీ కనబడటంలేదు. కోపం, బాధ అణచుకొని ఉన్నాడా? చివరి నిముషంలో అగ్నిపర్వతం

పెళ్లలుమంటుందా? ఏమో. ఫాగ్ మాత్రం కదల కుండా దేనికోసమో ఎదురు చూస్తున్నట్టు కూర్చున్నాడు? దేనికోసం? ఇంకా ఏమైనా ఆశ ఉందా? ఖైదులోపడినా, అదృష్టం, విజయంవచ్చి వరిస్తాయని నమ్ముకుని కూర్చున్నాడా?

ఫిలియాస్ ఫాగ్ తన గడియారం తీసి బల్ల మీద ఉంచాడు. అందులో ముళ్ళవంక తదేకంగా **చూస్తూ కూర్చున్నాడు.**

కూర్చుని ఏమనుకుంటున్నాడు. ఉపాయాలు ఆలోచిస్తున్నాడా? తప్పించుకుపోవడానికి ఎత్తులు వేస్తున్నాడా? రెక్కలు కట్టుకొని ఎగిరిపోదామని చూస్తున్నాడా? చూశాడేమో. ఒకసారి గదిఅంతా కలయజూచాడు. లేచి చుట్టూ తిరిగాడు. తలుపు తాళం వేసిఉంది. కిటికీ వూచలు అతని సంకల్పాలలా దృఢంగా ఉన్నాయి. తిరిగి కూర్చుని తన డైరీ తీశాడు. 21 వ తేదీగల పుటలో ఇంతకుముందు రాసివున్న పంక్తి "డిసెంబరు 21 శనివారం—లివర్‌పూల్. చదువుకున్నాడు. దానిక్రిందనే, "ఎనభయ్యవ రోజు. 11 గంటల 40 నిమిషాలు" అని రాశాడు. రాసి యథాప్రకారం కూర్చున్నాడు. కూర్చుని ఎదురుచూడసాగాడు.

కష్టమ్‌హౌస్‌గడియారం ఒంటిగంట కొట్టింది. తన గడియారం దీనికన్న రెండు గంటలు ముందు నడుస్తోందనుకున్నాడు ఫాగ్.

రెండు గంటలు! రెండు గంటలు కలిసొచ్చిందన్నమాట. ఈ వళంగా అవతలపడి ఎక్స్‌ప్రెస్ రైల్లోపడినా చాలు. పావు తక్కువ తొమ్మిది గంటలకి రిఫారం క్లబ్బులో వెళ్ళిపడవచ్చు? ఇంకా అవకాశం ఉంది! చిరాకులాటిది ఫాగ్ ముఖంలో లీలగా తొంగిచూసి వెనక్కి తగ్గిపోయింది.

రెండూ ముప్పైమూడు నిముషాలకు గది తలుపు దగ్గర చప్పుడైంది. పాస్పొర్టు ఫిక్స్‌ల మాటలు సందడిగా వినబడ్డాయి.

ఫిలియాస్ ఫాగ్ ముఖంలో ఆశలాటిది లీలగా తొంగిచూసి క్షణంలో వెనక్కి తప్పుకుంది.

తలుపు తెరుచుకుంది. అయుదా, పాస్పొర్టు, ఫిక్స్‌లు హడావుడిగా తనవేపు వస్తున్నారు.

డిటెక్టివ్ ఫిక్స్ ఒగురుస్తున్నాడు. జుట్టు రేగిపోయివుంది. హైరాణకొద్దీ అతనికి నోట మాట రాలేదు.

"సార్.....సార్. మన్నించండి.....క్షమించండి... వెధవది.......ఆ పోలిక మూలంగా......అసలు దొంగ అరెస్టయ్యాడు......మూడు రోజులయింది దొరికి... మీరు.....మిమ్మల్ని...మీరు వెళ్ళవచ్చు....." అన్నాడు తొట్రుపడుతూ.

వెళ్ళవచ్చు! ఫిలియాస్‌ఫాగ్ విడుదల అయ్యాడు. వెళ్ళవచ్చు!......ఫాగ్ ముందర లండన్ వెళ్ళలేదు. డిటెక్టివ్ ఫిక్స్ దగ్గరకు వెళ్ళాడు. రెండు చేతులూ విసురుగా వెనక్కిలాగి ఉత్తరక్షణార్థంలో రెట్టింపు విసురుతో యంత్రంలో కమ్మీలలా రెండూ ముందుకుపోనిచ్చి ఫిక్స్ ముఖంమీద కొట్టాడు. ఇంత దూకుడుగా జోరుగా ఇలాటి విసురు విసరడం అతనికి జన్మలో ఇదే తొలిసారి. ఇదే తుదిసారేమో కూడా.

"సైబాష్!" అని గావుకేక పెట్టాడు పాస్పొర్టు ఆ ఉత్సాహంలో—ఫ్రెంచివాడికేచెల్లే. మరి కొన్ని "మంచి మాటలు" కూడా జోరుగా ప్రవహించాయి. 'సెబాష్. ఇంగ్లీషు దెబ్బ అద్భుతంగా కుదిరింది" అన్నాడు గంతువేసి.

డిటెక్టివ్ ఫిక్స్ ఆ దెబ్బకి కిందపడిపోయాడు. కష్టార్జితం అయినందువల్ల తృప్తిగా స్వీకరించినట్టు మారుమాటాడకుండా పడిపోయాడు. ఇంకొక్క క్షణంఉంటే ఏమన్నా చెప్పేవాడేమో తెలియదు. తెలుసుకుందికి వ్యవధిలేదు. ఫాగ్ పాస్పొర్టు అయుదాలు హడావుడిగా ఇవతలపడి బగ్గీలోపడి కొద్ది నిముషాలలో రైలు డిపోకొచ్చిపడ్డారు.

వెంటనే లండన్ బయల్దేరే ఎక్స్‌ప్రెస్ ఏదన్నా ఉందా అని అడిగాడు ఫాగ్.

అప్పటికి రెండూ వలభై అయింది. లండన్ ఎక్స్‌ప్రెస్ 35 నిముషాల క్రితం బయలుదేరి వెళ్ళింది.

ప్రత్యేకం తనకో రైలు వెంటనే కావాలన్నాడు ఫాగ్. జోరుగా పోగల ఇంజన్‌లు చాలా వున్నాయి, పొగలు కక్కుతూ. అయినా ఒకటి ఏరి దానికి, పెట్టె అమర్చితెచ్చేసరికి ఇరవై నిముషాలు పట్టింది.

క్లాసులో వున్న పిల్లల నుద్దేశించి మేష్టారు:-నాగొంతు అందరికీ వినిపిస్తోందా? "ఎస్. సర్. మీ గొంతు చక్కగా వినిపిస్తోం దండి" - ప్రక్క క్లాసులో నుండి ఒక పిల్లవాని సమాధానం!

ఎమ్. ఎన్. రావు (మద్రాసు)

గడియారం మూడు కొట్టింది.

ఇంజనీరుకు, ఫలానా వేళకు లండన్ చేరితే లభించే బహుమతి గురించి చెప్పి, ఫాగ్ పాస్పొర్టు అయుదాలతో రైలు ఎక్కాడు.

లండన్ చేరడానికి ఉన్న వ్యవధి ఐదున్నర గంటలు. దారిలో ఎదురు రైళ్ళు, అడ్డంకులు లేకుండా ఉంటే ఆ వ్యవధి చాలు. కాని కొన్ని తప్పనిసరి ఆటంకాలవల్ల కొంత తప్పనిసరి ఆలస్యం అవుతూ వచ్చింది. రైలు లండన్ చేరేసరికి గడియారాలన్నీ సైము ఎనిమిది గంటల యాభై నిముషాలైందన్నాయి.

ఫిలియాస్‌ఫాగ్ భూప్రదక్షిణం అనుకున్న వేళకే పూర్తిచేశాడు గాని ఒక్క ఐదు నిముషాలు మాత్రం ఆలస్యం అయింది.

పందెం ఓడిపోయాడు ఫిలియాస్ ఫాగ్.

* * *

మర్నాడు ఉదయం—శావిల్‌రో వీధిలో ఫిలియాస్‌ఫాగ్ ఇంటి ముందుగా పోతున్న వారిని ఆపి, ఆ యింటాయన ఊళ్ళో కొచ్చాడని, ఇప్పుడు ఇంట్లోనే ఉన్నాడనీ చెబితే నవ్విపొయ్యేవారు. ఫాగ్ ఇంట్లో ఎక్కడా మనుషులున్న అలికిడిలేదు. తలుపులు, కిటికీలు ఎలా మూసిన వలా వున్నాయి.

లండన్‌లో రైలు దిగగానే, భోజనాదికాలకు కావలసిన సామగ్రి కొనితెమ్మని పాస్పొర్టుకు పురమాయించి ఫిలియాస్‌ఫాగ్ అయుదాను వెంటబెట్టుకుని తిన్నగా ఇంటికివచ్చి, ఎప్పటి లాగానే తన గదిలోకివెళ్ళి ఉదాసీనంగా కూర్చున్నాడు.

తను పొందిన ఘోరపరాజయానికి భారీ నష్టానికి, ఫాగ్ కుంగిపోలేదు. యథాప్రకారంగానే ఉన్నాడు. కాని అతను తిన్న దెబ్బ సామాన్యమైందికాదు. అంతటికీ కారణం ఒక్కటే — ఒక బుద్ధితక్కువ డిటెక్టివ్‌చేసిన తెలివితక్కువ పని. ఈ భూప్రదక్షిణయాత్రలో ఇన్ని వేల మైళ్ళు, 80 రోజులు విధివిరామం లేకుండా ప్రయాణంచేసి వేలకొలది ఇబ్బందులు తట్టుకుని, ప్రతిబంధకాలు ఎదుర్కొని, ప్రమాదాలు తప్పించుకొని, ఇన్నిటిమధ్యా శౌర్యశక్తులా ఆర్తరక్షణలూ, పరోపకారాలూ చేస్తూ, చివరకి వేళ తప్పకుండా గమ్యస్థానం చేరాక, ఆఖరి మజిలీలో ఒక మూర్ఖుడి మొరటు పనివల్ల — అదీ తానూహించని దానివల్ల అంతా ధ్వంసం అయిపోయింది. ఇరవైవేల పౌండ్లు పట్టుకు బయల్దేరాడు ఫాగ్. తిరిగి వచ్చేసరికి మిగిలింది బహు కొద్ది మొత్తం. ఇక లండన్‌లో అతనికున్నదల్లా బారింగ్ బ్రదర్స్ బ్యాంకులో దాచుకున్న 30 వేల పౌండ్లు. అదంతా, పందెం ఓడినందువల్ల రిఫారం క్లబ్బులో తన మిత్రపంచకం పాలవుతుంది. ఒకవేళ ఫాగ్ ఈ పందెం గెలిచినా, దారిఖర్చులు దాదాపు 20 వేలూ అయ్యాయి కాబట్టి ఆర్థికంగా అతనికి లాభించేదేమీ ఉండేదికాదు. అసలతను డబ్బు కోసం ఈ పందెం వెయ్యలేదు. ఆ తరహా మనిషి కాడు. గౌరవంకోసం, ప్రతిష్ఠకోసం పాకులాడే మనిషి. దానికోసం ప్రాణంపెట్టే మనిషి. ఇపుడు ఈ పరాజయంవల్ల సర్వనాశనం సంభవించింది. ఫిలియాస్‌ఫాగ్ కర్తవ్యం ఆలోచించుకున్నాడు. చెయ్యవలసిన పని నిర్ణయించుకున్నాడు....

మరో గదిలో కూర్చున్న అయూదా కూడా పరిపరివిధాల ఆలోచిస్తోంది. మథనపడుతోంది. మాటల సంభ్రమంలో ఫిలియాస్‌ఫాగ్ నోట జారిన మాటలవల్ల అతనేదో ఒఘాయిత్యానికి వడిగట్టేలా ఉన్నాడని ఆమెకు తోచింది.

పరిస్థితులనుబట్టి ఒక్కొక్కసారి ఇంగ్లీషువాడు ఎంతటికైనా సాహసించగలడు. పాస్పొర్టుకు ఇది తెలుసు. తెలిసే, ఫాగ్‌కు తెలియకుండా అతనినో కంట కనిబెట్టి తిరగసాగాడు. ఇంటికి వచ్చీ రాగానే అతను చేసిన మొదటి పని మాత్రం తన గదిలోకి వెళ్ళి 80 రోజులనుంచి మండుతున్న గ్యాస్‌బర్నర్ ఆర్పడం. గుమ్మంలోని ఉత్తరాల పెట్టెలో గాస్ కంపెనీ బిల్లు ఉంది. అది చూసి పాస్పొర్టు గుండె చెరువైపోయింది. ఈ విధంగానైనా యజమానికి తనవల్ల ఖర్చు కొంత తగ్గించానని తృప్తిపడ్డాడు బర్నరు మూసేసి.

ఆ రాత్రి గడిచింది. ఎలా గడిచింది? ఫాగ్‌కు నిద్ర పట్టిందా? అయుదాకు మాత్రం ఒక్క క్షణం కూడా కన్ను మూత పడలేదు. పాస్పొర్టు కూడా తెల్లవార్లు మెలకువగానే ఉన్నాడు—యజమాని గుమ్మం దగ్గిర.

ఉదయం ఫాగ్ పాస్పార్టును పిలిచి అయూదాకు కాఫీ ఫలహారాలు ఆమె గదికే తీసుకువెళ్ళమన్నాడు. తనకు ఓ రొట్టెముక్క, వో కప్పు టీ చాలన్నాడు. చాలా పనులు చక్కబెట్టుకోవలసినందువల్ల ఈ పూటా, మధ్యాహ్నం భోజనం వేళ అయూదాకు తను కనబడడనీ, మన్నించగోరాడనీ చెప్పమన్నాడు. సాయంకాలం మాత్రం రెండు నిముషాలు మాట్లాడ్డానికి వస్తాడని చెప్పమన్నాడు.

ఆరోజు కార్యక్రమం తెలిసింది కాబట్టి ఆ ప్రకారం పనులు చేయడమే పాస్పార్టు వంతు. అలాకాదిలా అని యజమానికి చెప్పగల సాహసం లేదు. ఆయన వంక చూశాడు. ఎప్పటి మల్లేనే నిర్వికారంగా ఉంది ముఖం. కాని పాస్పార్టు కెందుకో భయం వేసింది. కంఠం బిగించుకుపోయింది. గుండె బరువెక్కింది. గది వదలి వెళ్ళడానికి మనసొప్పలేదు. ఈ దుస్థితికి కారణం తనే... తను గనక సకాలంలో ఫాగ్‌ను హెచ్చరించివుంటే ఆయన ఫిక్స్‌ను తన వెంట రానిచ్చేవాడుకాడు. వాడు రాకపోతే లివర్‌పూల్‌లో దిగాక.....

పాస్పార్టుకు దుఃఖం కట్టలు తెంచుకుంది.

"నన్ను తిట్టండి. దుమ్మెత్తిపొయ్యండి. చంపెయ్యండి. అంతటికీ నేనే కారణం" అన్నాడు ఉద్వేగంతో.

"ఎవ్వరిదీ తప్పుకాదు....వెళ్ళు" అన్నాడు ఫాగ్ ప్రశాంతంగా—నిర్వికారస్వరంతో.

పాస్పార్టు ఇవతలికివచ్చి అయూదా దగ్గరకు వెళ్ళి ఫాగ్ చెప్పమన్న విషయాలు తెలియజేశాడు.

"అమ్మా. ఆయన నా మాట పట్టించుకోరు. చెప్పే తాహతు లేదు నాకు. కాని మీరు కాస్త...."

"నామాట మటుకు వింటారంటావా? ఆయనది అలా ఒకరి మాట వినే తరహాకాదు. నువ్వు మాత్రం ఆయనను ఒక్క క్షణం కూడా వదిలిపెట్టకు. అయితే ఇవాళ సాయంకాలమే నాతో మాట్లాడతానన్నారు?"

"అవునమ్మా!..... మీ గురించి మాటాడ్డానికే అనుకుంటా. మీరు ఈ దేశంలో ఇబ్బంది లేకుండా కాలక్షేపం చెయ్యడాని కేదో ఏర్పాటు చేస్తారని నా ఊహ."

"సరేలే. చూదాం" అంది అయూదా నిట్టూర్చి.

ఆ రోజు—ఆదివారం—రోజంతా ఆ యిల్లు అలాగే సందడి లేకుండానే ఉంది. ఆ యింట్లో దిగిన ఇన్నేళ్ళ కీనాడు తొలిసారిగా ఫిలియాస్‌ఫాగ్ క్లబ్బుకు వెళ్ళడం మానుకున్నాడు. పార్లమెంట్ హౌస్ గడియారం పదకొండున్నరకి గంట కొట్టే సరికి, ఫాగ్ తన గదిలోనే కూర్చుని ఉన్నాడు.

అసలింక క్లబ్బుకు వెళ్ళవలసిన పనేముంది గనక? తన మిత్రులు ఇక తనకోసం ఎదురుచూస్తూ కూర్చోరు. ఫాగ్‌కు దురదృష్టం తెచ్చి పెట్టిన 21 వ తేదీ శనివారంనాడు సాయంత్రం, ఎనిమిది ముప్పావుకే క్లబ్బుతో ఋణం తీరిపోయింది. తను బ్యాంకుకు వెళ్ళి డబ్బు తెచ్చి వాళ్ళకి ఇవ్వవలసిన పని కూడా లేదు. ముందరే చెక్కు రాసిచ్చివేశాడు. అన్నవేళకి తను రాకపోతే వాళ్ళు ఆ చెక్కును బాంకుకుపంపి డబ్బు తీసేసుకుంటారు.

80 రోజులలో భూప్రదక్షిణం

గుమ్మం కదలవలసిన అవసరం లేదు కాబట్టి గుమ్మం కదలకుండానే కూర్చున్నాడు ఫాగ్. కూర్చుని తన కాగితాలుతీసి సరిజూసుకుని రాత కోతలలో మునిగిపోయాడు. పాస్పార్టు విధివిరామం లేకుండా పైకి కిందికి పరుగులు పెడుతూనే ఉన్నాడు పొద్దస్తమానం. ఏమన్నట్టు పైకి పరుగెడతాడు. యజమాని గది తలుపు దగ్గిర చెవిపెట్టి వింటాడు. తాళంచెవి చిల్లులోంచి చూస్తాడు. ఇదేం తప్పుకాదని సరిపెట్టుకుంటాడు. నాకు హక్కుంది

కారునడుపుతూ ఒక మనిషిపై పెట్టిన అమ్మాయి క్రిందికి దిగి ఆతనితో యిలా అంది.

"మీరు చాలా అజాగ్రత్తగా రోడ్డు మీద నడుస్తున్నారు. నేను చాలా జాగ్రత్తగా కారు నడుపుతాను. పది సంవత్సరాలనుండి కారు నడుపుతున్నాను."

"అబ్బే! మీ కేమీ దెబ్బ తగలలేదు లెండి. ఏదో కొదిగా గీసుకుంది. మరి నేను నలభై సంవత్సరాలనుండి రోడ్లపై నడుస్తున్నాను" అన్నాడతడు.

కె. వి. స్వామి (అనంతపురం)

అని నచ్చచెప్పుకుంటాడు. ఉండుండి ఉలికి పడతాడు ఏమి ఉపద్రవం జరుగుతుందోనని. ఉండుండి ఫిక్స్ జ్ఞాపకం వస్తాడు. ఫిక్స్‌మీద కోపం పోయింది పాస్పార్టుకు. పాపం అతనేం చేస్తాడు. అందరిలాగానే పొరబడ్డాడు. ఫాగ్ దొంగ అన్న అపోహతో వెంటాడాడు. అపోహకొద్దీనే, ఉద్యోగ ధర్మాన్నిబట్టి అరెస్టు చేశాడు. ఎటొచ్చి తనే..... తను ఎంత పని చేశాడు!......తనంత దౌర్భాగ్యుడు మరొకడుండడు ఈ భూప్రపంచంలో....నిట్టూర్చి పైకి కిందకీ మళ్ళీ పరుగెత్తేవాడు పాస్పార్టు. ఆ రోజంతా అలా కాలు గాలిన పిల్లిలా తిరుగుతునే ఉన్నాడు.

సాయంత్రం ఏడున్నరకి, ఫాగ్ అయూదాకు కబురంపి ఆమె గదికి వెళ్ళాడు.

గదిలోనే గడి పక్కగా అయుదా ఎదురుగా కూర్చున్నాడు. ఫిలియాస్‌ఫాగ్ ముఖంలో ఆందోళన గాని, బాధగాని, నిర్వేదంగాని ఏకోశానా కనబడలేదు. ఎప్పటిలాగానే స్థిమితంగా నిర్వికారంగా ఉంది. ఐదునిముషాలసేపు ఆ గదిలో మౌనం ప్రవర్తిల్లింది.

తరవాత ఫాగ్ కన్నులు కొంచెం పైకెత్తి మెల్లిగా అడిగాడు "అమ్మా, మిమ్మల్ని ఇలా ఇంగ్లాండు తీసుకువచ్చినందుకు నన్ను మన్నిస్తారా?"

"నేనా! మిమ్మల్నా!" అంది అయూదా, ఉద్వేగంతో. ఆమె గొంతు బిగించుకుపోయింది.

"దయచేసి, నేను చెప్పదలచుకొన్నది చెప్పనివ్వండి......ప్రమాదాస్పదమైన ఆ దేశంనుండి తప్పించి తీసుకు వెళ్ళిననాడు నేను ధనవంతుడిని. నా ఆస్తిలో కొంతభాగం మీ అధీనంలోవుంచి ఇబ్బంది లేకుండా చేదామనుకున్నాను అప్పట్లో. మీకు ఏ బాదరబందీ లేకుండా సుఖంగా కాలక్షేపం చేయడానికి వీలుగా ఉండేది. ఇప్పుడు నా ఆస్తి అంతా పోయింది."

"అవును. నాకు అంతా తెలుసు" అంది అయూదా తలవంచుకుని. ఒక్కక్షణంఆగి దీన మీన నేత్రాలు విప్పార్చి కృతజ్ఞతతో చూసి "ఇపుడు క్షమాపణ కోరడం నా వంతు. నన్ను మీరు క్షమించగలరా? మీవెంట ఇలా వచ్చి ఇబ్బంది పెట్టాను..... అసలు మీరింతగా నష్టపడడానికి నావల్ల జరిగిన ఆలస్యం కొంత దోహదం చేసివుంటుంది" అంది.

"మీరు ఇండియాలో ఉండడం అనేది అసాధ్యం అయిపోయింది. ఆ మూర్ఖపు జనం పాలబడకుండా ఉండాలంటే మిమ్మల్ని దేశాంతరం తీసుకురావడం తప్పనిసరి అయింది" అన్నాడు ఫాగ్.

"బాగుంది. ఘోరమైన చిత్రహింసనుండి మృత్యువునుండి నన్ను కాపాడింది చాలక, ఈ దేశం తీసుకువచ్చింది చాలక ఇపుడు నా బ్రతుకుతెరువుకు కూడా డబ్బు కేటాయించడం మీకు విధాయకమనుకుంటున్నారా?"

"అవును. కాని పరిస్థితులెదురు తిరిగాయి. అయినా నా దగ్గిర ఇంకా ఉన్న కొద్దిపాటి మీ పేరిట ఉంచడానికి అనుమతించమని కోరుతున్నాను"

"మీరో?.....మీరేం చేస్తారు. మీకెలాగ?"

"అమ్మా! నాకేమీ అవసరం ఉండదు"

"అదేమిటి. రేపటి సమస్యను ఎలా ఎదుర్కొంటారు?"

"నాకు ఉచితమైనవిధంగానే" అన్నాడు ఫాగ్.

"అవునులెండి.....మీవంటివారికి లేమి ఎన్నటికీ ప్రాప్తించదు. మీ స్నేహితులు—"

"నా కెవరూ స్నేహితులు లేరమ్మా"

"పోనీ బంధువులు"

"నా కిప్పుడెవరూ బంధువులు లేరు"

ఆయూదా తలవంచుకుంది. "నాకు నిజంగా మీమీద జాలి వేస్తోంది. ఒంటరితనం అంతా బాధాకరమైనదేదీలేదు. మీ బాధలు చెప్పుకుందికి, ఎవరూలేరా? మీ కష్టసుఖాలు పంచుకొనే వారొకరూలేరా?.....ఒక్క మనిషి తోడుఉంటే ఎంతటి దుఃఖాన్నైనా దిగమింగవచ్చునంటారు. ఎంతటి దైన్యాన్ని అయినా హాయిగా భరించవచ్చునంటారు...."

"అవును......అంటారు" అన్నాడు ఫాగ్.

అయూదా లేచి ఫాగ్ దగ్గరకు వచ్చింది. "మీకు సఖ్యం, బాంధవ్యం, ఒక్క మనిషిలోనే దొరికితే స్వీకరిస్తారా? నేను మీ సఖిగా, సతిగా మీ సుఖ దుఃఖాలు పంచుకుంటాను. నన్ను భార్యగా స్వీక రిస్తారా?" అంటూ చేయి అందించింది.

ఫిలియాస్‌ఫాగ్ లేచి నిలబడ్డాడు. అతని కళ్ళలో అపూర్వమైన విచిత్రమైన కాంతి తొణికిస లాడింది. పెదవులు వణికాయి. అయూదా కళ్ళు విప్పార్చి అతని వంక చూసింది. చిత్తశుద్ధి, సాను భూతి, అనురాగం, దృఢ సంకల్పం, సౌజన్యం, మార్దవం చిప్పిలుతున్న ఆ నేత్రద్వయం చూసి ఫాగ్ ఆశ్చర్యచకితుడయ్యాడు.

ఇంకో క్షణం తరువాత ఆమె చూపులు అత నిలో ప్రవేశించి సర్వత్రా వ్యాపించి అతన్ని ముగ్ధుణ్ణి చేసినయ్. ఆమె చూపుల మాధుర్యాన్ని ఇము డ్చుకోలేక, ఇంకో క్షణం చూస్తే అవి హృద యాంతరాంతరాలలోకి కూడా చొచ్చుకు పోయి సర్వాంతర్యాములైపోతాయేమో నన్నట్టు ఫిలియాస్‌ఫాగ్ కళ్ళు మూసుకు నిలబడిపోయాడు కొద్ది క్షణాలసేపు. తిరిగి కళ్ళు తెరవగానే, మంత్ర ముగ్ధుడైన అతని నోటివెంట ఈ మాటలు వెలు వడ్డాయి.

"అయూదా, నిన్ను ప్రేమిస్తున్నాను. ప్రపం చంలో అత్యంత పవిత్రాలైన వాటన్నిటి సాక్షిగా నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నేను నీ వాడిని. పూర్తిగా నీ వాడిని."

అయూదా ఆనందంతో నిశ్వసించింది. ఫిలి యాస్‌ఫాగ్ హస్తాన్ని తన హృదయాని కదుము కుంది.

ఫిలియాస్‌ఫాగ్ వెంటనే పాస్పార్తును పిలిచాడు. గదిలోకి వస్తూనే, చేతులు కలిపి పట్టుకుని మంచున్న జంటను చూశాడు. చూడగానే మంచి ఫ్రెంచి హృదయునికి కథ బోధపడింది. ఉత్తర క్షణంలో ఆనందంతో అతని వదనారవిందం విక సించింది. సూర్యబింబంలా ధగద్ధగాయమానంగా వెలిగింది.

మేరీ-కా-బోనే చర్చికివెళ్ళి రెవరెండ్ శామ్యూల్ విల్సన్ గారికి కబురు చెప్పడానికి వ్యవధిఉందా, పొద్దుపోయిందా అన్నాడు ఫాగ్.

"ఎంతమాట. కావలసినంత వ్యవధి" అన్నాడు పాస్పార్తు, ఆనందంతో ఉప్పొంగిపోతూ.


అప్పటికి ఎనిమిదిగంటల ఐదు నిముషా లైంది. "రేపుసోమవారం. రేపే ముహూర్తం పెట్టిస్తాను" అన్నాడు

"రేపు సోమవారంట. సరేనా?" అన్నాడు. ఫాగ్ అయూదాకేసి చూసి.

"అలాగే. రేపు సోమవారమే కానివ్వండి" అంది అయూదా.

పాస్పార్తూ ఎగిరి గంతువేసి పరుగెత్తాడు చర్చికి.

(పైవారం ముగింపు) ★



* కస్తూరి బ్రహ్మానందం *


ఒకానొక గ్రామంలో ధర్మరాజు అనే షావుకారు ఉండేవాడు. అతడు మిక్కిలి ధనవంతుడు. బమ్మిని తిమ్మిని, తిమ్మిని బమ్మిని చేసే డబ్బు గడించడంలో అందెవేసిన చెయ్యి. చీకటిబజారు వ్యాపారంతో కోటికి పడగెత్తిన మొనగాడు. పేరుకు ధర్మరాజేగాని నేతిబీరకాయలో ఎంత నెయ్యి వుంటుందో అతనిలో అంత ధర్మగుణం వుండేది. ఒకళ్ళకు పెట్టక పోయినా తనైనా కడుపునిండా తిని ఎరుగడు. మిరపకాల్చుకు తిని బ్రతికేవాడు. పొరుగూరు వెళ్ళినప్పుడు తప్పితే మిగతా రోజుల్లో చొక్కా కూడా తొడుక్కుని ఎరుగడు.

ఇల్లా వుండగా ఆ గ్రామంలో ఒకపర్యాయం ఒక హరిదాసు రామాయణం హరికథా కాలక్షేపం మొదలెట్టాడు. ఈ కార్యక్రమం ఆ వూళ్ళోని విఘ్నేశ్వరుని ఆలయం దగ్గిర పందిట్లో ఏర్పాటయింది. ఆ హరికథ వినడానికి జనం మాత్రం బాగానే వచ్చేవారు. కాని,

పాపం ఆ దాసుగారు ఏ ముహూర్తాన మొదలెట్టేడోగాని, కథ పూర్తయి పోవచ్చినా ఒక భక్తుడు కూడా ఒక రూపాయైనా చదివించిన పాపాన పోలేదు. అందువల్ల ఆ దాసుగారికి చాలా గాబరా ఎత్తింది. కథ యింక మూడురోజులలో అయి పోతుం దనగా ఆయన శ్రోతలందరికి చేతులు జోడించి "నాయనలారా! నేను బీద భాగవతారును. సంసారం పెద్దది. భగవన్నామ స్మరణ చేసుకుంటూ మీలాంటి భక్తులందరి కృపా విశే షంవల్లా ఎల్లాగో జీవయాత్ర సాగిస్తున్నాను. కనుక మీరంతా కనికరించి నా శ్రమకు ఫలితం కలగ జేస్తే ధన్యుణ్ణవుతాను, లేక పోతే నాబోటి దాసులకు యిక పారాగతం వుండదు." అని దీనంగా అర్థించాడు. కాని ఆయన ఆలాపన లేపీ ఆ పం దిట్లో కూర్చున్న వారి చెవిని సోకలేదు. దాసుగారికి నిరుత్సాహం ఎక్కువై పోయింది. దానితో కథ చెప్పడంలో కూడ సారం తగ్గిపోయింది. అయినా మరుసటిరోజున తిరిగి భక్తులందరిని ఉద్దేశించి "అయ్యా! మీలో ఎవ్వ రికీ యింతవరకు న మీద కటాక్షం కలిగినట్లులేదు. ఇదంతా నా దుర దృష్టం అనుకుంటాను. నా ప్రా ర్థన మన్నించి 'చంద్రునికో నూలు పోగు' లాగ మీ భక్తికొలది, శక్తి కొలది కైంకర్యం చదివించి నన్ను కృతార్థుణ్ణి చెయ్యండి" అంటూ ప్రాథేయపడ్డాడు. కాని ఏమీ ప్రయోజనం లేకపోయింది.

ఆఖరురోజున కడసారిగా ఆదాసు గారు జనం కేసి చూసి "అయ్యా లారా! ఈ నేళతో రామాయణం పూర్తయిపోతుంది. నెల రోజుల నుంచి నిద్రాహారాలు లేక శ్రమ పడ్డాను. కాని విధంచెడ్డా ఫలందక్క లేదు. ఇప్పటికైనా మీకు తోచింది ఆ భగవంతునిపేర సమర్పిస్తే కనీసం మద్దెల, ఫిడేలు, దాసుల ఖర్చయినా ఎత్తిపోతుంది. తరువాత 'నందో రాజా భవిష్యతి' అని నా పాట్లేవో నేను పడతాను" అని విన్నవించు కొన్నాడు. అయినా ఏమీ ఫలితం లేకపోయింది. వచ్చిన భక్తులంతా రోజూలాగే శ్రద్ధగా కథవిని యిళ్ళకు వెళ్ళిపోయారు.

ఇల్లాగే రోజూ కథ వినడానికి వచ్చేవారిలో షావుకారు ధర్మరాజు కూడా వుండేవాడు. ఎవరువచ్చి, ఎవరు మానేసినా అతడు మాత్రం క్రమం తప్పకుండా రోజూ వచ్చే వాడు. కైంకర్యం పళ్ళెంలో ఎప్పుడూ ఎర్రనిఏగాని కూడా వేసే వాడుకాదు. విన్నంతసేపూ శ్రద్ధగా కథ విని తరువాత దేవాలయం గోడకు జార్లపడి కునికిపాట్లు పాడే వాడు. ఆఖరురోజున వచ్చినజనంతో



పాటు హరిదాసు కూడా వెళ్ళి పోయినా షావుకారు మాత్రం గోడకు తాపడమయి అల్లాగే నిద్ర పోతున్నాడు. ఇంతలో ఆలయం లోంచి ఏవో మాటలులాగ విని పించేసరికి ఉలిక్కిపడి లేచాడు. అంతా నిశ్శబ్దంగా వుంది. హరికథ అయిపోయి అంతా వెళ్ళిపోయారని తెలుసుకొన్నాడు. గుళ్ళో ఏవో మాటలు వినిపిస్తున్నా యేమిటి చెప్మా అని అనుకొని తువ్వాలు దులుపుకొని తలుపుదగ్గరకు వెళ్ళి చెవిఒగ్గి వినడం మొదలెట్టాడు. అప్పుడు లోపలినుంచి రెండు ఆడ, మొగ స్వరాలు వినిపిస్తున్నాయి. మధ్యలో స్త్రీ యీవిధంగా అం టోంది. "స్వామీ! ఏమిటి అన్యా యం. పాపం ఆ భాగవతారు నెల రోజుల నుంచి గొంతు చించుకొని రామాయణం చెప్పాడే! వచ్చిన భక్తులంతా హాయిగా వినిపోయారే గాని ఎన్ని మొర లెత్తుకున్నా ఆయ నకు ఒక్క కాసు పైకం కూడా ముట్ట జెప్పారు కారు. మీ సమక్షంలోనే యింత అన్యాయం జరిగితే మీరు ఎల్లాగ చూసి ఊరుకోగల్గారు?" ఈ మాట వినగానే పురుష స్వరం ఈ విధంగా వినిపించింది. "అల్లాగా దేవీ! పొరబాటే జరిగింది. నిజంగా నేను యింతకాలం ఉపేక్ష చేసి పూరుకున్నాను. ఇప్పుడైనా మించిపోయింది లేదు. రేపు ఉద యం దాసు స్నానం చేసి యీ గుళ్ళోకి వచ్చినప్పుడు ఆయనకు రెండువేల రూపాయలు ఇవ్వదల్చు కున్నాను." ఈ మాటల ధోరణిని బట్టి లోపల విఘ్నేశ్వరుడు, ఆయన భార్య, దాసు విషయమై మాట్లాడు కొంటున్నారని షావుకారు గ్రహిం చాడు. ఆ హరిదాసుకు రెండువేల రూపాయలు ఇవ్వదల్చుకొన్నానని విఘ్నేశ్వరు డన్నమాట వినగానే అతనిలో దురాశ ఒక్కసారి పెల్లుబి కింది. ఎల్లాగైనా ఆ హరిదాసుని బుట్టలో పెట్టి చాకచక్యంతో అందులో సగంవాటా కొట్టెయ్యక పోతే తన ప్రయోజకత్వం ఎందు కనుకున్నాడు. అదివరకెంతమందినో కంగు తినిపించిన తనకు ఆహరిదాసు ఓ లెక్కా అనుకొన్నాడు. ఎల్లా గైనా ఈ రాత్రికి రాత్రే యీ వ్యవ హారం ఫైసలుచెయ్యాలని నిశ్చయిం చుకొని తిన్నగా హరిదాసుగారి బసకు చేరుకున్నాడు. ఆయన్ని సమీపించి "అయ్యా! నేనీవూళ్ళో కొంచెంపేరున్న షావుకారును. పేరు ధర్మరాజు. ఇంతకాలంగా మీ హరి కథ విని పరమానందపడ్డాను. కాని యీ మధ్యవచ్చిన కొన్ని చిక్కులు వల్ల మీకేమీ సహాయం చెయ్య లేక పోయినాను. అయితే ఇప్పుడు పరిస్థితులు కొంత బాగానే ఉన్నాయి

గనుక, నానంత పంకోలది యీ వెయ్యిరూపాయలు ఆ భగవంతుని పేర మీకు సమర్పించుకొంటున్నాను. స్వీకరించండి. అయితే దీనికో చిన్నిమరతు పెడుతున్నందుకు మరేమీ అనుకోవద్దు. రేపు ప్రొద్దున్న మీకో లాభం కలగబోతున్నట్లుగా విన్నాను. దయయుంచి అదెంతయినప్పటికీ నాకిప్పించాలి." అన్నాడు. ఆ మాటకు హరిదాసు ఆశ్చర్యంగా చూస్తూ "నాకేమిటి? లాభమేమిటి? మీరనేమాటేమిటో నాకర్థంకావడంలేదు. సరిగ్గా చెప్పండి." అన్నారు. దానిమీదట షావుకారు "ఏదయితే మీకెందుకు? మొత్తంమీద రేపు మీకు కొంత లాభంరావడం ఖాయం. ఆ లాభాన్ని నాకిప్పించే వుద్దేశం మీకుంటే మాట్లాడకుండా ఈ వెయ్యిరూపాయలు పుచ్చుకొండి." అన్నాడు. షావుకారు మాటల్లో అంత నమ్మకం లేకపోయినా, అయాచితంగా ఒక్కసారిగా వెయ్యిరూపాయలు వస్తూన్నందుకు దాసు మెత్తపడక తప్పింది కాదు. ఒక వేళ నిజంగానే తనకు లాభం అంటూ వస్తే తనజీవితంలో అంతకంటె ఎక్కువ దొరుకుతుందా అనుకొన్నాడు. చివరకు 'సరే' అని ఆ వెయ్యిరూపాయలు పుచ్చుకొని ధర్మరాజుని ఇంటికి పంపించివేశాడు. తనపథకం అంత చక్కగా పారినందుకు, ఎల్లాగైనా నికరంగా వెయ్యిరూపాయలు తనకు లాభిస్తున్నందుకు షావుకారు మనస్సులో చాలా పొంగిపోయాడు.

మరునాడు హరిదాసు నదినుంచి స్నానంచేసి గుళ్ళోకి వచ్చే వేళ చూసుకొని షావుకారు అక్కడే ఒక చోట పొంచి కూర్చుని సమయం కోసం ఎదురుచూస్తున్నాడు. విఘ్నేశ్వరుడు తను వాగ్దానంచేసిన రెండు వేల రూపాయలు దాసుకివ్వగానే రాత్రి చేసుకొన్న ఒప్పందం ప్రకారం అప్పటికప్పుడే వాటిని స్వాధీనం చేసుకుందామనుకొన్నాడు. కొంతసేపటికి హరిదాసు నదినుంచి వచ్చి అలవాటుప్రకారం దేవుడికి దణ్ణం పెట్టుకొని మామూలుగానే తన బసకు వెళ్ళిపోయాడు. అంతకన్నా విశేషం ఏమీ జరగలేదు. ఇదంతా చూసేసరికి షావుకారుకు తంద రెత్తింది. ఆ సమయంలో రెండు వేలరూపాయలు యిస్తానన్న విఘ్నేశ్వరుడు చివరకు ఆ దాసుని ఊరికే పంపించగానే అతన గుండెల్లో రాయి పడింది. అనవసరంగా తొందరపడి చేతిని వెయ్యిరూపాయలు జార

విడచుకొన్నందుకు చచ్చినంత బాధ పడ్డాడు. "దేవుడే ఇంత పచ్చిమోసం చేస్తాడా?" అని పళ్ళుకొరుకుతూ ద్వారంవద్దరకు వెళ్ళి నిలబడ్డాడు. అప్పుడు లోపలనుంచి మళ్ళీ సంభాషణలు వినిపిస్తున్నాయి. విఘ్నేశ్వరునితో ఆయనభార్య ఇల్లా అంటోంది. "ప్రభూ! ఈ ఉదయం హరిదాసు ఇక్కడకు వచ్చినప్పుడు అయనకు రెండువేల రూపాయలిస్తానని రాత్రి నాకు మాట యిచ్చారు గదా! చివరికిల్లాగ వాగ్దానభంగం చేశారేమి?" అని అడిగేసరికి, గణపతి సమాధాన మిస్తూ "అల్లా తొందరపడతావేం దేవీ? ఇప్పటికి ఎల్లాగో వెయ్యిరూపాయలిచ్చాను గదా! మిగతా వెయ్యి కూడా ఎల్లాగో సర్దుబాటుచేసి యిస్తాను." అన్నాడు. ఈ మాట వినేసరికి షావు

కారు ధర్మరాజుకి ఆ పాదమస్తక భగభగ మండిపోయింది. వెంట వెర్రి ఆవేశంతో భడాలున తలుపుల తన్ని లోపలకు ప్రవేశించి "ఏమిటీ ఇప్పుడు కూసిన కూత మళ్ళీ కుయ్యి నా కష్టార్జితం వెయ్యిరూపాయల నేను దాసుకిస్తే అది నువ్వు ఇచ్చానంటావా? ఈ మాట అ డానికి నీకు ఎన్ని వేల గుండెలున్నా యయ్యా?" అంటూ బలం కొ స్వామిపొట్టమీద తన్నాడు వెంటనే అతనికాలు వినాయకు బొజ్జులో దూరిపోయింది. అది బయ టకు లాక్కుందామని నానా యా నలు పడ్డాడు. కాని అంతకంతక కాలు నలిగినలిగి నల్లేరుకాడ అయి పోతోందేగాని, బయటకు మాత్ర రాలేదు. ఇంక బాధ భరించలే గొంతెత్తి "బాబోయ్! రక్షించండి! అంటూ గావుకేక పెట్టాడు. ఈ గో విని చుట్టుప్రక్కలవారు, గ్రామ వాసులు పరుగుపరుగునవచ్చి అత స్థితి చూసి ఆశ్చర్యపోయారు. జరిగిన సంగతంతా అడిగి తెలిసికొన్నారు. "శికీశాస్తి జరగవలసిందే" నని మనసులో అనుకొ పైకి "అయ్యా! ధర్మరాజుగారూ! మీరు దేవునిపట్ల, హరిదాసుపట్ల చాలా తప్పిదం చేశారు. ఇప్పటి కైనా చేసినతప్పు ఒప్పుకొని, రెండు చెంపలూ వాయించుకొని మిగతా వెయ్యిరూపాయలు కూడా దాసు గారికిచ్చుకుంటానని దణ్ణం పెట్టు కోండి. లేకపోతే మీకాలు ఊడి రాదు" అన్నారు. అప్పుడు షావు కారు రెండుచేతులూ జోడించి వారు చెప్పినట్లుగానే మొక్కు కున్నాడు. వెంటనే కాలు ఊడి వచ్చింది. అన్నమాట ప్రకారం హరిదాసును ఇంటికి తీసుకు వెళ్ళి మిగతా సంచిరూపాయలుకూడా సమర్పించుకున్నాడు. ★

నిత్యయాత్రలో...

(29-వ పేజీ తరువాయి)

మొదటినుంచీ నువ్వింతే. అందర్నీ నమ్మేస్తావు. ఆ మేనేజరును లెంపకాయ కొట్టి, వాడికి కాగితం మీద 'ఎపొలజీ' రాసిస్తావా! ఏమైనా ఆలోచించి చేసిన పనేనా అది?" అన్నాడు.

రాజారావ్, "ఏం చెయ్యనురా బ్రదర్! ఆఫీసులో అంతా ఎపొలజీ యిమ్మని బలవంతం చేశారు. ఏదో కాగితంముక్కమీద రెండక్షరాలు గోకేస్తే సరిపోతుంది కదా అని రాసిచ్చాను. వాడు ఇలా మోసం చేస్తా డనుకోలేదురా!"

సత్యం, "ఆ కాగితం లేకుండా చేసేస్తే ఏ గొడవా వుండదురా."

రాజారావు "లాభంలేదురా. మేనేజరు ఆ కాగితాన్ని, కడుపున పుట్టిన బిడ్డని తల్లి ఎంత జాగ్రత్తగా చూసుకుంటుందో అంత జాగ్రత్తగా చూసుకుంటున్నాడటరా."

పతి, "హెడ్డాఫీసుకు ఇంకా రిపోర్టు పంపలేదా?" అని అడిగాడు.

సత్యం, "లేదురా. రేపు హెడ్డాఫీసునుంచి ఒక పెద్ద ఆఫీసరు వస్తున్నాడు. ఈ ఫైలు వాడి ముందు పెట్టి వాడిచేత 'డిస్మిసల్' ఆర్డరు వేయిద్దామని చూస్తున్నాడు."

రాజారావు చటుక్కున ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా, "ఒరే అన్నట్టు మల్హోత్రా ప్రోగ్రాం కాన్సిలయిందిరా. సాయంకాలం టెలిగ్రాం వచ్చింది. అది నేను జేబులో పెట్టేసుకుని, మేనేజరుతో చెప్పడం మర్చిపోయాను."

సత్యం, పతి ఒక్కసారి "ఆ" అన్నారు.

రాజారావు జేబులోంచి టెలిగ్రాం కాగితం తీసి "ఇదిగోరా!" అని వాళ్లిద్దరికీ చూపించాడు. అందులో మల్హోత్రా ప్రోగ్రాము కాన్సిల్ చేసుకొని, తిన్నగా కలకత్తా వెళ్లిపోతున్నట్టుంది.

సత్యం, "చంపేశావురా. అసలే మేనేజరు నీమీద మండిపడిపోతున్నాడు. ఇలాంటప్పుడు ఇంత ముఖ్యమైన కాగితం నువ్వు జేబులో పెట్టుకుని మర్చిపోయావని తెలుస్తే మరీ అగ్గి పిడుగైపోతాడు."

రాజారావు బాగా నిరుత్సాహపడిపోయి 'ఒరేయ్! మన రోజులు బొత్తిగా బాగాలేవురా. ఉద్యోగం వూడటం ఖాయం—కానీ, ఏం చేస్తాం?"

సత్యం నిరుత్సాహపడిపోయిన స్నేహితుడికి కొంచెం ధైర్యం కలిగిద్దామని "పరవాలేదురా. నువ్వు ప్రొద్దున్నే లేచి వెళ్లి ఆయన్ని ఇంటి దగ్గర దర్శనం చేసుకుని ఈ కాగితం సమర్పించు. కొంచెం వినయ విధేయతలు ప్రదర్శిస్తే ఏమైనా లాభించవచ్చు" అన్నాడు.

రాజారావు "ఒరేయ్, ఉద్యోగం పోతే పోనీ, వాడికి తగిన శాస్తి చెయ్యాలి గాని, వాడికి లొంగిపోకూడదు" అన్నాడు పతివైపు చూస్తూ.

పతి, "అల్లాగయితే అసలు టెలిగ్రాం వచ్చినట్లే వాడితో యిప్పుడు చెప్పకు. తరువాత ఎప్పుడైనా ఆ విషయంగురించి ప్రస్తావన వస్తే చూసుకోవచ్చు."

రాజారావు తన శత్రువుమీద ఏదోవిధంగా పగతీర్చుకుంటున్నట్లు చిరునవ్వు నవ్వుతూ, "అంతేరా. టెలిగ్రాం సంగతి వాడితో చెప్పను. రేపంతా వాడు పడే గాభరా, మల్హోత్రా ఎప్పుడు వస్తాడో అని పొందే ఆత్రుతా, కంగారు చూసి మనంఆనందించవచ్చు" అన్నాడు. సత్యం ఏమీఅనలేదు.

పతి, "అసలీ మల్హోత్రా ఎవడు?"

సత్యం, "మా బ్రాంచెస్ అన్నీ కంట్రోలు చేసే ఆఫీసరురా. రెండువేలకు పైగా జీతం ఉంటుంది. కారూ, బంగళా అన్నీ కంపెనీ యిస్తుంది. బ్రహ్మ తన ప్రక్కన సరస్వతిని కూచోబెట్టుకుని సరససల్లాపా లాడుతున్న సమయంలో సృష్టించిన వ్యక్తుల్లో ఒకడు."

రాజారావు, "బాగుంది. మనల్నెప్పుడు సృష్టించా డంటావు?"

"తెలుస్తూనే వుందికదరా. ఏ రాక్షసులొచ్చి

ఒకాయన బండెడు పాత జోళ్లు బాగుచేయిస్తున్నాడు. అప్పుడు అతని మిత్రుడొకడు అతనితో యిలా అన్నాడు.

మిత్రుడు:- అదేమిటండోయ్! అన్ని పాత చెప్పు లెక్కడ సంపాదించారు.

ఆయన:-నిన్న నాటకం వేశాంకదండీ. అప్పుడు ప్రేక్షక సమూహంనుండి ఈ కానుకలు స్టేజిమీద కురిశాయి. వీటితో షాపు పెట్టాలను కొంటున్నాను.

టి. భాస్కరరావు (కాకినాడ)

దేవతల్ని హింసించినప్పుడో, లేక సరస్వతి అతని మీద అలిగి పెడమొగం పెట్టినప్పుడో, లేక నారదుడు వచ్చి ఆస్తిలో తన వాటా పంచెయ్యమని అడిగినప్పుడో, విసుగుతో, చిరాకుతో, కోపంతో, మనలాంటి దరిద్రుల్ని సృష్టించి ఉంటాడు."

పతి, నవ్వుతూ, "అది సరేలే, అసలీ మల్హోత్రా ఎలా ఉంటాడు? వయస్సెంత? ఎటువంటి తత్వంగల మనిషి?—అని."

"వాడి నెవరూ ఇంతవరకూ చూడలేదు. వయస్సు మనలాగే ముప్పై ఉండొచ్చు. కంపెనీలో సంవత్సరం క్రిందే చేరాడు—'కవెనెంటెడ్ రాంకు' లో. ఫారిన్ వెళ్లి ట్రైనింగు అయి వచ్చాడు. చార్జి తీసుకుని మూడునెల లవుతుంది. ఇదే అతని మొదటి 'విజిట్'. ఇంతకు తప్ప మనకేం తెలియదు."

"అయితే మల్హోత్రాని ఆఫీసులో ఎవరూ చూడలే దంటావు."

"లేదు.

"ఒరేయ్ పతీ! నీకు పెద్దపెద్ద వాళ్లతో స్నేహం ఉందికదా, అవసరమైతే మల్హోత్రాకి ఎవరిచేతనయినా రికమెండు చెయ్యించాలిరా" అన్నాడు రాజారావు.

"తప్పకుండా నీ ఉద్యోగానికి నా ప్రాణం అడ్డు" అన్నాడు పతి.

సత్యం, పతి, రాజారావూ తెల్లవార్లూ కబుర్లు చెప్పుకుంటూ, కాలం గడిపారు. ప్రొద్దున్నే కాఫీ త్రాగి, పతి స్నేహితు లిద్దరి దగ్గరా వీడ్కోలు తీసుకుని వెళ్లిపోయాడు.

స్నేహితు డున్నంతసేపూ రాజారావు మనస్సు హుషారుగా ఉంది. అతను వెళ్లిపోయిం దగ్గర్నుంచి రాజారావుకి దిగులు ప్రారంభమైంది. తన ఉద్యోగం అతిప్రమాద పరిస్థితుల్లో ఉంది. తొమ్మిదిన్నరకు భోంచేస్తూ భార్యా, బిడ్డలవైపు చూస్తుంటే అతనికి దుఃఖం పొంగుకొచ్చింది. ఎలాగో ఆపుకొని, ఆఫీసుకు వెళ్లిపోయాడు.

మేనేజరు లక్ష్మీకాంత్, పదిగంటలకల్లా, నీటైన సూటు వేసుకుని, ఆఫీసంతా పరిశుభ్రంగా ఉందా, లేదా అని పరీక్ష చేసి తన గదిలోకి వెళ్లిపోయాడు. మేరీ, పసుపు పచ్చటి సిల్కు గౌనులో తళతళ మెరిసిపోతూ వెళ్లి తన సీటులో కూర్చొంది. ఆఫీసులో అందరూ తమ తమ పనుల్లో నిమగ్నులయ్యారు.

పదకొండు గంటలకి రోడ్డుమీద కారు 'హారను' విన్పించింది.

మేనేజరు తన సీటులోంచి గబగబా లేచి, కారులో వచ్చింది మల్హోత్రా అని వూహించి, అతనికి స్వాగత మివ్వడానికి వెళ్లాడు. కారులోంచి ట్వీడ్ సూటూ, సిల్కు టై, కళ్లకు గాగుల్సూ, ఫెల్టుహేట్‌తో ఒక వ్యక్తి అచ్చు దొరగారిలా ఉన్నాయన—దిగాడు. మేనేజరును చూసి, 'నువ్వేనా ఇక్కడి మేనేజరువి?" అని అడిగాడు.

"చిత్తం" అంటూ, మేనేజరు, దొరగార్ని తన గదిలోకి తీసుకు వెళ్లాడు.

దొరగారు, ఆఫీసులోకి ప్రవేశిస్తూ—చుట్టూ చూసి" ఆఫీసుయొక్క 'అపియరెన్సు' ఏమీ బాగాలేదు." అన్నారు.

అసలే లక్ష్మీకాంత్‌కి పై ఆఫీసర్లంటే భయం. దానికి తోడు తను బ్రాంచి మేనేజరవటం కొత్త— ఇది మొదటిసారి 'ఇన్‌స్పెక్షన్.' వస్తూనే దొరగారు ఆఫీసు 'అపియరెన్సు' బాగా లేదన్నారు. దాంతో అతనికి తల తిరిగినంత పనైంది. ఎలాగో ధైర్యం చిక్కబట్టుకొని "నేను వచ్చిన తరువాత చాలా ఇంప్రూవ్ చేశాను సార్. అసలు అంతకుముందు బొత్తిగా బాగుండేది కాదు" అన్నాడు.

దొరగారు అతనివేపు తీక్షణంగా ఒక నిముషం చూసి—అధికార స్వరంతో "ఇంకా ఇంప్రూవ్ చెయ్యాలి" అని అన్నారు.

లక్ష్మీకాంత్ "చిత్తం, సార్" అన్నాడు. ఇంకా వినయం చూపిస్తూ.

దొరగారు, మార్కెట్ గురించీ, బిజినెస్ గురించీ అనేక ప్రశ్నలు వేశారు. లక్ష్మీకాంత్ తడుముకోకుండా జవాబిచ్చాడు. తరువాత ఆఫీసు

నిత్యయాత్రలో...

విషయాల గురించి అడిగారు.

"ఆఫీసులో పని బాగా సాగిపోతోందా ?"

"సార్, స్టాఫంతా మంచివాళ్లే కాని—ఒకే ఒక వ్యక్తి—చాలా అవిధేయతతో ప్రవర్తిస్తున్నాడు" అని లక్ష్మీకాంత్, రాజారావుమీద రిపోర్టు ఉన్న ఫైలు దొరగారి కిచ్చాడు.

దొరగా రదంతాచదివి, రాజారావునుపిలవమన్నారు.

ప్యూను వెళ్లి రాజారావును పిల్చుకొచ్చాడు. రాజారావు దొరగార్ని చూసి నమస్కరించి, చేతులు కట్టుకొని నిలబడ్డాడు.

దొరగా రతన్నొకసారి క్రింద నుంచి మీదకి చూసి, రాజారావు రాసిచ్చిన 'ఎపాలజీ లెటరు' ఫైల్లోంచి తీసి రాజారావు చేతి కిచ్చాడు. మేనేజరు రాజారావుమీద రాసిన రిపోర్టు మేనేజరు చేతి కిచ్చారు. "ఇద్దరూ మీ కాగితాల్ని చింపెయ్యండి" అన్నారు, అధికార స్వరంతో.

రాజారావు తన కాగితం చింపేసి ముక్కలు కూడా దొరక్కుండా బయట పారేశాడు. లక్ష్మీకాంత్, ఏమీ అనలేక తెల్లబోయి, మెల్లిగా తన రిపోర్టుచింపేసి వేస్టుపేపరు బాస్కెట్‌లోపారేసాడు.

దొరగారు ఆఫీసులో డిసిప్లిన్ గురించి, సహకారత్వాన్నిగురించి మాట్లాడారు: ఆఫీసు స్టాఫంతా అన్నదమ్ముల్లా ఉండాలన్నారు. రాజారావును ఇకనుంచి ఇలాటిపన్లు చెయ్యవద్దని హెచ్చరిస్తూ అతని సీట్లోకి వెళ్లిపొమ్మన్నారు.

రాజారావు వెళ్లిపోయాక దొరగారు వాచీ చూసుకుని, ఏదో జ్ఞాపకం వచ్చినవారిలా "అరే చాలా టయి మయిందే! నేను వెళ్లొస్తాను" అని బయటకు కారు దగ్గరకు వెళ్లారు. మేనేజరు కూడా ఆయన్ని సాగనంపడానికి వెళ్లాడు. దొరగారు కారెక్కుతూ కూడా మేనేజరుకు, స్టాఫ్‌ని అన్నదమ్ముల్లా చూసుకోమనిసలహాయిచ్చారు.

కారు స్టార్టయ్యింది. దొరగారు కారులోంచి బయట ద్వారం దగ్గర నుల్చునివున్న లక్ష్మీకాంత్ తో "అన్నట్టు మర్చిపోయాను—ఇదిగో నా విజిటింగ్ కార్డు. వస్తాను. మర్చిపోకండి" అని ఒక చిన్న కార్డు లక్ష్మీకాంత్ చేతిలో పెట్టారు. కారు కదిలింది.

మేనేజరు లక్ష్మీకాంత్ చేతిలో ఉన్న విజిటింగ్ కార్డు చూశాడు. 'ఎం. ఎల్. పతి'. మోనోయాక్టరు. మద్రాసు" అని ఉంది. "ఆ!" అని తలెత్తి చూసేసరికి కారు వెళ్లిపోయింది. కారు దుమ్ము కొంచెం లక్ష్మీకాంత్ కళ్లల్లో పడింది.

సాయంత్రం రాజారావు, పతిని తెగపొగిడి తన ఉద్యోగం నిలబెట్టినందుకూ, మేనేజరుకు తగిన శాస్తి చేసినందుకు కృతజ్ఞత చెప్పుకున్నాడు. సత్యం "మా మేనేజరు చాలా తెలివైనవా డను కున్నాను. నువ్వు వాణ్ణి బాగా బుట్టలో వేశావురా" అన్నాడు.

సమాధానంగా పతి "కళారాధన చేస్తూ, పొట్ట చేత్తో పట్టుకుని వూరూరా తిరిగే మాలాటి నిత్యయాత్రికులకు తెలిసినట్లు, ప్రపంచంలోని కష్టసుఖాలు, మాయామర్మాలూ, ఆఫీసుల్లో జీవిత మంతా గడిపే మీ మేనేజరులాంటి వ్యక్తులకెలా తెలుస్తుందిరా ?" అన్నాడు. ★

అరుణరాగం

(25-వ పేజీ తరువాయి)

పదిలంగా తల పక్కకితిప్పి ఆమెకేసి చూచాడు. ఆమె కళ్ళద్దాల్లో లాంగ్ షాట్‌లో తన ప్రతి బింబం కనిపించడమేతప్ప ఆమె ఎటుకేసి చూస్తోందో తెలిసిచావదుగదా! ఖర్మరా నాయనా! పెదాలు మాటనీయదుగదా చిరునవ్వుని!

చిన్నగా దగ్గి తనలోఉన్న మర్యాదనీ, మార్ధ వాన్నీ కూడదీసికున్నాడు. ఏమని పలుకరించడ మబ్బా! బెడిసికొడితే డేంజరుగదా! నాలుక డబుల్ గొట్టిలా తడారిపోతూందేం?

'శ్రీమతే రామానుజాయనమః' తన భయానికి తోడు ఈయనొచ్చాడు. శివలింగాకారంలో బట్ట తలా, గొంగళీపురుగుమార్కు మీసాలూ, పట్టె నామాలూ, చత్వారంకళ్ళజోడూ, గొడుగూ, ఆయుర్వేదవైద్యరత్న ఆచార్యులవారు ప్రవేశం. ఆయన నిష్క్రమించేదాకా అమ్మాయి ప్రాబ్మేఖం చేస్తుంది. ఆయనకీ సౌందర్యారాధన తెలుసల్లే వుంది పాపం. కదలడుగదా స్థాణువులా. ఉన్న ఫళంగా ఆయన్ని మింగేద్దామా అనుకుని పోనీ పాపం ఆయనేంచేశాడు అని కోపాన్ని మింగేసి బస్సు వచ్చేవరకూ ఆయనతో ఏదేనా బాతాఖానీ వేసుకుంటే మంచిదనుకున్నాడు.

"ఆచార్యులవారూ! మీ తిరు దవాఖానా ఎక్కడ పెట్టారండీ ఇప్పుడు?" నాలుక చివరిదాకా వచ్చిన ప్రశ్నని మళ్ళీ వెనక్కి నెట్టాడు—అదో బోరింగ్ పని. మాటాడితే పురాణం చెప్పేరకం.

8 వ నంబరు బస్సొచ్చింది. లేడిపిల్లలా ఛంగున దాన్లోకి దూరిపోయింది. ఆ పరిసరాల్లోని వెలుగంతా ఆమెవెంటే పోయినట్లుంది.

*　　　*　　　*

ఈ పద్ధతిలో ఎన్నిరోజులు గడపడమబ్బా! నాన్నగారేమో సాక్షాత్తూ సోమపానం సామగానం కాలంనాటి మనిషి. పెద్దాళ్ళు అనుమతుల్లేకపోతే ప్రేమా పెళ్ళీ అంతా హుళ్ళి—ఇంతకూ ఆమె యెవరు? ఎక్కడుంటుంది? ఏంచేస్తుంది? వుమన్స్ కాలేజీలో చదువుతోందిట. అయినా తానిల్లా పిల్లాటప్పాగా ప్రేమించేశాడేమిటీ? ఆమె తనని ప్రేమిస్తోందో లేదో తెలిస్తే బావుణ్ను! డిటెక్టు చేయాలి!

"భగవాన్! ఈ కథ ట్రాజడీ కాకపోవుగాక!" అని దేవుడికి నమస్కరించి డ్రాయరుసొరుగులోంచి కాగితాలూ కలం తీసికున్నాడు సుబ్బారావు. గబగబా రాసేస్తున్నాడు. పేజీలు నిండుతున్నాయి. కెరజాలు ముఖాన్ని కప్పుతున్నా, చెమటలు కారిపోతున్నా, బయట కూరగాయలబండీవాడు అరుస్తున్నా ఏమీపట్టకుండా ఏకదీక్షగా కలం నడిపించాడు.

భావసమాధిలోంచి మేల్కొని "హమ్మయ్య" అంటూ నిట్టూర్పు విడిచి, ముఖాన్ని తుడిచి, కాగితాల్ని మడిచి, కవర్లోపెట్టి, ఎడ్రస్ రాసేడు.

"సుబ్బరాయా! ఇక ప్రాసీడవు. జలనిధులింకనీ, సూర్యుడు పశ్చిమాన ఉదయించనీ, ఇంతెందుకు? ప్రపంచం తల్లక్రిందులవనీ వెళ్ళు! ఆమె ఇల్లెక్కడో కనుక్కునిరా! భూయాచ్ఛుభం!" అంటూ ఆశీర్వదించుకుని, బయలుదేరి, వడివడిగా నడుస్తూ, రెన్నో మేడలు గడిచి, కారులబారినుంచి తప్పించుకుని రిక్షాలనుంచి రక్షించుకుని, ఎర్రడబ్బాలో కవరు పడేసి వుస్లీబావుడీ బస్సుస్టాపు చేరుకుని "హా భగవంతుడా! ఒక్క చిన్నదాని చిరునవ్వుకోసం ఎన్ని చిక్కులు పెడుతున్నావయ్యా. నీకు ఇంకా యిలు కొట్టా" అని చింతిస్తూండే లోపల "ఏయ్ మిస్టర్! తప్పుకో" అంటూ ఓ సైకిలువాడు బెల్లు వాయించగా ఆ ప్రక్కనుండి వెళ్తున్న ఇద్దరు మలబారు ఏనుగుగున్నల్లాంటి పడుచుపిల్లలు ముసిముసినవ్వులు నవ్వారు.

గంధర్వులలోకంలో బంధువుల్ని కలుసుకుని భువికి జారివస్తున్న భూలోకాప్సరోంగనలా ఒయ్యారంగా బస్సు పై అంతస్థుమీంచి ఒక్కొక్కమెట్టే దిగుతూవున్న 'సులోచన్ని' చూడగానే యథాపూర్వంగా రౌవులుతప్పుతున్న గుండెను చేత్తో అదిమి పట్టుకున్నాడు సుబ్బారావు.

ఆమె ముందు నడుస్తోంది. ఊర్ధ్వలోకాన్నీ పాతాళాన్నీ మధ్యమధ్య పరామర్శిస్తూ నాలుగు గజాలు ఎడంగా తానూ నడుస్తున్నాడు. ఆవేశం హఠాత్తుగా వెనుదిరిగి చూడగానే గభాల్ని పక్కనున్న కిళ్ళీకొట్టువాడికి అణా యిచ్చాడు 'మీఠా' అంటూ.

ఎదురుగుండా ఆకాశమంతా జేగురురంగుని పులుముకుంది. మసీదు గోపురంపై పక్షులు రొద చేస్తున్నాయి. హోటల్లో ఆకాశవాణి కోకిలతా గొంతుతో పాట పాడుతోంది. 'ప్రేమిస్తే భయ మెందుకురా నాగమ్మా! దొంగతనంచేస్తే భయ పడాలిగాని" అని రాగంతో అనురాగం ప్రబోధిస్తోంది.

"ఒరేయ్ సుబ్బారావు! తప్పు నీది కాదులే. నీ హృదయాన్ని ఆమె దోచుకుంది. నీవు ఆమె హృదయాన్ని దొంగిలించిన నేరం ఋజువైననాడు భయ పడుదువుగాని—ఇప్పుడు దర్జాగా నడు" ధైర్యం చెప్పుకున్నాడు.

ఆమె ఒయ్యారంగా నడుస్తోంది. క్రింది పెదవి నొక్కిపట్టి ఠీవిగా తానూ నడుస్తూ వున్నాడు.

ఈ ప్రేమ అనే పదార్థం ఎక్కడ పుట్టింది బాబూ — పట్టుకుందంటే ఓపట్టాన వదలదు.



హలో శాంతా! నీకోసమే వళ్ళంతా కళ్ళుచేసుకొని చూస్తున్నా!
తోలేటి కైవల్యనాథ్ (బందరు)

అరుణరాగం

పురాణాల్లోని అజన్మబ్రహ్మచారులు దీని నుండి ఎట్లా తప్పించుకొనిరోక్కొ?

"నీ ఆలోచనకి ఫుల్‌స్టాప్ పెట్టి లోచనాలకి పనిచెప్పు. 'సులోచని' ఏ ఇంట్లోకి వెళ్ళగలదో చూడు" హెచ్చరిక.

"నాయనా! అయినా ఆమె ఇల్లు నీకెందుకు? కావాలంటే నీ సోది చెప్పుకోవడానికి లక్షణంగా బస్సు స్టాపు లేదూ?"

"నీకు తెలీదు. అలా కుదర్దులే"

శంకరంగాడి పెలవులై పోవొచ్చాయి. చెప్పకున్నా ఇదంతా పసికట్టగలడేమో అసాధ్యుడు.

"సుబ్బరాయా! చూడు చూడు! ఆ మేడిచెట్టు కాడి మే! దానో కే వెళ్ళిందామె" ర కో!

సుబ్బారావు వార పత్రిక తీసుకున్నాడు. ఆతురతగా పేజీలు తిరగేశాడు. తన "నల్ల కళ్ళజోడు" కథ! మురిసిపోయాడు—

కోపేజీ తిప్పాడు. "గళ్ళ బుష్‌షర్టు" కథ!! హఠాత్తుగా అదరిపడి మేజామీది కూజాలోని తాజా మంచినీళ్ళు ఓగ్లాసెడు పట్టించి, తాపీగా కూర్చుండి చకచకా చదివేసి

"హారా! మాటలురావో, మౌనవ్రతమో అనుకున్న మగువతెగువ! తన బుష్‌షర్టు దులిపేసిందిగా, కేవలం కలంతో! పువ్వుల్లాంటి పెదవుల్లో ఇన్ని నవ్వులు దాచుకుందేం?" అనుకున్నాడు.

ఓ చుక్కలాటి అమ్మాయి, ఓ చక్కని అబ్బాయిని వలచి, అతను వేసికున్న గళ్ళ బుష్‌షర్టు రాజీయిజానికి సంకేతమేమో అని తలచి, వరుగెత్తే ఊహల్ని వెనక్కి పిలచి, మనస్సును సందేహతమస్సులు కలచివేయగా డైలమాలోపడే రసవత్తరఘట్టాన్ని కథగా మలచింది.

ఏమి యా శైలి? ఏమి యా ఇతివృత్తం?

"అరుణ"ట! ఎంచక్కని పేరు.

"అబ్బ! సుబ్బరాయా! నీ రొట్టె నేతిలోపడిందిరా"

ఛటాలుమని తన గళ్ళబుష్‌షర్టు విడిచి, దండెం మీదకు రువ్వి, పెట్టె తెరచి 'ఛీ! తనకీ గళ్ళ గుడ్డల మోజేమిటబ్బా!' అని తిట్టుకుని, ఎట్టకేలకు అట్టడుగునవున్న ఆపద్బాంధవి తెల్లచొక్కానితీసి వేసుకుని, తెల్లప్యాంటులో టక్‌చేసి, ఇక ఛస్తే గళ్ళవి కొనగూడదని ఒట్టేసుకుని, ఇక బయల్దేరుదామా అనుకున్న శుభఘడియలోనే పెట్టే బెడ్డింగూ, అరటిగెలతోసహా శకునపక్షిలా శంకరం ఊడిపడ్డాడు.

"గూడ్! సుబ్బారావు! ఈవేళ ఏదో ఘనకార్యం చేయబోతున్నావల్లేవుంది. వెళ్ళిరా! ఇష్టకామ్యార్థసిద్ధిరస్తు! ప్రపంచంలో ఎనిమిదో వింత పుడ్తుందని నే ననుమానిస్తూనే వున్నాను. నేనా? నామాటకేంలే? 5 గంటల ప్యాసెంజరులోదిగి, కాలేజీకివెళ్ళి, నేరుగా అక్కణ్ణుంచి......" సాగదీస్తున్నాడు శంకరం.

"శంకరం! నీ వాగుడు చాలించి ఆ ఫ్లాస్కులో కాఫీ వుందిగానీ త్రాగెయ్. నే నిప్పుడే వస్తాను" అని చరచరా వెళ్ళిపోయాడు సుబ్బారావు.

గుడ్లప్పగించి చూస్తున్న శంకరానికి చేతిలో బరువుక్రిందపెట్టాలని తోచింది కొంతసేపట్లో.

"ఏమిటబ్బా! సుబ్బారావువాలకం మారింది" అని ఓ పోజిచ్చుకుని ఆశ్చర్యపడిపోయాడు శంకరం.

* *

తలుపుతట్టి భయంభయంగ చూస్తూ నుంచున్నాడు సుబ్బారావు.

"నరుడా! సందేహమెందుకు?" అన్నట్టుగా, పరిహసించాడు మేడిచెట్టుమీద కిచకిచమంటూ ఒక వానరుడు.

"మిత్రమా! నీకున్న స్వేచ్ఛ మాకు లేదుగదా?" అని వాపోయాడు సుబ్బారావు. తలుపులు తెరచుకో సుబ్బారావుకళ్ళు జిగేల్‌మన్నాయి. బోతె శ్చర్యపడ్డాడు. ఆనందం సగనళ్ళు త్రొక్కింది. వాలుగన్నులా? హరిణలోచనాలా?

"ఓహో! మీరా! దయచేయండి" అని చిరుసిగ్గుతో ఆహ్వానించి "మీపేరు సుబ్బారావుగారనుకుంటాను?" అని ప్రశ్నించింది అరుణ. చందనం బొమ్మకి ప్రాణం మొచ్చిందా? కోకిల పాడుతూందా వీణ పలుకుతూందా? అన్న భ్రాంతిలో తెల్లబోయాడు సుబ్బారావు.

"అలా చూస్తారేం? మీరు కథలో వ్రాసినట్టు నేను మూగదాన్నీ, గుడ్డిదాన్నీ కాలేదనా?" అని నవ్వి "నుంచుండిపోయారేం? లోపలకు రండి. మీలాంటి రచయిత కావాలంటే దొరుకుతాడా" అని దారితీసింది లోనికి. సుబ్బారావు సిగ్గుపడిపోయాడు. స్మృతిలోనికొచ్చి ఆమెననుసరించాడు.

పూజాగృహంలో ఓ పిలకజుట్టూ, గంధం బొట్టూవృద్ధుడు తుంగచాపమీద పడుకుని కునుకుతీస్తున్నాడు—

కక్ష్యాంతరములు గడచి, పెరట్లో మల్లె పందిరి క్రిందగల మడతకుర్చీలవద్ద ఆగి "కూర్చోండి— ఇప్పుడే వస్తా"నంటూ తుర్రుమంది—

"సుబ్బా! నీవు మూగవై నిక్షేపంలాంటి అరుణని మూగదాన్ని చేశావుకదా! నీకు కళ్ళులేక ఆమెను గుడ్డిగా చిత్రించావుగదా! శంకరంగాడు ఊరికే అన్నాడా నీకళ్ళను డాక్టరుపరీక్ష చేయించుకొమ్మని"

ఒయ్యారంగా కాఫీ కప్పులు బల్లమీద పెడుతూ "స్వీకరించండి" అంది.

"నిజం చెప్పమంటారా అరుణగారూ" అన్నాడు సుబ్బారావు.

"నాకు తెలుసు సుబ్బారావుగారూ! నాపేరు ఉత్తి అరుణే. 'గారు' లేదు. మీరు చెప్పబోయేది ఇంతదూరం కాఫీకోసం రాలేదని—అంతేనా? ఈవేళ గళ్ళ బుష్‌షర్టు వేసికోకపోవడమే దానికి ఋజువు—ముందు కాఫీ తీసికోండి" అంది ఓరచూపులో చిరునవ్వు మేళవించి—

పశ్చిమాకాశం అరుణరాగంతో నిండిపోయింది సుబ్బారావుహృదయంలా — తడి ఆరిపోయిన గొంతును తీయని కాఫీతో నింపేశాడు సుబ్బారావు.

★

మేము. ప్రతి నమస్కారం చేసి—కుర్చీలు చూపించా రాయన మాకు.

"మీరు మా దగ్గరకు వచ్చి మా అమ్మాయిని మీ అబ్బాయికి చేసుకోండి" అని అడగవలసింది పోయి—మావాడు చేసిన పొరబాటుకు మేమే—మీ దగ్గరకు రావలసి వచ్చింది" అంటూ కూర్చున్నారు విశ్వనాథంగారు.

"ఏం చేశాడు మీవాడు ? పొరబాటేమిటి ? నాకు అర్థం కావటంలేదు—తిన్నగా చెప్పండి!" అన్నారాయన అయోమయంగా.

"ఇది చూస్తే అంతా మీకే తెలుస్తుంది! మీ అమ్మాయి నాకు వ్రాసిన ఉత్తర మిది" అంటూ కోటు జేబులోంచి ఒక కవరు తీసి ఇంజనీరుగార్కి అందించారు విశ్వనాథంగారు. ఆయన అది చదువుతున్నంతసేపూ ఆయన ముఖ కవళికల్ని గమనిస్తూ కూర్చున్నాను నేను. పూర్తిగా చదివే అప్పటికి ఆయన ముఖం నల్లబడింది. చేతి రుమాలుతో చెమట తుడుచుకున్నాడు ఆయన!

"ఇంతకీ మీ అబ్బాయి ఎక్కడున్నాడు ?" అని అడగల్గా డెలాగో.

"అదేనండీ ! నాలుగు రోజుల క్రితం కాలేజి డిబేట్‌లో వివాహం గురించి మాట్లాడి మీచేత మెప్పు ప్రయిజు పొందాడు". "అన్నట్లు అతని ఫొటో ఒకటి నాదగ్గరే ఉంది"...అంటూ నా పర్సు నుంచి రామం ఫొటో ఒకటి తీసి యిచ్చాను.

(౪౮-వ పేజీ తరువాయి)

ఫొటోలో రామాన్ని సులువుగానే ఆనవాలు పట్టా రాయన.

"జరిగిపోయిందేదో జరిగిపోయింది. విశ్వనాథం గారూ, మీరూ కూడా పరువు ప్రతిష్ఠలు గడించి పెద్దమనుషులుగా చలామణి అవుతున్నారు. ఇంతవరకూ గుట్టుగా సాగినదాన్ని ఇప్పుడు మాత్రం రట్టు కెందుకు ఈడ్చుకోవాలి ? ఏదో పెద్దలు మీరిద్దరూ ఒక రాజీకి వచ్చి—వాళ్లిద్దరకూ ఆ మూడుముళ్లూ వేయిస్తే బాగుంటుంది". లోపల ఒకమూల భయంతో నరాలన్నీ బిగుసుకు పోతున్నా — ధైర్యంచేసి అనగలిగాను. చిన్నవా ణ్ణయినా నా సలహా—వాళ్లిద్దరికీ నచ్చింది.

అంతలోనే పైనుంచి పుస్తకాలు తీసుకుని కాలేజికి వెళ్లే ప్రయత్నంలో క్రిందకు దిగుతున్న సుగుణను పిలిచారు ఇంజనీరుగారు. "ఏమమ్మా ? నీకు ఇతన్ని పెళ్లి చేసుకోవటం ఇష్టమేగా" అని సూటిగా ప్రశ్నించారు...ఉత్తరం గొడవ ఎక్కడ వస్తుందో అని బిగుసుకుపోయాను నేను. వాకిట్లో తలుపు దగ్గర నుంచుని అంతా వింటున్న రామం—సుగుణకు కనబడేలా వచ్చి "నీకు పుణ్యముంటుంది ఒప్పుకోవూ" అన్నట్లు దీనంగా చూసి ఒక నమస్కారం పెట్టాడు. సుగుణకు నవ్వూ, సిగ్గూ ముంచుకొచ్చాయి. "మీ ఇష్టమే నా యిష్టం" అంటూ—గబగబా వెళ్లిపోయి తనకోసం రెడీగా ఉన్న కారులో కూర్చుంది. అక్కడే నిలబడి కొంగ జపం చేస్తున్న రామం నాకు కృతజ్ఞతతో గుడ్‌బై చెప్పి—అదే కారులో వాడూ ఎక్కేసరికి నాకు ఆశ్చర్య మేసింది.

* * *

ఈ సంఘటన జరిగిన రెండు నెలలకు—ఇంజనీరుగారి కనిష్ఠ పుత్రిక సుగుణకు రామంతో వివాహం సలక్షణంగా జరిగిపోయింది. ఆ సందర్భంలో మా మిత్రులందరకూ టీపార్టీ యిస్తూ—రామం—నన్ను మెచ్చుకుని—నావల్లనే తనకు—తావలచిన కన్యతో వివాహం అయినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. నేను వాడి కృతజ్ఞతకు సమాధానం చెబుతూ—ఆనాడు నేను సుగుణ రాసినట్లుగా—ఒక లెటర్ వ్రాసి విశ్వనాథంగార్కి పోస్టు చేసిన దగ్గర నుంచి జరిగినదంతా చెప్పాను! అంతా విని "సుగుణ హేండ్ రయిటింగ్ నీ కెలా తెలుసు ?" అని ప్రశ్నించాడు అవధాని.

"డిబేట్‌లో సుగుణ కూడా పేరిచ్చింది. ఆ పేరు ప్రక్కన సుగుణ సంతకం పెట్టింది. ఆ సంతకంలోని అక్షరాల పొందికను చూసి అనుకరించాను. దేవుని దయవల్లా—రామం చేసుకున్న అదృష్టంవల్లా—నా ప్రయత్నం ఫలించింది. మొత్తానికి హంసగమనను వివాహం చేసుకున్న రామాన్ని అభినందిస్తున్నాను" అంటూ రామం దగ్గర సెలవు తీసుకుని బయట పడ్డాను మిత్రద్వయంతో! ★

కుదిరిన పెళ్లి

(19-వ పేజీ తరువాయి)

...తిబొమ్మల్లా చూస్తూ నిలబడిపోయారు.

"రాధా" గట్టిగా అరిచాడు సూర్యనారాయణ.

"నాకీపెళ్ళి యిష్టంలేదు నాన్నా" అంది ...చ్చి ...ంగా.

సూర్యనారాయణలో ఉద్రేకం పొంగుకొచ్చింది. ...బగబా రాధదగ్గరకు వెళ్ళి చెంప ఛెళ్ళుమనిపిం...డు.

ఈ దృశ్యం చూసిన రమణ, శివంలు ఎగిరి వక్క...ంతులో వీధిలోపడ్డారు.

రాధకళ్ళవెంట కన్నీళ్ళు ముత్యాల్లా రాలిపోతు...న్నాయి. చేత్తో చెంప అదిమిపట్టుకుని "ఏమైనా ...నాకీపెళ్ళి యిష్టంలేదు నాన్నా!" అంది గద్గది...ంగా.

సూర్యనారాయణగారు మళ్ళీ చెయ్యెత్తారు.

ఆ చెయ్యి ఆమెచెంపని చేరకముందే గోపాలం ...రుగెత్తుకువచ్చి పట్టుకున్నాడు.

రాధ వక్క ఉదుటున లోపలికి వెళ్ళిపోయింది. ...ందరమ్మ ఈ ప్రపంచంతో సంబంధం లేనట్లు ...చేతనంగా వుండిపోయింది.

గోపాలం "ఏమిటి బావా! చిన్నపిల్ల ఏదో తొందర...డి అంటేమాత్రం చెయ్యిచేసుకుంటారా !" ...అంటూ సావిట్లోకి త్రోసుకొచ్చాడు.

మందరమ్మగారు అప్పటికి తేరుకుని గదిలోకి వెళ్ళింది.

"ఏదో బావగారూ! అమ్మాయి చిన్నతనంవల్ల అంటోంది. ఇంకా పెళ్ళి ఎనిమిదిరోజు లుందిగా ! నెమ్మదిగా చెప్పిచూడండి. మేం వస్తాం" అన్నాడు శివరామయ్య.

"అక్కర్లేదు బావగారూ! దాని విషయం ఏదో యిప్పుడే తేల్చేస్తాను" అంటూ సూర్యనారాయణగారు రాధ గది గుమ్మంవైపు నడిచారు. గోపాలం గూడా బావగార్ననుసరించాడు.

"అవునమ్మా! మామయ్యని చేసుకుంటే మాత్రమేం? వాళ్ళు చదువుకున్నారన్నమాటే గాని వాళ్ళలో మానవత్వం వకింతైనావుందా! సంతలోవున్న పశువుకన్నా హీనంగా చూశారే ! వాళ్ళిష్టమైన ప్రశ్నల కన్నిటికీ నేను సమాధానాలు చెప్పానే, మరి నా ప్రశ్నలకి వాళ్ళు జవాబు చెప్పగలరా! అదే నేనడిగితే ఏమయ్యేది? అన్నింటికీ నేను తలూపాలనే పద్ధతేవుంటే నన్నింతవరకూ ఎందుకు చదివించారు? నాలో విజ్ఞానాన్ని ఎందుకు పెంపొందించారు? అదీగాక వాళ్ళకీ మామయ్యకీ వున్న తేడా అల్లా చదువులోనేగదా! అయినా చదువు విషయంలో నాకులేని పట్టింపు మీకెందుకు ? మనసులు కలవని మనుష్యులతో జీవితం గడపడం కంటే చావటం మేలు. అదే నా కోరిక."

ఈ మాటలు విన్న రాధతండ్రి అప్రయత్నంగా గోపాలాన్ని చూశాడు. గోపాలం తలవంచుకున్నాడు.

పైపంచతో ఆనందభాష్పాలు తుడుచుకుంటూ వీధి వసారాలోకి వచ్చిన సూర్యనారాయణగార్ని చూసి "ఏం బావగారూ అమ్మాయి ఒప్పుకుందా!" ఆదుర్దాగా ప్రశ్నించాడు శివరామయ్య. పదివేలు ఎక్కడపోతాయోనన్న ఖంగారు స్ఫురిస్తోంది ఆ మాటల్లో!

"ఆ!" అన్నాడు సూర్యనారాయణ.

"అయితే ముహూర్తంవేళకి తరలివస్తాం" అన్నాడు.


"అందరూ వద్దు బావగారూ! మీ రొక్కరూ వచ్చి మదర్పిత చందనతాంబూలం స్వీకరించండి. ఈలోగా మీకొక క్రొత్త శుభలేఖపంపుతాం" అన్నాడు.

శివరామయ్య అంతా గ్రహించి "వస్తా" అంటూ వీధి గుమ్మంవైపు నడిచాడు.

"ఉంటాం బావగారూ!" అన్నాడు సూర్యనారాయణగారు వీధిలోకివచ్చి సాగనంపుతూ. ★



భరణీవారి 'బ [illegible]' విజయలక్ష్మి.



విజయావారి "జగదేకవీరునికథ"లో బాల, విజయలక్ష్మి, సరోజాదేవి, కమలకుమారి.

'ఒక నిర్మాత'కు మరొక మాజీనిర్మాత జవాబు

మునిపల్లెరాజు

"ఒక నిర్మాత"గారి వ్యాసం చదివిన సినిమా వ్యాపారస్థులకు యీ క్రింది విషయాలు తప్పక స్ఫురించి ఉండాలి:

1. నిర్మాతగా వారి అనుభవం బహు స్వల్పమైనది—అనగా "ఒక్క" చిత్రం తాలూకుది.

2. ఒకచిత్రానికి వారు ఎంత చిన్నపెట్టుబడి పెట్టినా, వారి "వ్యాపార దక్షత"గల దృష్టిలో 13 లేక 14 లక్షలు వస్తేగాని లాభం లేదనుకుని దాన్నే ధృవపరుస్తున్న—వారి—'జాదరి' అంచనా.

3. 1931 నుండీ వారు సేకరించిన చిత్రాల రాబడులకూ, విజయపరిస్థితులకూ లేనిపోని అవినాభావసంబంధం కల్పించటం.

4. నాటికి తాంబైదాకా—మూడవనాటికే తిరిగివచ్చిన జానపద, పౌరాణికచిత్రాల ప్రసక్తేన బొత్తుగా లేకపోవటం.

5. విజయవంతమై అటు సాంఘిక ప్రయోజనాన్ని, ఇటు వినోదసంబరాన్ని ఘనంగా సాధించి, లాభాలుతెచ్చిన సాంఘికచిత్రాలను గురించి పూర్తిగా మౌనం వహించటం.

6. సినిమాకు సాంఘికప్రయోజనం అనవసరం అన్నవారి అపోహ—"విమర్శకుల" "పెద్దల" అపోహగా ఆపాదించటం.

7. సినిమావ్యాపారస్థుడికి 13 లేక 14 లక్షలకు పైన లాభాలు సంపాదించటం తప్పితే—యితర బాధ్యతలు లేవని మర్మంగా నొక్కి వక్కాణించటం.

8. తెలుగువాళ్ళకు — ప్రస్తుతానికి — భవిష్యత్తులో గూడా—కళాత్మకమైన చిత్రాలు చూచే సామర్థ్యం అబ్బదని ఘనంగా చెప్పటం.

9. పల్లెటూళ్ళనుంచే సినిమాలకు వచ్చే డబ్బంతా వస్తున్నదనుకోవటం.

10. "అసలు—సినిమా ప్రభావం ఫాషన్ను, చమత్కారాలవంటి సరదా విషయాలమీదే ఉంటుందితప్ప నీతులమీద అట్టే ఉండదు" అంటంతో—చిత్రాల్లో ఫాషన్లకూ (వాటితోపాటు జోకరు హాస్యానికి) లేకపోతే నీతులకూ తప్ప వేరే విజ్ఞానం—వినోదం ఉంటానికి వీలుండదనే అమాయికత్వం ప్రదర్శించటం.

అయితే—వారు ఎంత గొప్ప సదుద్దేశంతో వ్రాసి ఉన్నా—ఆ వ్యాసమంతా ఒక నిరాశావాది పశ్చాత్తాపంగా ఉంది అంతమాత్రంతో పోకుండా; చాలా "గడుసు"తనమైన అభిప్రాయాలతో నిండి ఉంది.

గత 20 సంవత్సరాలనుండీ నేను సినిమా పరిశ్రమను చాలా సన్నిహితంగా గమనిస్తున్నాను. నేనూ కొద్ది పెట్టుబడిపెట్టి నష్టపోయాను. కాని రానురాను "మన ప్రేక్షకులకు ఈనాడు ఇంతకన్నా గొప్పచిత్రాలు తీయ నవసరం ఉన్నదనే అభిప్రాయం దృఢమౌతున్నది నాకు.

వారు తమ అభిప్రాయాల్ని ఎంత క్లిష్టంగా కట్టుదిట్టంగా వ్రాసినా—(అడిగేవారికి చెప్పేవారు లోకువ అన్న సామెతప్రకారం)—సమాధానం చాట భారతం అవుతుంది. నేను బొంబాయిలోనూ, పూనాలోనూ, మద్రాసులోనూ — ఫిలింనిర్మాణంలోని లోతుపాతుల్ని దగ్గర ఉండి చూచాను. నా అనుభవాల్ని వారికి సమాధానంగా విన్నవిస్తాను, విమర్శకుణ్ణిగానే కాకుండా, పెట్టుబడి పెట్టిన్న వ్యక్తిగా.

1. ఈ నిరాశ కంతకూ ఒక్కటే కారణం. ఇట్టే వచ్చి, అటు కళను, ఇటు నిర్మాణవ్యాపారాన్ని పూర్తిగా గ్రహించకుండానే—ఎవరో మిత్రుల సలహాలతో—గెట్—రిచ్—క్విక్—మనస్తత్వంతో—ఈ వ్యాపారంలో దిగి, కొద్దో గొప్పో సంపాదించిపోదామనుకున్నవాళ్ళవల్లనే — యీపరిశ్రమ దుర్గతి — తగ్గటంలేదు.

2. 4—5 లక్షల్తో ఉత్తమచిత్రం తీయవచ్చు—ఘనంగా ఖర్చుపెడితే. అసలంత ఖర్చు తెలుగుదేశం వంటి చిన్న ప్రదేశానికి ఎందుకు ఖర్చుచెయ్యాలి? నూటికి నూరు లాభం రావాలనుకోవటం, రాకపోతే పరిశ్రమనూ, ప్రేక్షకుల తెలివితక్కువతనాన్నీ తిట్టటం — సద్వ్యాపారలక్షణమా? నల్లబజారులో తప్పితే ఏ వ్యాపారంలో నూటికి నూరు లాభంవస్తుంది? ఖర్చులు పోను—నూటికి ఐదు లేక ఆరు శాతంకన్నా మిన్నగా లాభం రావాలని ఆశించటం "దోపిడి" అవుతుంది



శ్రీ గాయత్రీ ఫిలిమ్స్‌వారి "శ్రీకృష్ణలీల"లో శ్రీ యస్. ఆర్.



"జగదేకవీరునికథ"లో కమలకుమారి.

మరొక నిర్మాత...

గాని వ్యాపారం కాదు. పైగా దేశద్రోహం గూడా. నాలుగుకాలాలపాటు ఈవ్యాపారంలో ఉండ దలుచుకున్నవా రెవరూ యీ అంచనాలు వెయ్య లేరు.

3. 1931—1961 అంకెలు—అంకెలేగాని నిజాలు కావు. చిత్రం మంచి వ్యాపారం చెయ్య గలగటానికి అసలు కారణాలు కొన్ని ఉండనే ఉంటై: ఉదా : ఇతర చిత్రాల పోటీ ఆనాటికి లేకపోవడం, డిస్ట్రిబ్యూటర్లూ, ఎగ్జిబిటర్లూ మోసం చెయ్యకుండా అమ్మిన టిక్కెట్లూ, ఆడిన రోజులూ అన్నీ లెక్కలో చేర్చటం మొదలైనవి. ఇంకా—పబ్లిసిటీ, విడుదల కాలం (ఋతువు) —వగైరా వగైరా. అసలు కథమాటేమిటి ?

4. "కాకరకాయ"నే కథగాఅనుకొనేవాళ్లు తెలుగువాళ్ళు అయితే—పొదిలోకి రాకుండా వారం పదిరోజుల్లోనే, పోయినదారినే తిరిగివచ్చిన జానపద పౌరాణిక చిత్రాల మాటేమిటి ? ఇవి ఆ కోవలో నూటికి తొంభై ఉన్నయ్యే ? మరి వ్యాపారదక్షత కలిగివుండీ, తెలుగు ప్రేక్షకుల "కుసంస్కారాన్ని" గుర్తించివుండీ ఏరి కోరి అనుభవ సహితంగా తీసిన చిత్రాలే గదా అవి గూడా ! దీని కేమంటారు ?

5. వాహినీవారి మొదటి సాంఘిక చిత్రాల్ని 1931 నుంచీ సేకరించినవారి జాబితాలో ఎందుకు చేర్చలేదు ? అవి సాధించిన విజయం అసామాన్య మైనది కాదా ? దేవదాసు, సంసారం మొదలగు చిత్రాలమాట ఎత్తనే లేదేం ?

6. సినిమాకు సాంఘిక ప్రయోజనం లేదనటం అరాజకవాదం కాదా ? మన పిల్లలూ, యువతీ యువకులూ తప్పుడు మార్గాన పడకుండా చూడటం పెద్దల ధర్మం కాదా ? మరి జూదరి కొంపలకు, ఇతర సాంఘికద్రోహుల స్నేహా లకు పోవద్దని మనబిడ్డల్ని ఎందుకు వారిస్తున్నాం? డబ్బు సంపాదనే ప్రాముఖ్యంగా వి వ్యాపారం ఎట్లాచేసినా — అది నీతి, వ్యాపారస్తుడి హక్కు — అనటం, సంఘ, దేశ—మానవతా ద్రోహం కాదా ? అని చెప్పబోయినవారిని "పెద్దలు" అని అవహేళన చేయబోవటం సబబా ? మానవుడు సంఘజీవియా ? లేక ఆటవిక నాగరీకతకు జారుతున్న సంస్కారహీనుడా అన్న ప్రశ్న ఉదయించదా ?

7. సినిమావ్యాపారి లాభం సంపాదించే హక్కు కోరుకుంటే — అబ్బాయ్—నీ యితర బాధ్యతల్ని మర్చిపోకు అని చెప్పే హక్కు ప్రజలకూ, ప్రభుత్వానికీ, చట్టాలకు మాత్రం లేదా ?

8. ఏనాటికన్నా గూడా మించి ఈనాడే, యిప్పుడే తెలుగుదేశంలో ఉత్తమ, కళాత్మక చిత్రాలకు బ్రహ్మాండమైన అస్కారం ఉంది. లక్షలసంఖ్యలో విద్యార్థులు, విద్యాధికులు, వేన వేల గ్రామాల్లో రాజకీయచైతన్యం, ప్రణాళికలు అమలు జరుగుతున్న గ్రామసీమల్లో అభ్యుదయ, కళాత్మక పోకడలు వీటన్నింటినీ వాటి



"కత్తిపట్టిన రైతు" లో రాజసులోచన, పద్మిని.

అంతేనాల్లో చేర్చారా ? పరిశ్రమలు నెలకొల్పిన కొద్దీ ఫ్యూడల్ తత్వానికి స్వస్తి, కొత్త సాంఘిక ప్రయోజనాలకు ముక్తి ఉండదా ?

9. తెలుగు సినిమాల లాభ, నష్ట లెక్కలు తెల్లవాళ్ళుగాదు నిర్ణయించేది; తెలుగునాట చిన్న బస్తీలు. వాటిలో చేరుతున్న కుళ్ళును సేకరించటానికి కొంతైనా చిత్రాలు దోహదం చెయ్యలేవా ?

10. ఈ పాపన్నా, జోకరు హాస్యాలూ సినిమా అయితే—అచ్చగా వాటితోనే చిత్రం నింపి వేసి చూడగూడదా? మళ్ళీ సంగీతం, డాన్సులూ, కథా ఎందుకూ ? కథలేని సినిమాలవల్లే గదా నిర్మాతలు అయోమయంలో కొట్టుకొంటున్నది ?

సినిమా ప్రభావం — కొంతవరకు — హాస్యంవల్ల కావచ్చు—అది మంచిజాతి లక్షణం (నవ్వటం).

పాపన్నగూడా కావచ్చు. అది భవిష్యత్తు మీద నమ్మకముండీ, జీవితగమనాన్ని ప్రయోజనకరంగా తిప్పుకోవాలని చూసే — కష్టజీవులు తెలుగువాళ్ల హక్కుగూడా.

కాని—ఉద్రేకపరులూ, అన్యాయాల్ని సహించలేని తెలుగుజాతిని ఉద్రూత లాగించేది ఉద్విగ్నమైన కథ. మేల్కొలిపే సంగీతం. 1931—61 అంకెలు మరొకసారి, ఇంకొక కోణం నుంచి చూస్తే వారికే తేటతెల్లమవుతుంది ఈ సువర్ణ సత్యం.

సినిమా పరిశ్రమలో నిరాశావాదానికీ, ప్రస్తుత చిత్రాల అవకతవక ఇమిటేషను పోకడలకూ అవినాభావసంబంధం ఉంది. అంకెల్తో కాదు, దీని అంతు తేల్చుకోవాల్సింది. వినయంతో, అహంభావరహితంగా నేర్చుకోవలసిన సత్యాలివి.

తెలుగు సినిమాలకు నికరమైన లాభాలూ, జాతీయ, అంతర్జాతీయ గుర్తింపూ రావాలంటే నా ఉద్దేశంలో, అనుభవంలో యివిగో—నిరాడంబరమైన సూచనలు:

1. కథకులు "గాని"—డైరెక్టర్లూ, ప్రొడ్యూసర్లు కథజోలికి పోకుండా ఉండాలి. రచయితను "చిత్రీకరించటం" మరిచిపోయి, తను చిత్రీకరణను రచయితమీద ప్రయోగించి కథ వ్రాయమనటం అన్ని అనర్థాలకు పెద్దన్న.

2. నిర్మాణవ్యయాన్ని తగ్గించాలి.

3. కొత్తవీ, ధైర్యవంతమైనవీ కథలు కావాలి. వాటిని చిత్రీకరించగల దర్శకులన్నూ, చీకటిలోనుంచి వెలుగుకు తియ్యాలి.

4. నిర్మాణ వ్యయం తగ్గించాలి అంటే కొత్త నటీనటులు, కొత్త రచయితలూ, టెక్నీషియన్లూ—ఏదో "అదృష్టం" కొద్దీ, "బంధుత్వం" కొద్దీ "కులప్రాబల్యం" బట్టీ గాకుండా వాళ్ళ స్వశక్తితో యీ పరిశ్రమలో ప్రవేశించగలిగిన 'నాడు' మన 'నాటు' చిత్రాలకు గూడా 'సీటు' ఉంటుంది. జూదరివ్యాపారం వెనుకంజ వేస్తుంది.

తన ఉపన్యాసాలు వ్రాసి పెట్టే ఒకరచయితతో నిర్మాత ఇలాఅన్నాడు, 'ఇకపైన నా ఉపన్యాసాలలో నాకు అర్థం కాని మాటలు మాత్రం వాడకు !'



"జగదేకవీరుని కథ"లో రామారావు, సరోజాదేవి.

చిత్ర సమీక్ష :

మానవత్వంలో మరొక బాట

"ది అన్ ఫర్గివెన్"

అనురాగం, వాత్సల్యం, అభిమానం, ప్రేమ — పేరేదైనా కానీయండి—ఈశక్తి అంతఃకరణానికి సంబంధించింది. హృదయపు పొరలతెరలమాటున దాగిన ఈ అదృశ్యశక్తి, సాహచర్యంలో, సాన్నిహిత్యంలో ప్రదీప్తమవుతుంది. సాన్నిహిత్యం లేకపోతే ముసుగుధరించిన ముద్దుగుమ్మమాదిరి హృదయాంతఃపురకోణాల్లో ఎక్కడో ఓ మూలగా నిలిచివుంటుంది. ఈ శక్తిని దేశ, భాషా, వర్ణవివక్షతలు ఏవీ అడ్డుకోలేవు. నేను, నావారు అనే రెండుపదాల్లోనే ఈ అతీంద్రియశక్తి ఆటలాడుతుంటుంది—ఈ సత్యాన్ని నిరూపిస్తూ, అమెరికాలోని ఒక కుటుంబగాథను జేమ్సుహిల్ సినిమాస్కోప్‌వర్ణచిత్రంగా నిర్మించారు. మద్రాసులో విడుదలకు ముందు ఈ చిత్రాన్ని సఫైర్‌లో పత్రికేయులకు ప్రదర్శించారు.

అమెరికాలో నివాసం ఏర్పరచుకొన్న ఒక **కుటుంబగాథ :** అది జకరీ కుటుంబం. బెన్ జకరీ, కాష్ జకరీ, రాచెల్, వారి తల్లి, ఒక సేవకుడు—వీరే ఆ కుటుంబ మొత్తం సభ్యులు. ప్రశాంతవాతావరణంలో జీవించే ఈ కుటుంబంలో కలతలు—ఒక పిచ్చిమనిషి పుకారులేపటంతో ప్రారంభమవుతాయి.

రాచెల్ నిజంగా జకరీల కుటుంబంలోవ్యక్తి కాదని, రెడ్‌ఇండియన్‌లజాతికి చెందిన ఆమెను జకరీలు ఒక దండయాత్రలో ఎత్తుకువచ్చారని ఆ ఉన్మాది ప్రవాదు లేవదీస్తాడు.

ఈ ప్రవాదం చిన్నగా రెడ్‌ఇండియన్లకు చేరుతుంది. తమకు సంబంధించిన ఒక మనిషి ఇక్కడ ఉన్నదని తెలియటంతో అభిమానం పెరిగి ఆమెను తమజాతికి తీసుకుపోయే ఉద్దేశ్యంతో బెన్ ఇంటికి వస్తారు. వారిజాతికి చెందినవా రెవ్వరూ తమయింట్లో లేరని బెన్ వారిని పంపివేస్తాడు. వారు కోపంతో తిరిగివెళ్తారు.

ఈ ప్రవాదం కారణంగానే జకరీకుటుంబానికి ఇంకో కుటుంబంతో కలతలు ప్రారంభంకావటం, ఆ కుటుంబంలో జకరీలకి ప్రేమాస్పదుడైన వ్యక్తి మరణించటంతో కలతలు కల్లోలంగా మారాయి. బెన్ ఈ ప్రవాదానికి కారకుడైన వ్యక్తిని బంధించి తీసుకువచ్చి, బైబిలుమీద ప్రమాణంచేసి నిజం చెప్పవలసిందని అడుగుతాడు. ఆ ఉన్మాది బైబిలుమీద ప్రమాణంచేసి కూడా తన వెనకటివాదాన్నే బలపరుస్తాడు. తత్ఫలంగానే అతడు మరణిస్తాడు.

తమ మిత్రుల ఇంటినుంచి జకరీ కుటుంబం తిరిగి తమ ఇంటికి వచ్చి అందులో రెడ్‌ఇండియన్ల సందేశం పడివుండగా చూసి చదువుతారు. రాచెల్ ఎవరో నిజం చెప్పమని తల్లిని అడుగుతారు. ఈ అనుమానాలకు, కలతలకు తల్లడిల్లిపోతున్న ఆ తల్లి ప్రవాదం నిజమేనని (కాకపోయినా) ఒప్పుకుంటుంది. కాష్ ఆగ్రహంతో తన ఇల్లు వదలి వెళ్లిపోతాడు.

తమజాతిపిల్లను తమకు ఇస్తారో లేదో తెల్పుకుపోదామని రెడ్ ఇండియన్ల నాయకుడు సహచరులతో వస్తాడు. తనకారణంగా జకరీకుటుంబం నష్టపడడానికి ఇష్టపడని రాచెల్ రెడ్‌ఇండియన్ల దగ్గరికి పోవాలని ప్రయత్నిస్తుంది. తనతో అతిసాన్నిహిత్యం సంపాదించుకు పెరిగిన రాచెల్ ఇంకో చోటికి, అందులోను రెడ్‌ఇండియన్ల దగ్గరకు పంపటానికి బెన్ ఇష్టపడడు. రాచెల్ ప్రయత్నాలను బలవంతంగా నిరోధించి, రెడ్‌ఇండియన్లలో ఒకణ్ని చంపి విరోధం తెచ్చుకొంటాడు.

రెడ్ ఇండియన్లు తండాగా వచ్చి బెన్ ఇంటిపై దాడి చేస్తారు. వారితో జరిగిన పోరాటంలో బెన్ తల్లి మరణిస్తుంది.

తుపాకికాల్పులు విన్న కాష్ తన సోదరుని రక్షించుకోవాలనే ఉద్దేశంతో వచ్చి సమయానికి ఆదుకొని సహాయపడ్డాడు. సరాసరి ఇంట్లోకి దూసుకువచ్చిన రెడ్‌ఇండియన్ నాయకుడు బెన్ తుపాకిగుండుకు బలి యౌవుతాడు.

ఈ కుటుంబంలో తిరిగి ప్రశాంతి నెలకొం టుంది. కొత్తబాటలో సాఫీగా జీవనయాత్ర కుపక్రమిస్తారు.

రాచెల్‌ను తమఇంటిలోనే ఉంచుకోవాలనే ప్రయత్నంలో కష్టాలను కోరితెచ్చుకొని, నిర్భయంగా ఎదురీదిన ధీరమూర్తి బెన్‌గా బర్ట్ లంకాస్టర్ ప్రతిభావంతమైన నటన చూపారు. రాచెల్ నటించిన ఆడ్రీ హెపర్బన్ నటనకూడా ప్రశంస నీయంగా ఉంది. ఆడీమర్ఫీ, జాన్ శాక్సన్, ఛార్లెస్‌బిక్ ఫర్డ్, లిలియన్‌గిష్ యథోచితంగా నటించారు.

సన్నివేశాలకు తగిన వర్ణాలు, ఛాయ, పసమకూర్చటంతో చిత్రం చక్కగా తయారైంది. ఛాయాగ్రాహకుడు ఫ్రాంజ్ ప్లానర్ తమ కర్తవ్యాన్ని చక్కగా నిర్వహించారు.

మానవులమధ్య ఉండే అనుబంధాన్ని, హృదయాంతరాళాల్లో నిగూఢంగా దాగివున్న అతీంద్రియ శక్తిని మౌనంగా చిత్రీకరించటంలో దర్శకత్వ ప్రతిభ వ్యక్తమౌతోంది.

రాచెల్ రెడ్ ఇండియన్ల పిల్ల అని తెలిసీ ఇల్లువదిలిపోయిన కాష్‌ను మళ్ళీ తనఇల్లు చేరి సోదరునికి సహాయంచేసేందుకు ప్రోత్సహించిందెవరు ? "నేను రెడ్ ఇండియన్ల పిల్లను, నన్ను మా జాతికి పోనివ్వండి" అని అడిగిన రాచెల్‌ను నిరోధించి రెడ్ ఇండియన్ల తండాతో వైరం తెచ్చుకొని, ఆ తండాతో పోరాడమని బెన్‌కు ఎవరు చెప్పారు ? తా నేరోజూనా ముఖం చూచిఎరుగని రాచెల్‌ను, రెడ్ ఇండియన్ల నాయకుడు మరణిస్తే ఏడ్వాలని ఎవరు శాసించారు ? ఎవడో ఒక మతిలేనివ్యక్తి చెప్పిన పుకారు నమ్మి ఎన్నడూ చూడని ఒక వ్యక్తిని 'సోదరీ'అని సంబోధించమని ఆ రెడ్ ఇండియన్ల నాయకుడికి ఎవరు బోధించారు—అదే అవ్యక్తం, అతీంద్రియమైన శక్తి. ఆ ప్రాకృతిక శక్తికే మారుపేరులు వాత్సల్యం, అభిమానం వగైరా వగైరా. ఈ భావాన్ని మనలో కలిగించాలని విశ్వప్రయత్నం చేసి దర్శకులు కృతకృత్యులయ్యారు. ఈ విషయంలో దర్శకులు జాన్ హస్టన్ ప్రతిభ వింతపోకడలు పోయింది.

చిత్రంపేరు కొంత విచిత్రంగా ఉన్నా అందరు చూచి ఆనందించదగ్గ ఈ చిత్రానికి నిర్మాత జేమ్సుహిల్.

"నాగరాజ్"

★

వార్తాభరణం

"పట్టిందంతా బంగారం"

త్వరలో సుచిత్రా ఆర్ట్సు వారి "పట్టిందంతా బంగారం" చిత్రం అవుట్‌డోర్ షూటింగ్ జరుగుతుంది. ఈ చిత్రంలో హరనాథ్, జమున ప్రభృతులు పాల్గొంటున్నారు.

సుమారు మూడు వేల అడుగులపై చిలుకు తయారైన ఈ చిత్రానికి దర్శకుడు : డి. యోగానంద్ కథ, మాటలు, పాటలు : సదాశివబ్రహ్మం. ఛాయ : రహమాన్. సంగీతం : ఘంటసాల.

దర్శకులు శ్రీ యోగానంద్ ఈనెల మొదటి వారంలో ఔట్‌డోర్‌కు వెళ్తున్నారు. అక్కడ వారం



"జగదేకవీరునికథ"లో గిరిజ, రేలంగి.



"మూ౦రన్ గరత్"లో ప్రదీప్‌కుమార్ ...



నాంధీవారి "కలసి ఉంటే కలదు సుఖం"లో రామారావు.



గీతా పిక్చర్స్ వారి "ఋష్యశృంగ"లో గిరిజ.

రోజులపాటు "అవుట్‌డోర్" షూటింగ్ జరుగుతుందని వార్త.

కవితచిత్రావారి "దేశమంటే మట్టికాదోయ్"

కవితచిత్రావారు తాము నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి "దేశమంటే మట్టికాదోయ్" అని పేరు పెట్టారు.

విజయ—వాహినీ స్టూడియోస్‌లో పై సన్నివేశం ఒకటి చిత్రీకరించారు. దీనిలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి పాడిన యుగళ గీతాన్ని చిత్రీకరించారు.

ఆచార్య ఆత్రేయ దర్శకత్వం, కథ, సంభాషణలు నిర్వహిస్తున్న ఈ చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, నాగయ్య, చలం, గిరిజ, పద్మనాభం సూర్యకాంతం పాల్గొంటున్నారు. పాటలు : ఆత్రేయ, శ్రీ శ్రీ. సంగీతం : పెండ్యాల, ఛాయ : పి. యల్. రాయ్.

ఈ చిత్ర నిర్మాణం త్వరలో పూర్తవుతుందని తెలుస్తుంది.

బి. ఎ. ఎస్. వారి "భీష్మ"

అంబవేషాన్ని ధరించి అంజలీదేవి పాట పాడుతున్న దృశ్యాన్ని బి. ఎ. యస్. వారు తమ భీష్మకుగాను చిత్రీకరించారు. ఈ దృశ్యచిత్రీకరణలో కాంతారావు కూడా పాల్గొన్నారు.

యన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు పాల్గొంటున్న ఈ చిత్రానికి కథ : తాపీ ధర్మారావు, సంగీతం : రాజేశ్వరరావు, కళ : వాలి, ఛాయ: సి. నాగేశ్వరరావు. నిర్మాత, దర్శకుడు : బి. ఎ. సుబ్బారావు.

కొడుకులూ - కోడళ్ళు

ఇలవేల్పు (శారద హిందీ) చిత్రాలు నిర్మించి యాపద్భారత ఖ్యాతి నార్జించిన ప్రవర్తమాన నిర్మాత—దర్శకుడు శ్రీ ఎల్. వి. ప్రసాద్ లక్ష్మీ ప్రొడక్షన్స్ తరపున "కొడుకులు—కోడళ్ళు" అన్న సాంఘిక చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్రకథ, మాటలు డి. వి. నరసరాజు. పాటలు : వరప్రసాదరావు. నిర్మాతలు ఈ చిత్రంలో రామచంద్రరావు అనే కొత్త సంగీత దర్శకుణ్ణి, అనేక మంది నటీ నటులను పరిచయం చేయబోతున్నారు.

తెలుగు తారలు

చలనచిత్ర నటీనటుల జీవిత విశేషాలు చరిత్రగా ఏర్పరచాలనే వుద్దేశ్యంతో, శ్రీ గోటేటి రామారావు, అందమైన ముఖచిత్రంతో, సరళమైన భాషలో, వెలువరించిన పుస్తకం "తెలుగు తారలు" మొదటి భాగం మా కార్యాలయానికి చేరింది.

ఎ. జె. పటేల్ నిర్యాణం

ప్రముఖ చలన చిత్ర పారిశ్రామికవేత్త శ్రీ ఎ. జె. పటేల్ (డాక్యుమెంటరీ నిర్మాత కూడా) జూన్ 13 వ తేదీన అకస్మికంగా గుండె జబ్బు కారణంగా మరణించారు. ★



"మాడరన్ గరల్"లో జానీవాకర్, స్మృతిబిశ్వాస్

మనమూ–మన దహానత

(15-వ పేజీ తరువాయి)

బెట్టుకు మాట్లాడమ''ని అవడం వచ్చింది. ఒకమాటు, అప్రయత్నంగా, నిర్భయంగా, నిరాటంకంగా వ్యక్తి మాట్లాడ్డంమాని ''ఒళ్ళు దగ్గిర బెట్టుకుని'' తరవాత మాట్లాడవలసిన అవసరం యేర్పడగానే, వాగ్లోపములకు నాంది యేర్పడుతుంది. న్యూనాధిక్యతలు, సభ్యతాసభ్యతా భావములు తమరనే మాటమీద, తమ జీవిత విధానాలూ, చావుబ్రతుకులూ, జయాపజయములూ ఆధారపడివుండే సన్నివేశములు, నిత్యమూ అధికమైపోతున్న ఆధునిక నాగరిక జీవితంలో నత్తికి తల్లీ, తండ్రి అయిన ''సంకోచమూ—భీతీ—విపరీతంగా పెరిగిపోయి, నత్తివారి సంఖ్య అధికమవుతున్నది. అప్రయత్నంగా భావావేశంలో బయటికి వచ్చిన కవిత్వానికీ, బలవంతంగా రాయాలనిరాసే పంచరత్నాలకీ మధ్యవున్న భేదమే మామూలుగా మాట్లాడడానికి, నత్తివాణ్ణనే భావన యేర్పడి, తనకు నవ్వుబాటు తప్పదనే భీతియేర్పడ్డ తర్వాత మాట్లాడడానికీ, మధ్య వుంటుంది. అంతేకాదు. ఎవరితో నత్తివారు మాట్లాడుతున్నారో వారి విషయంలో—నత్తివారికివుండే వైఖరినిబట్టి నత్తి స్వభావము, స్వరూపమూ మారుతూ వుంటవి. నత్తి ప్రప్రథమంగా, వాగ్రోగసమస్యకాదు. అది కేవలం భీతి సమస్య. ఏ క్షణంలో, వ్యక్తికి, తను అనదలచుకున్న మాట, ఎవరితో అనదలచుకున్నాడో వారిముందు ''సరిగా వారికి సంతృప్తికరంగా అనగలనో లేనో'' అనే భీతి యేర్పడిందో ఆ మరుక్షణంలోనే ఏదో రకమయిన నత్తి ఆరంభిస్తుంది. ప్రాణాధారకములయిన ఉద్యోగం, ప్రేమ, పదవి వీటికి తన వాగ్లోపం భంగకరమని తోచినకొద్దీ—ఆ యా పరిస్థితుల్లో నత్తి ఎక్కువైపోతుంది. అంటే ''నత్తిగా మాట్లాడగూడదనే బలవత్తర ప్రయత్నంలో భయపడి మాట్లాడే వాగ్విధానమే నత్తి'' అని తెలుస్తున్నది. విమర్శను, పరిహాసాన్నీ, నష్టాన్నీ ఎదురుచూస్తూ, ''మాట్లాడకుండా వుంటేనే మంచిదనుకుంటూ'' విధి లేక మాట్లాడినప్పుడు నత్తి తప్పకుండా ఏర్పడుతుంది.

సర్కస్‌లో కొందరు తాడుమీద నడవడం చాలామంది చూచేవుంటారు. నదిమీదనో, కాలవమీదనో రైలు వంతెనలో అడ్డంగా దూలాలు వుంటవి. ఆదూలాల మధ్యనుంచి క్రింద అగాధమైన నీరు కనిపిస్తూ వుంటుంది. అభ్యాసం వున్నవారు నిర్భయంగా, అప్రయత్నంగా, తాడుమీద, ఆ కర్రలమీదా అంగలువేస్తూ నడిచిపోతారు. కాని, ఒక మాటుపడిపోతానేమోనన్న భావన తమకే ఏర్పడ్డా, ఇతరులు ఏర్పరచినా, ఆ తర్వాత వారా పని చేయలేరు. అడుగడుగునా వారు భయపడి ముందుకు పోలేక మానివేయడమో, ప్రయత్నించి పడిపోవడమో జరుగుతుంది.

పరీక్షకు, ఉద్యోగంకోసం ఇన్‌టర్వ్యూకు పోయే వారిని ''జాగ్రత్తగా రాయి'' ''బాగా ప్రత్యుత్తరాలు చెప్పు'' ''ఈ దఫాఫెయిలయితేనీ మొఖం చూడను.'' అని పంపేవారూ ఇది గమనించాలి. ★

అచ్చిరాని చదువులు

(14-వ పేజీ తరువాయి)

తెలియదు. కాకినాడ అనాథ శరణాలయం నుండి వచ్చాడు. అందమైనవాడు కాడు. పొడుగ్గా ఉంటాడు. ముఖం మాత్రం అతని తెలివితేటల్ని రుజువుచేసేట్టుగా ఏదో వింత చైతన్యంతో కల కలలాడుతూ ఉంటుంది. అవేడు మేమంతా పరీక్షకు వెళ్ళాం. అది ఎనాటమీ పరీక్ష. ఆ పరీక్షలో థియెరీ, ప్రాక్టికల్ అని రెండు ఉంటాయి. ఈ రెండూ కూడా ఎవరు ఉత్తమంగా ఉత్తీర్ణులైతే వాళ్ళకు ఒడిక బంగారు పతకం ఇస్తారు. పరీక్షలై శలవులు గడిచాక, కాలేజీ ప్రారంభించిన మొదటి రోజున అధికంగా మార్కులు వచ్చినవారిని కొంత శ్లాఘించి బొత్తిగా మార్కులు తక్కువ వచ్చినవారిని నిందించి ఈ పతక బహూకరణ జరుగుతుంది. ఈ తంతు ప్రిన్సిపాలుచేత జరుపబడుతుంది. అందరం క్లాసులో కూర్చున్నాం. అంతమంది మీ అమ్మాయికి బంగారు పతకం వచ్చి తీరుతుందని అనుకొన్నారు. విద్యార్థులలో కొంతమంది జాన్‌కు వస్తుందని దృఢవిశ్వాసంతో ఉన్నారు. ప్రిన్సిపాల్ మా క్లాసులోకి వచ్చాడు. అందరం లేచి నిలబడ్డాం. కూర్చోండి అని సౌంజ్ఞ చేస్తూ ఈవిధంగా మాట్లాడడం మొదలుపెట్టాడు: 'రెండు గుర్రాలు సమానవేగం కలిగినవి పరుగిడుతూన్నప్పుడు ఒకే ముహూర్తంలో రెండూ గమ్యస్థానాన్ని చేరుతాయని చెప్పలేము. అందులో ఏదో ఒక గుర్రం ముందు చేరుతుంది. అది వేళా విశేషాన్ని బట్టి ఉంటుంది కాని, గెలిచిన గుర్రంలో ఉండదు. ఓడిపోయిన గుర్రం న్యూనతపడవలసిన అవసరం లేదు. అలాగే పరీక్ష విషయంలో, మార్కుల విషయంలో కూడా అంతే. మార్కులు ఎవరికి ఎక్కువ వచ్చినా సమాన స్థాయి గలవాళ్ళయితే అతి తక్కువ వ్యత్యాసంతో ఓడిపోతారు. అలాగే జాన్ గెలిచాడు. సత్యవతి ఓడిపోయింది. థియెరీలో సత్యవతి తెచ్చుకొన్నన్ని మార్కులు జాన్ తెచ్చుకోలేక పోయాడు. ప్రాక్టికల్లో జాన్ తెచ్చుకొన్నన్ని మార్కులు సత్యవతి తెచ్చుకోలేక పోయింది. ఈ విషయంలో సత్యవతికి కొద్దిగా అన్యాయం జరిగింది. ఈ ప్రాక్టికల్ పరీక్ష అందరికి కలిసి ఒకేసారి చేయలేము. జట్లు జట్లుగా విడదీసి పరీక్ష చేస్తాము. మృతకళేబరాన్ని కోసి మేము అడిగిన అవయవాలు చూపించాలి. దీనికి కాలపరిమితి కూడా ఉంటుంది. మేమడిగిన అవయవాలను ఎవరు మేము విధించిన పరిమితి కాలంలో తీసి చూపించగలుగుతారో! వారు అవలంభించే విధానం చూపించే విషయాలు మీద ఆధారపడి ఉంటాయి మార్కులు. ఇది వారివారి అదృష్టాన్నిబట్టి ఉంటుంది. దురదృష్టవశాత్తు సత్యవతికి కొద్ది మార్కులు తక్కువ వచ్చాయి. అధికమైన మార్కులు తెచ్చుకున్నందుకు జాన్‌కు సంతోషంగా పతాకాన్ని బహూకరిస్తూ సత్యవతి కోసం జాలిపడుతున్నాను' అని ఉపన్యాసమిచ్చేసరికి మా హృదయాలమీద విద్యుల్లతలతో తయారుచేసిన కొరడాతో కొట్టినట్లనిపించింది.


అబ్బురాని చదువులు

మేమంతా మవునంగా కూర్చున్నాం. జాన్ నిలబడి మెల్లిగా చప్పుడు చేయకుండా ప్రిన్సిపాల్‌గారి వద్దకు వెళ్ళాడు. ప్రిన్సిపాల్‌గారు జాన్ వేసుకొన్న కోటుకు పతాకాన్ని తగిలించే సమయంలో నిరాకరిస్తూ ఆ పతకాన్ని తనచేతి కిమ్మనమని అన్నాడు. అది సాంప్రదాయం కాదని ప్రిన్సిపాల్‌గారు అన్నారు. జాన్ అందుకు, 'నేనొక నూతన సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నాను' అని చెప్పి వారి చేతనున్న పతాకాన్ని పుడికి పుచ్చుకొని జేబులో నుండి ఒక కాగితం తీసుకొని చదవడం ప్రారంభించాడు. ఈలా చదివాడు. "వైద్యవృత్తిని అవలంబింప దలచిన వైద్య విద్యార్థుల సౌకర్యం కోసం నేను చనిపోయిన 24 గంటలలో నే నెక్కడ ఉంటే అక్కడకు దగ్గరగా ఉన్న వైద్య కళాశాలకు నా మృతకళేబరాన్ని చేర్చాలని కోరు

చ్చాను. ఇది నా మరణ శాసనం అని చదివి ప్రిన్సిపాల్‌గారి చేతి కిచ్చాడు. ఇక బంగారు పతకం విషయంలో నా నిశ్చయం ఇది. మార్కులు ఎక్కువ రావడం నుంచి అధికారులు నాకీ పతకా మిచ్చారు. ఇది నా కష్టార్జితం. దీనిని నేను నాకు తోచినట్లు వినియోగించే అర్హత నాకుంది. మీ అందరి ముందు విన్నవించే దేమంటే సత్యవతిగారు నాకంటే అన్నివిధాల తెలివి అయినవారని మీ అందరకు మనవిచేస్తూ నా మార్కుల విషయాన్ని మరచిపోయి, నేను బహూకరిస్తున్న ఈ పతకాన్ని స్వీకరించమని కోరుకుంటున్నాను.' అని అనేసరికి మా శరీరాలు పులకరించాయి. ఆనందాశ్రువులు జడి వానగా కురిశాయి. విద్యామందిరమంతా ఒక దివ్య మైన దేవాలయంగా మారిపోయింది. సత్యవతి లేచి గంభీరంగా జాన్ వద్దకు నడిచి వెళ్లింది. జాన్‌కు నమస్కరించింది. జాన్ పతకాన్ని ఆమెకు ఇచ్చి నమస్కరించాడు. ఆమె పతాకం చేత పుచ్చు కొని మా అందరినీ ఉద్దేశించి ఈ రీతిని మాటా డడం ప్రారంభించింది: 'తోటి విద్యార్థులైన మీ అందరికీ నమస్కరించి విన్నవించడ మేమిటంటే ?! ఉత్కృష్టమైన స్త్రీ అయితే ఒకరి వస్తువును తాను ఆశించదు. తనకున్న దానితోనే తాను సంతోష పడుతుంది. సరే తనకు వచ్చిన బహుమతిని తాను వినియోగించుకొనేందుకు తనకు హక్కు ఎలా ఉందో నా కిచ్చిన బహుమానాన్ని వినియోగించుకొనేందుకు నాకూ అంత హక్కే ఉంది. వారి ఔదార్యాన్ని మెచ్చుకొంటూ, వారి మాటను నే నెట్లా తిరస్కరించలేదో వారు కూడా నే చెప్పే మాటను తిరస్కరించేందుకు వీలులేదు. పురుషులు, పురుషులకు చేసే బహూకృతిని తిరస్క రించవచ్చును కాని స్త్రీలు పురుషులకు చేసే బహూ కృతిని పురుషులు నిరాకరించకూడదు. అలా నిరాక రిస్తే స్త్రీజాతినే అవమానించినట్లు. అందు చేత, నే చేసే ఈ చేతనాన్ని శిక్షనూ కూడా జాన్ గారు అనుభవించి తీరాలి!' అని అంటూ తన చేత నున్న పతకాన్ని జాన్‌గారి కోటుకు తగిలించింది. జాన్, జాన్‌తోపాటు మేమంతా ఈ ఉదంతాన్ని ఆశ్చర్యంతో తిలకించాం. ఆనాటినుండి కళాశాలలో ఉండే విద్యార్థులంతా దేవతలను గౌరవించి నట్లుగా సత్యవతిని జాన్‌ను గౌరవిస్తారు. ఇది ప్రథమాశ్లేషం.

ఆఖరి సంవత్సరం పరీక్ష క్రిందటి యేడాదే వ్యాసయి పోయింది. మీకు తెలియనివ్వలేదా సంగతి. పరీక్ష ప్యాసయ్యాక, అక్కడే ఆసుపత్రిలో హవి హావుస్ సర్జన్‌గా పనిచేసింది. జాన్ అనారోగ్యం వల్ల పరీక్ష తప్పాడు. కొంతకాలం నుండి జాన్ సత్యవతి కలసి కాపురం చేస్తున్నారు. బ్రహ్మమత రీత్యా వారు వివాహం చేసుకున్నారట. ఈమధ్య మా కాలేజీలోనే ఎనాటమి ప్రొఫెసరు పని ఖాళీ వచ్చింది. మీ అమ్మాయికి ఆ పని యిచ్చారు. ఈ శెలవలు ఆఖరుని మీ అమ్మాయి ఏ కాలేజీలో చదువు కొందో ఆ కాలేజీలోనే పెద్ద జీతంమీద ఉద్యోగా మిచ్చారు. ఇంక పదిరోజులలో కాలేజి తెరుస్తారు. మీ అమ్మాయి ఉద్యోగంలో చేరుతుంది. ఈ విష యాలు నాకు తప్ప మరెవ్వరికీ తెలియవు. మీరు మా తండ్రిగారి ద్వారా, మీ అమ్మాయిని మాకు అప్పజెప్పారు కాబట్టి మీ అమ్మాయి మా ఇంట్లో ఎంతోకాలం ఉండి చదువుకొంటూ, మా కుటుం బంలో ఒకర్తెగా కలసి మెలసి ఉంది కాబట్టి, ఇంతకూ పెండ్లి అయిపోయాక ఎవ్వరూ ఏమి చేయలేరు కాబట్టి చెప్పినా తప్పులేదని మీతో చెప్పాను. ఇది ఎవ్వరితోనూ అనకండి. మీ కడు పులో పెట్టుకోండి. ఆడది ఎంత ఉత్తమురాలైనా ప్రేమా, పెండ్లి విషయం వచ్చేసరికి, తల్లి తండ్రులను ఎదిరించేందుకు జంకదు. ప్రేమ విష యంలో స్త్రీల పెండ్లి విషయంలో తల్లి తండ్రులు కూడ కాస్త ఉదారంగా సంచరించాలి. పాతకాలపు భావాలు, మూఢ నమ్మకాలు సడలిం చాలి. స్త్రీ భవిష్యత్తు జీవితంలో ఒక నూతన శకం ప్రారంభ మవుతున్నది. అందుకు పురుషుడు కూడ తోడ్పడితే గాని సహృదయముతో వీక్షించి పాటుపడితేగాని శాసనాలు, చట్టాలు, చట్టుబండలు ఎన్ని జేసిన లాభంలేదు. అటువంటి నూతన శకము నకు మీ అమ్మాయి వంటివారు పునాదులు వేసి నాంది పాడుతున్నారు. అందుచేత యిందులో మీరు అవమానపడవలసింది గాని, శాపనార్థాలు పెట్టేం దుకు గాని ఏమాత్రము అవసరము లేదు''— మునసబుగారి అమ్మాయి తన కథ పూర్తిచేసింది. నేను నిలువునా నీరయిపోయాను. గుండె దడ పట్టుకుంది. ఒంటిమీద ముచ్చమటలు పోశాయి. కొంతసేపటివరకు నోట మాట వచ్చింది కాదు.

తెప్పరిల్లి తెలివి తెచ్చుకుని, పాపిష్టిరాలు, ఎంతపని చేసింది. సద్వంశమును సముద్రములో గలిపింది. బ్రాహ్మణజాతికే మచ్చ తెచ్చింది. పోని ఆ చేసు కున్నది ఒక బ్రాహ్మణునే జేసుకుంటే ఎంతో సంతోషించి ఉండేవాడిని. తల్లి తండ్రి తెలియని, దిక్కు మొక్కు లేని కిరస్తానీ మతం వాడిని జేసుకుంది. తన పూజ పునస్కారం ఏ మంటలో గలిపిందో ? ఎప్పు డా పెళ్లి చేసుకుందో, అప్పుడే దాకిని, మాకు తెగతెంపు లాయిపోయాయి. అది చనిపో యిన క్రింద లెక్క. ఇక దాని పూసు నేను తల చను. బ్రతికుండగానే ఘటాశ్రాద్ధము జేసి నాకు ఒక్కతే కూతురని నిర్ణయించుకుంటాను. నిర్ణయించుకోవడమే కాదు, లోకంలో ప్రచారం కూడా అలాగుననే చేస్తాను. నీవు ఒక్క ఉప కారం చేసిపెట్టు. కాస్త నీవు మద్రాసు వెళ్లాక అక్కడ అది ఆసుపత్రిలో మరణించినట్లు ఒక ఉత్తరముక్క వ్రాసివేస్తే నన్ను రక్షించినదాని వవుతావు. ఈమాత్రం ఉపకారం చేసిపెట్టు తల్లీ ! నీ మేలు మరువను. ఈ ఉన్న ఒక్కపిల్ల సంసారమైనా నిలబడాలిగదా ! దాని కడుపున బుట్టిన పిల్లలకు పెళ్లి పేరంటా లయేందుకు నాకీ ఉపకారము జేసిపెట్టు తల్లీ. నిన్ను ఆజన్మాంతము మరచిపోనన్నాను. నేనిలాగన అన్నందుకు మున సబుగారి అమ్మాయి కొంచము నివ్వెరపడి వెలవెల బోయి నేను జెప్పినపని తప్పక జేస్తానని వాగ్దానము



"మాస్టారూ...చాకు తెమ్మన్నారుగా!"
చిత్రకారుడు: బి. రామస్వామి (కరీమ్‌నగర్)

అచ్చిరాని చదువులు

చేసింది. నన్ను నీవు కలుసుకున్నట్లు గాని, నాకీ విషయము తెలియజేసినట్లు గాని మా రెండవదానితో ఎప్పుడూ అనకు.

మర్నాడు మునసబుగారి అమ్మాయి తిరిగి మద్రాసు వెళ్లిపోయింది. నాకు వ్రాస్తానని ఖరారు జేసిన ఉత్తరం వారం రోజుల వరకు వ్రాయ లేదు. కారణం తెలుసుకోలేక ఖంగారు పడ్డాను. ఒకనాడు సాయంత్రము పోస్టు బంట్రోతు ఉత్తరం తెచ్చి యిచ్చాడు. ఆత్రంతో కవరు చించి చదివాను.

'పితృసమానులైన రఘునాధరావుగార్కి మీ మునసబుగారి అమ్మాయి అనేక నమస్కారములు జేసి వ్రాయడ మేమనగా నేను చెన్నపట్నము వెళ్లేసరికి మీ అమ్మాయి పూళ్లో లేదు. కోయంబత్తూరులో ప్లేగు వ్యాధి రావడం నుంచి అనేక మంది మరణిస్తున్నారని గవర్నమెంటువారు పంపారు. నెల రోజులు అక్కడే ఉండి పని జేస్తూన్నదట. మీ అమ్మాయి భర్త జాన్ ఆసుపత్రిలోనే యున్నాడు. ఆయనకు జబ్బు తగ్గింది. అనారోగ్య మేమీ లేదు. కాస్త నీరసంగా ఉండటం జేసి ఒక వారం రోజుల వరకూ ఆసుపత్రిలోనే యుండి, టానిక్ పుచ్చుకో మన్నారట. ఏది ఎలాగున్నా శలవు లైపోవచ్చాయి. శలవు లాఖరున మీ అమ్మాయి వచ్చి కాలేజీలో "యనాటమీ" ప్రొఫెసరుగా జేరటం తప్పదుగదా! ఇక రేపు కాలేజీలు తెరుస్తారనగా తాను చెన్నపట్నము వస్తున్నానని తంతివార్త పంపింది. మే మందరమూ ఆమెకొరకు ఎదురు చూస్తున్నాము. ఆ రాత్రి ఒంటి గంటకు అనుకోకుండా హృదయరోగము వచ్చి జాన్ మరణించాడు. మర్నా డుదయము మీ అమ్మాయి జేరుకుంది. నేను ఈవార్త ఆమె చెవిని వెయ్యదలచుకోలేదు. ఆమెకు వెంటనే తెలియజేస్తే హటాత్తుగా హృదయ మాగి మరణించవచ్చు. లేదా మనోచాంచల్యము సంభవించి, ఉన్మత్త అయిపోతుందేమోనన్న భయంచేత మేమంతా జాన్ మరణ విషయములో మౌనము వహించాము. ఆరోజు ఉదయము ఆమె కొరకు స్టేషనుకు పోయాను.

రైలు రావడం ఆలస్యమైంది. రైలు తొమ్మిదిన్నరకు వచ్చింది. పది గంటలకల్లా ఆవిడ కాలేజీలో జేరాలి. ట్రైను దిగడంతోనే నను కౌగలించుకొని 'జాన్ బాగా ఆరోగ్యంగా ఉన్నాడు కదూ! అని నన్ను ప్రశ్నించింది. నేను కొండంత ధైర్యమును తెచ్చుకుని నా గుండె విచారంతో కృంగిపోతున్నా, వివర్ణనై వెలవెలబోతూ నా ముఖంలో ఉన్న భావాలు ఆమె గ్రహించకుండా ఉండేందులకు ముఖమును ప్రక్కకు త్రిప్పుకుని 'చాలా కులాసాగా ఉన్నాడని' అన్నాను. నా మాట నూతిలో నుంచి లేచిన కేకలాగున నాకే విన పడింది. ఇద్దరం బయలుదేరి కాలేజీకి వెళ్లాము. మీ అమ్మాయి తాను కాలేజీకి వచ్చినట్లు సంతకం పెట్టింది. క్లాసుకు వెళ్లి పాఠం చెప్పమన్నారు. క్లాసులో పాఠం వీణ వాయించినట్లుగా విద్యార్థులంతా మెచ్చుకునేటట్లు చెప్పింది. పాఠానంతరము, మృతశరీరం కోసి అవయవాలు విద్యార్థులకు చూపించాలి. విద్యార్థులను వెంట బెట్టుకుని మృతశరీరము లుంచబడే హాలు జేరుకుని బల్లమీద పడుకోబెట్టిన మృతశరీరం దగ్గరకు వెళ్లి కప్పి ఉన్న గుడ్డ తొలగించింది. ఆ బల్లమీద జాన్ మృతకళేబరాన్ని సాక్షాత్కరించింది. తుఫానుగాలికి వూగిపోయే మాధవీలతలాగ కంపించిపోయింది. కనులనుండి కన్నీరు జడివానలాగున కురిసింది. కొంతసేపు స్పృహతప్పి కొయ్యబారి నిర్జీవ ప్రతిమ లాగున నిలుపబడి, చైతన్యము తెచ్చుకుని కన్నీరు కొంగుతో తుడుచుకుని తనకు స్వస్థత తొలగిందని మరునాడు వచ్చి విద్యార్థు లందరకు పాఠం చెపుతాను, ఆ మృతకళేబరం అలాగునే ఉంచమని జెప్పి వెళ్లిపోయింది. విద్యార్థులంతా ఆశ్చర్య పడ్డారు. సముద్రమంత కష్టము వచ్చినప్పుడు హిమనగమంత ధైర్యమును జూపిన, వీర వనిత యని కొందరు శ్లాఘించారు. నన్ను ప్రిన్సిపాల్ గారు పిలిపించి ఆ రోజంతా మీ అమ్మాయి దగ్గరే ఉండమని, ధైర్యం జెప్పమని, అమె ఎట్టి సాహసమైన పని జేయకుండా ఉండేటందుకని ఆ రాత్రి కూడా ఆమెతోనే గడపమని శలవిచ్చారు. ఆరోజంతా తన గదిలో కూర్చుని రోదించి, రోదించి నీరసము రాగా, మాంద్యంలో మీ అమ్మాయి గడిపింది. మీ అమ్మాయి నిదుర లేకుండా ఏడుస్తూనే యుంది. రాత్రి రెండు గంటల వరకూ నేనూ ఆమెకు ధైర్యం చెబుతూ, అమెతోనే గడిపాను. రెండు గంటలు దాటాక నాకు చిన్న కునుకు వచ్చి నిద్దుర పట్టినది. ఆ పట్టిన నిదుర సూర్యోదయ మయేవరకు నాకు తెలివి రాలేదు. నాకు తెలివి వచ్చి పక్కను చూచుసరికల్లా మీ అమ్మాయి నా పక్కను లేదు. నేను హుటాహుటిని ఏదో ప్రమాదం సంభవించి యుంటుందని అందరిని రమ్మని కేకలు వేశాను. కొంతమంది జేరారు. పక్క గది తలుపులు లోపల గడియవేసి ఉండుటవల్ల పిలిచి విసిగి ఏదో అఘాయిత్యము సంభవించిందని తలుపులు పగులగొట్టి లోపల ప్రవేశించాము. గదిలో ప్రవేశించేసరికల్లా దూలానికి తాడుతో ఉరివేసుకున్న మీ అమ్మాయి గోచరించింది. అంతమంది కెవ్వున కేకవేశాము. ప్రిన్సిపాలు గారికి కబురు పంపాము. మీ అమ్మాయి చీర కొంగున ముడివేయబడి ఉంది. ఆ కొంగు విప్పేసరికల్లా అందులో నుంచి తాను వ్రాసిన ఉత్తరం ఒకటి క్రింద బడింది. ఆ ఉత్తరంలో యీరీతిని వ్రాయ బడి యుంది :

'నా భర్త మరణించాక, నాకీ లోకంతో పని లేదని నాకు తెలుసును. నా భర్తలాగే, నా శరీరమునకు గూడ జీవితానంతరము ఒక పవిత్రమైనటువంటి పని గలదని నాకు తెలుసును. అందుకనే నాకు వైద్యము తెలిసి, సునాయాసముగా మరణము సంభవించు టెట్లగునో తెలిసి కూడ నేను ఉరిపోసుకుని మరణించటానికి కారణం ఉన్నది. రేపు ఉదయం నా భర్త శరీరముతోపాటు, నా శరీరమును కూడ విద్యార్థుల వ్యాసంగము కోసం శాస్త్రాభ్యాసము కోసం వాడుకొనవచ్చునని నేను మరణశాసనము చేస్తున్నాను. ఇంతకన్నా వేరే వ్రాసేందుకు ఏమీ లేదు.'

మీ మునసబుగారి అమ్మాయి.

★

మినహాయింపు పరిమితి చాలవరకు తగ్గించటం కూడా జరిగింది.

2. వ్యక్తిగతమైన ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితి రు. 4,200 నుంచి రు. 8000 లకు తగ్గించటం జరిగింది.

3. ఆదాయ పరిమితులు, ఆదాయపు పన్ను, అధికసుంకం రేట్లు సవరించటం జరిగింది. ఆదాయపుపన్ను విధింపుకుగాను, ఆదాయాన్ని తగ్గించి చూపుకునే పద్ధతి నిషేధించింది. ఆదాయాలపై విధించే అధిక సుంకపు రేట్లు తగ్గించింది. ఆదాయ, అధిక సుంకాల మొత్తపు అత్యధిక రేటు తగ్గించారు. ఈ రేటు పూర్వం రు. 1,50,000 పైబడిన ఆదాయాలపై 91.8% ఉండేది. దీన్ని సంపూర్ణ ఆర్జిత మొత్తాలపై 77% కు, అనార్జిత మొత్తాలపై 84% కు తగ్గించటం జరిగింది.

1960—61 :

సహకార సంఘాల లాభాలపై గతంలో ఇచ్చిన పూర్తి పన్ను మినహాయింపు సౌకర్యాన్ని 1960 ఆర్థికచట్టం రద్దుచేసింది. ఈ సంఘాల లాభాలలో మొదటి రు. 15,000 —లకే ఈ మినహాయింపు సదుపాయాన్ని పరిమితం చేసింది.

కార్పొరేషన్ పన్ను

1956—57 :

భారతీయ కంపెనీల బోనస్ వాటాల విషయంలోను మిగులు డివిడెండ్ల పంపకం విషయంలోనూ ఒక ప్రత్యేక అధి సుంకాన్ని ప్రవేశపెట్టారు.

1957—58 :

. 1956 మార్చి 31 వ తేదీ అనంతరం పెట్టుబడి ఆస్తుల బదిలీ, లమ్మకం, లేక మారకములపై వచ్చిన పెట్టుబడి లాభాలమీద ఆదాయపు పన్ను మళ్లీ విధించారు.

2. భారతీయ కంపెనీల తాలూకు మిగులు డివిడెండ్లపై విధిస్తున్న అధిక సుంకం రేట్లను పెంచారు.

3. అన్ని కంపెనీలకు వర్తించేవిధంగా ప్రాతిపదిక ఆదాయపు పన్ను రేటును 25% నుంచి 30% కు పెంచారు. తదనుగుణంగా సర్చార్జి కూడా పెరిగింది. ప్రాతిపదిక అధిసుంకం (కార్పొరేషను పన్ను) రేటును 17% నుంచి 20% కు పెంచారు.

4. భారతీయ కంపెనీల మిగులు డివిడెండ్లపై విధిస్తున్న 12%, 25%, 37% అధిసుంకం రేట్లను 10%, 20%, 30% కు తగ్గించారు. అయితే బోనస్ వాటాలపై 12% చొప్పున విధిస్తున్న సుంకాన్ని మాత్రం 30% కు పెంచారు

5. సెక్షన్ 23 ఎ క్రింద పెట్టుబడులు పెట్టని కంపెనీలు, వాటాదార్లకు కనీస డివిడెండ్లు చెల్లించటంలో తభావతు వచ్చినపుడు విధించే—అపరాధ అధిసుంకం రేటును 25% నుంచి 37% కు పెంచారు.

అపరాధపు అధిసుంకం పడకుండ ఉండేందుకు పారిశ్రామిక సంస్థలు తమ మిగులు ధనం నుంచి

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)


కనీసం నూటికి 60 వంతులు వాటాదార్లకు పంచిపెట్టాలన్న నిబంధనను సవరించి కనీసం 45% పంచితే చాలునని నిర్ణయించారు.

1959—60 :

కంపెనీల పన్ను విధానాన్ని చాలావరకు సూక్ష్మీకరించారు. 1960—61 నుంచి అమలులోకి వచ్చిన ఈ నూతన పథకం తాలూకు ప్రధానాంశాలు దిగువ విధంగా ఉన్నాయి :

1. ఇంతవరకు కంపెనీ లాభాలలో వాటాదార్లకు, తమ కంపెనీ లాభాలపైన పన్నును బట్టి డివిడెండ్లలో హెచ్చుతగ్గు లుండటం జరిగేది. ఇప్పు డది లేదు. ఇందుమూలంగా కంపెనీలు చెల్లించవలసిన పన్ను రేటు తగ్గుతుంది.

2. భారతదేశంలో డివిడెండ్లు పంచిపెట్టే అన్ని కంపెనీలు నిర్ణీతమైన రేట్ల ననుసరించి ముందుగానే పన్నుల మొత్తాన్ని మినహాయించుకొని ప్రభుత్వానికి అందజేసిన తరువాతనే డివిడెండ్లు పంచిపెట్టవలసి ఉంటుంది. ఈవిధంగా మినహాయించిన మొత్తాలకు పన్ను మదింపు కాలంలో



వాటాదార్లు తమ వైయక్తిక సుంకపు లెక్కలలో తిరిగి పొందుతారు.

1960—61 :

1959 ఆర్థిక చట్టం ప్రవేశపెట్టిన కంపెనీ పన్నుల నూతన పథకం దరిమిలా 1960 ఆర్థిక చట్టం కంపెనీల మిగులు డివిడెండు పన్నును సంపద పన్నును రద్దుచేసి వాటిని గూడా ఆదాయపు పన్నులోనే విలీనం చేసింది. అయితే బోనస్ వాటాలపై విధించిన ప్రత్యేక అధిసుంకం మాత్రం అలాగే ఉంది. అంతేగాక వాటా ప్రీమికీయం నుంచి జారీచేసిన బోనస్ షేర్లకు కూడా పన్ను వర్తింపజేశారు.

డివిడెండ్లపై కంపెనీ చెల్లించిన ఆదాయపు పన్ను నుంచి, వాటాదారులకు ముదరా యిచ్చే పద్ధతిని రద్దు చేయటం వలన పన్ను భారముకు సంబంధించినంతవరకు కంపెనీల విషయంలో సర్వసాధారణంగా ఉంటూఉన్న పూర్వపు ప్రవత్తిని సాధ్యమైనంతవరకు 1960 ఆర్థికచట్టం పోషిస్తున్నది. దేశీయమైన అన్ని కంపెనీలమీద మొత్తము పన్ను రేటు (ఆదాయపు పన్ను—అధిసుంకం) 45% కు తగ్గించబడింది. చిన్న కంపెనీలకు ఇస్తున్న సౌకర్యాలు భారతదేశపు కంపెనీల అనుబంధ శాఖలకు ఇస్తూవున్న సౌకర్యాలు యధాతధంగానే ఉండిపోతున్నాయి. అయితే ఇంటర్ కార్పొరేటు డివిడెండ్లమీద విధింపబడుతున్న అధిసుంకం విషయంలో మరికొన్ని కొత్త సౌకర్యాలు కల్పించబడ్డాయి. కాని ఇక్కడో షరతు ఉంది. ఈరకం డివిడెండ్లు చెల్లించే కంపెనీలు భారతదేశీయమైన కంపెనీలై ఉండాలి. అంతేగాక అవి 1959 ఏప్రిల్ అనంతరం ఏర్పడినవై ఉండాలి.

సంపదపన్ను

1957—58 :

1957—58 ఆర్థిక సంవత్సరంనుంచి సంపద పన్ను చట్టం ద్వారానికరస సంపదపై పన్ను విధింపు జరిగింది. వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు, కంపెనీలు, సాలీనా మదింపును బట్టి నికర సంపద వరసగా 4 లక్షలు, 2 లక్షలు, 5 లక్షలు దాటినప్పుడు ఏ టా యీా పన్నును చెల్లించాలి.

వ్యక్తులకు, అవిభక్త కుటుంబాలకు పన్ను రేటు వివిధ అంచనాలుగా ½%, 1, 1½% గాను కంపెనీలకు సరాసరి ½% గానూ, నిర్ణయించటం జరిగింది.

1959—60 :

వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంభాలు చెల్లించవలసిన పన్ను ప్రమాణంను ½%, నుంచి 1% కు, 1% నుంచి 1½% కు, 1½% నుంచి 2% కు హెచ్చించారు.

1960—61 :

కంపెనీ పన్ను విధానమునకు కొత్త పథకం పీలుఫలంగా, సంపదలనున్నూ, మిగులు డివిడెండు పన్నునూ కంపెనీ ఆదాయపు పన్నులో ఇమిడ్చినందున 1960 ఆర్థిక చట్టం ద్వారా కంపెనీలపై సంపద పన్నును పూర్తిగా తీసివేశారు.

వ్యయం పన్ను

1958—59 ఆర్థిక సంవత్సరం నుంచి వ్యక్తుల వ్యయంపీద పన్ను అమలులోకి వచ్చింది. నిర్ణీత పరిమితికి మించి వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు చేసే వ్యయంపై ఈ పన్నును ప్రతిఏడు చెల్లించాలి. వ్యక్తులకు రు. 30,000, హిందూ అవిభక్త కుటుంబానికి రు. 60,000/— పన్ను విధింపులేని పరిమితిగా నిర్ణయించబడింది. పన్ను విధింపదగిన మొదటి రు. 10,000/—లకు 10%, ఆ వ్యయం రు. 50,000/— మించినప్పుడు 100% వరకు పన్ను విధించవచ్చు.

దానం పన్ను

1958 సం. దానాల పన్ను చట్టం ద్వారా 1958—59 ఆర్థిక సంవత్సరం నుంచి దానాలపైన కూడ పన్ను విధించారు. గృహీతగాని, ప్రతి గృహీత గాని ఈ పన్ను చెల్లిచాల్సి ఉంటుంది. సాలీనా పదివేల రూపాయలకు మించి జరిగిన దానా నన్నిటి మొత్తంపైనా ఈ పన్ను విధింపు ఉంటుంది. పన్ను విధింపదగిన మొదటి రు. 50,000/—లకు 4% వంతునా, రు. 50,00000/—లకు మించినప్పుడు 40% పన్ను, విధింపబడుతుంది.

కేంద్ర ఎక్సైజు పన్నులు

అత్యవసరంకాని శాకతైలాలు, శుద్ధిచేసిన డీసెలు ఆయిలు, పరిశ్రమలకు వినియోగించే నూనెలు ప్రప్రథమంగా 1956 మార్చి నుండి ఎక్సయిజు అదీనంలోకి వచ్చాయి. సబ్బులు, నూలు వస్త్రాలు,

రేయాన్, కృత్రిమ పట్టు వస్త్రాలు, సీటి తంగులు వగైరాల ఎక్సయిజు పన్నులలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేశారు. 1956 డిసెంబరు తరువాత మోటారుకార్లు, రేయాను, కృత్రిమ నూలు, నూలులను కూడా పై చిట్టాలో చేర్చారు.


న్యూఢిల్లీ లేఖ


1957-58 :

పెట్రోలు, ఉక్కు కడ్డీలు, పంచదార సిమెంటు, కాగితం, అనావశ్యక శాకాతైలములపై ఎక్సయిజు సుంకాన్ని బాగా హెచ్చించటం జరిగింది.


1958-59 :

సిమెంటుమీద ఎక్సయిజు సుంకాన్ని టన్నుకు రు. 20 నుండి రు.. 24 కు పెంచటం జరిగింది. ★





గళ్లనుడికట్టు-59




అడ్డం

2. ఊరికి ఆవల చిన్నగింజ.
3. పక్కలవద్ద దొరికేది.
6. అతను సుర లోకం మధ్య చిన్న పుర:
7. వేడి ఇలా వ్రాస్తే ఒక విధంగా తప్పే గాని పరవాలేదు.
8. సారథి కుడుము తింటానని కూర్చుంటే, వ్యాజమే అయి తీరుతుంది.
9. వృక్ష విశేషం దగ్గర అనుకోండి, కాని తలక్రిందులుగా వ్రాయాలి.
11. ఎన్నో పలుకు.
12. త్రిప్పి వ్రాసిన త్రాడు!
14. హాలాహలము నాగరికన్నా పెద్దదే.
15. తలక్రిందులయిన సారధి.
17. వరుస.
18. మీమీద గాలిస్తే మోసం.
20. వేడివల్ల ఏర్పడేది ఇదేనా ?
21. నగశత్రువుల మధ్య చూస్తే ఒక వప్పుదినుసు.
22. దిగుడుబావి.
23. కోతిముందు వర్షం.
24. ఋషి.
26. గుబురుగా నున్న వృక్ష విశేషం.
27 కబళము.
29. ఇంద ! వడ తిను కాని ఇది వాయుగండు!
30. చిలిపి వ్రాత.
32. 35 కూడా ఇదే.
33. రిక్తమా ? అచ్చు బదులు హల్లు వ్రాయాలి.
35. వేములవాడలో మొదట్లోనే చేదు వృక్షం.
36. మీద ఖరములు, ప్రవేశం ఏదో ?
37. ఆదిరిపడకండి. అశక్యం ఎక్కడికీ పోదు.
38. నెమలి పింఛము రిపు హస్తంలోనా ?
39. దగ్గరలో ఇచ్చించు.

నిలువు

1. వర్షంలో ఇది ఒకటి!
2. దూరానికి కొలత.
4. రచయితలు గుత్తని సూచించేట్లున్నారే !
5. అభ్యాసకుడు, కాని మనకి చెలికాడు కావాలి.
8. రథం నడిపేవాడు.
10. కాలి హల్లులలో ఒక వాద్య విశేషం.
11. చిందరవందరయిపోయినమాట.
15. 'మాతాపిత' లే ఒక పట్టువస్త్ర మివ్వగలరు !
16. 'శరీరమున' మొలనూలు.
17. వెళ్లిపోక మానము! అంటే తప్పు !
19. గార్దబము.
20. ఒకవారము యమున మధ్య వ్యర్థమే కదా !
23. వారికి లిపి గృహద్వారం మధ్యే.
25. అవరోహణలో కొంత.
26. పొట్టికాదు.
28. చిందర వందరయిపోయిన దర్పణము.
31. తర్వాత ?
32. దేవుడా ?
34. కలగాపులగ మయిపోయిన సుగంధ ద్రవ్యం.
35. కొంచెం ఎత్తయిన ప్రదేశం. ★

58-వ గళ్లనుడికట్టుకు జవాబు



తెలివితక్కువ బ్రాహ్మణుడు

ఒక తెలివితక్కువ బ్రాహ్మణుణ్ణి చూచి రొకడుసువాడు "ఓరీ! నీ భార్య ముండమోసినదటరా" అని వానినికౌగలించుకోని ఏడ్చాడు ఆ మూర్ఖ బ్రాహ్మణుడు వాని మాటలు నిజమని నమ్మి ఏడుస్తూ యింటికి పోతుచుండెను. దారిలో ఒకడు కనబడి దుఃఖకారణ మేమని తెలుసుకొని "వెఱ్ఱివాడా! నీవుండగా నీ భార్య ఎట్లాముండా మోస్తుందిరా" యని యడిగెను. దానికి ఆ బ్రాహ్మణుడు తెలివితక్కువవాడా నేనుండగ లోకంలో నాకళ్ళముందు

హాస్యకథలు

ఎందఱు ముండమోయ లేదు. నా భార్య మాత్రము ఏల ముండమోయ కూడదు.

ఇ. యస్. యన్. మూర్తి (ఏలూరు)

* * *


లాభనష్టాలు

మాస్టరు:- "అబ్బాయిలు! ఎలెక్ట్రిసిటీవల్ల ఉపయోగాలన్నీ సవిస్తరంగా వివరించి చెప్పాను. అదీగాక మన ఊరికి కరెంటు వచ్చి రెండు నెలలకన్న ఎక్కువకాలేదు. అందు వలన మీకంతా బాగా తెలుసు, కరెంటు వలన లాభాలు. ఇప్పుడు చెప్పండి చూదాం, కరెంటు వలన నష్టాలంటూ ఏవైనా వున్నాయేమో!"

కాస్సేపు ఎవరూ లేవ లేదు. ఉన్నట్లుండి ఒక అబ్బాయి లేచి నిలబడి అన్నాడు "మాస్టారూ... మరి...". "ఆఁ చెప్పు నాయనా, నష్టాలున్నాయంటావా" అన్నాడు మాస్టరు.

"ఆఁ ఆ...అన్నీ నష్టాలే మాస్టారూ!...వాళ్ళ నాన్న షాపులోవున్న లాంతర్లు అన్నీ చిలుము పట్టిపోతున్నాయ్, కొనేవారు లేక" అన్నాడెవరో వెనుక బెంచిలో కూర్చున్న అల్లరి పిల్లాడు. ★


రమ (కడప)



Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

ఎండలు మండిపోతూ ఉంటే వాడవలసిన పౌడరు—

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్



నవోత్సాహము నిస్తుంది, చెమటను పీలుస్తుంది,

తేలికైన సువాసనను వెదజల్లుతుంది

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా తాజాదనమును యిస్తుంది! ప్రొద్దున్న స్నానముచేయగానే యీ పౌడరును ఒత్తుగా జల్లుకోండి. ఎండ మండే రోజున కూడ మీరు రోజంతా సువాసనతో ఉంటారు!

చాలసేపు తాజాదనముతో ఉండుటకు ఎల్లప్పుడూ పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడండి.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపింపబడినది)

JWT-P 1828